ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-6-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 147 పేజీలు: 10+4 వెల: 6.50


ప్రముఖ టివి యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య 2లో

అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు భూకేటాయింపు రద్దు 7లో



శుక్రవారం పూరీలో లక్షలాది భక్తుల మధ్య సాగుతున్న జగన్నాథ రథయాత్ర

## అంగరంగ వైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర

### దేశ, విదేశాలనుంచి తొలిరోజునే 12 లక్షల మంది పైగా భక్తుల రాక

### 10 వేల మంది భద్రతా సిబ్బందితో భారీ ఏర్పాట్లు

**పూరి,జూన్ 27:** ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. మొదటి రెండురోజుల్లోనే 15లక్షలమంది వస్తారన్న అంచనాలున్నాయి. ఇసుకవేస్తే రాలనంతగా తొలిరోజు భక్తులు రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరిగే ఈ యాత్రను చూడడానికి దేశ, విదేశాలనుంచి లక్షలాది మంది భక్తులు మరింతగా తరలివస్తున్నారు. ఈ రథయాత్రలో భక్తులు జగన్నాథుడు, ఆయన సోదరసోదరీమణులు బలభద్రుడు, సుభద్రలకు చెందిన రథాలను లాగుతారు. ఈ ముగ్గురు దేవతలు ముందుగా గుండిచా ఆలయానికి వెళ్లి అక్కడ >>2

## ఫీజుల పెంపునకు ప్రమాణాలే కీలకం

### ఇంజినీరింగ్ ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం కసరత్తు

### గత విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక పరిశీలన

### ఆయా అంశాల అధ్యయనానికి కమిటీ : సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్27:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు,భవనాలు..ఇతర వసతులు.. ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళికబద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఎఐసిటిఇ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పిఎ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో... ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో >>2

## అన్నపూర్ణ కేంద్రాలు ఇక ఇందిరమ్మ క్యాంటీన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్27:** హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జిహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకన్న నిర్ణయం మేరకు ఇకపై ఇందిరా క్యాంటీన్లుగా పిలబడతాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి అన్నపూర్ణ పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. తర్వాత వచ్చిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఈకేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు.ప్రస్తుతం అధికారంలో ఉన్న >>2

## బీడు భూముల్లో సాగు చేయిస్తా

### నదీ జలాలపై పోరాటం ఆగదు...

### హుజూర్‌నగర్, పాలకీడు ఎత్తిపోతలు పూర్తిచేయడమే లక్ష్యం

**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), జూన్ 27, ప్రభాతవార్త :** బీడు భూముల్లో.... రైతులతో పంటలను సాగు చేయించడమే తన ముందున్న లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పాలకీడు హుజూర్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న పలు పథకాల పనితీరును పరిశీలించడమే కాక 11 కోట్ల 90 లక్షలతో హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న జూనియర్, డిగ్రీ కళాశాలల పనులకు శంకుస్థాపన చేశారు. పాలకీడు మండలంలోని కృష్ణా నది సమీపంలో ఉన్న జాన్ పహాడ్, బెట్టే తండా లో జరుగుతున్న ఎత్తిపోతల పథకాల పనుల తీరును ఆయన పరిశీలించి అధికారులతో సమీక్షించారు. నీటి కేటాయింపుల్లో గత బిఆర్‌ఎస్ పాలకుల తీరు, చేసుకున్న ఒప్పందాలు తెలంగాణ ప్రజానీకానికి నష్టం కలిగించేదిగా ఉందనితెలిపారు. తెలంగాణలో పరివాహకప్రాంతం ఆయకట్టు జనాభాను పరిగణలోకి తీసుకొని నీటి కేటాయింపులు చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. గత పాలకుల పదేళ్ల నిరక్ష్యంల్ల రాష్ట్ర అభివృద్ధిపై పెనుప్రభావం చూపించడం కళ్లకు కట్టినట్టు కనబడుతుందన్నారు. కృష్ణా నదిలో 811 టిఎంసిలలో ఆంధ్రకు 599 టిఎంసిలు, తెలంగాణ రాష్ట్రానికి 2009 టిఎంసిలకు లిఖితపూర్వకంగా గత పాలకులు ఒప్పుకున్నారని ఆయన విమర్శించారు. లక్ష కోట్లతో కాళేశ్వరం నిర్మిస్తే మూడేళ్లకే కూలిపోయిందని అదే తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే 62,000 కోట్ల రూపాయలు రాష్ట్రానికి మిగిలేవని అన్నారు. మిగిలిన నిధులతో రాష్ట్రంలోని ఎస్ఎల్బీసీ దిండి పాలమూరు రంగారెడ్డి భీమా నెట్టెంపాడు కోయిల సాగర్ దేవాదుల సీతారామసాగర్ గౌరెల్లి ప్రాజెక్టులన్నీ పూర్తయి తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమయ్యేదని తద్వారా సర్వతోముఖాభివృద్ధి సాధించేదని తెలిపారు. పనుల పురోగతి విషయంలో అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత కాలంలో పథకాలు పూర్తి చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో >>2



శుక్రవారం హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



## మున్సి'పోల్స్'లో ఇంత జాప్యమా?

### ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

### కారణం చెప్పాలని ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్27:** మున్సిపల్ ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిర్మల్‌కు చెందిన ఎస్.రాజేందర్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. నిర్మల్ మున్సిపల్ ఎన్నికలు సకాలంలో నిర్వహించడం లేదని, మార్చి 25వ తేదీనే పురపాలక గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికలసంఘానికి నోటీసులు జారీ చేసింది. సకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలన్న హైకోర్టు, విచారణను వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది.

## ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులు కెసిఆర్, కెటిఆర్

### వారిద్దరు వ్యవస్థలను భ్రష్టుపట్టించారు: సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చిన ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి



**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్‌పై బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు అప్పటి సిఎం కెసిఆర్‌తో పాటు ఆయన కుమారుడు కెటిఆర్‌లు కారణమని, ఇందుకుగానూ వీరిద్దరిని జైలుకు పంపాలని ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చేందుకు ఆయన శుక్రవారం నాడు జూబ్లీహిల్స్ ఎసిపి కార్యాలయానికి వచ్చారు. రెండు గంటల పాటు వాంగ్మూలం ఇచ్చిన తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాను బాధితుడినని, అప్పట్లో తన ఫోన్‌ను అనేకమార్లు లైవ్ ట్యాపింగ్ చేయడం జరిగిందని, ఈ క్రమంలోనే తన బంధువుకు వద్ద వ్యాపారానికి సంబంధించిన డబ్బులు పట్టుబడగా, దీనిని ఎన్నికల కోసం తరలిస్తున్నట్లు అక్రమంగా కేసులు బనాయించారని ఆయన అన్నారు.

ఈ విషయమై తాను నిలదీస్తే తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఆయన తెలిపారు. అప్పట్లో కెసిఆర్ సర్కారు అభద్రతా భావానికి గురై ప్రత్యర్థుల ఫోన్లతో పాటు ఎవరిఫోన్లు పడితే వారి ఫోన్లను ట్యాపింగ్ చేసిందని, ఇలా చేయడం చట్ట విరుద్ధమైనా పట్టించుకోలేదని ఆయన దుయ్యబట్టారు. ఈ క్రమంలోనే ప్రభాకర్ రావు బృందం మరిన్ని అరాచకాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. బిఆర్‌ఎస్ సర్కారు అధికారంలో వచ్చిన తరువాత కొన్నాళ్లకే వ్యతిరేకత రావడంతో కెసిఆర్ ఇంతటి నీచానికి పాల్పడ్డారని ఆయన తెలిపారు. ఈపాపంలో కెటిఆర్‌కు కూడా భాగస్వామ్యం వుందని ఆయన అన్నారు. ఈ >>2

## జన్మతః పౌరసత్వ హక్కుపై ట్రంప్‌కు ఊరట

### దిగువ కోర్టులు ఇచ్చిన తీర్పును కట్టడి చేసిన 'సుప్రీం'



**న్యూయార్క్,జూన్ 27:** జన్మతఃపౌరసత్వం హక్కును రద్దుచేస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ జారీచేసిన ఉత్తర్వులను జిల్లాకోర్టులు రద్దుచేయడాన్ని అమెరికా సర్వోన్నత న్యాయస్థానం వ్యతిరేకించింది. జాతీయ స్థాయిలో జరిగిన ఈ కేసుల విచారణలోట్రంప్‌కు పెద్ద ఉపశమనం లభించినట్లయింది. జిల్లాకోర్టుల ఈ జన్మతహ పౌరసత్వ హక్కును రద్దు చేయడం అంటే రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ఉల్లంఘించడమేనని ఆనాడు ఉత్తర్వులను కొట్టివేసాయి. అయితే వీటిపై అప్పీలు చేసిన ట్రంప్ యంత్రాంగం జిల్లాకోర్టు న్యాయమూర్తుల >>2

## దక్షిణ మధ్య రైల్వే జిఎంగా సందీప్ మాథుర్

### అదనపు బాధ్యత అప్పగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 27,ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా దక్షిణ కోస్తా రైల్వే జోన్ జిఎం సందీప్ మాథుర్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జిఎం అరుణ్ కుమార్ జైన్ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. దీంతో ఆయన స్థానంలో ప్రస్తుతం దక్షిణ >>2



సందీప్ మాథుర్






పూరీలో జరిగిన జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్

# బీడు భూముల్లో సాగు చేయిస్తా

>> పనిచేయాలని ఈ విషయంలో నిరక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. పాలకీడు మండలంలో జాన్పాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును 32 కోట్లతో, 33 కోట్ల 83 లక్షలతో బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్, 10 కోట్ల 50 లక్షలతో చెక్ డాం నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ పనులు పూర్తయితే ఈ పథకాల పరిధిలో సుమారు 13 ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందని తెలిపారు. పాలకీడు మండలంలో నిర్మాణంలో ఉన్న ఈ రెండు ఎత్తిపోతల పథకాల పనుల పురోగతిని ఆయన పరిశీలించి సంబంధిత ఉన్నత అధికారులతో సమీక్ష చేశారు. అఅనంతరం అక్కడి నుంచి హుజూర్నగర్ పట్టణానికి వెళ్లారు. పట్టణంలో 11 కోట్ల 90 లక్షలతో నిర్మిస్తున్న డిగ్రీ, జూనియర్ కళాశాల భవనాల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టిన వారందరికీ ఉన్నత విద్యకు ఇబ్బందులు కలగకుండా విద్యారంగా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాను 16 సంవత్సరాలకే మిలిటరీలో చేరి అక్కడి స్కూల్లో గ్రాడ్యుయేట్ పూర్తి చేశానని అనంతరం యుద్ధ విమానాల పైలెట్ శిక్షణ తీసుకొని చైనా పాకిస్తాన్ బోర్డర్‌లో పనిచేసే మిక్ 21 23 యుద్ధ విమానాలను నడిపినట్లు ఆయన గుర్తు చేశారు.



శుక్రవారం నైనిటాల్‌లోని షేర్‌వుడ్ కాలేజి 156వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఫోన్ ట్యాపింగ్‌కు బాధ్యులు కెసిఆర్, కెటిఆర్

>> కేసులో నిందితులుగా ప్రభాకర్ రావు బృందం వున్నా అసలు నేరగాళ్లు కెసిఆర్, కెటిఆర్ అని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కేసులో కచ్చితంగా నిందితులకు శిక్షలు పడాల్సిందేనని, అవసరం అయితే ఈ విషయంలో కేంద్రం సహాయం తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘోరాలు జరగకుండా వుండాలంటే ఈ కేసులో నిందితులకు జైలు శిక్ష పడాల్సిందేనని ఆయన తెలిపారు. గతంలో మునుగోడు, దుబ్బాక ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ వల్లే బిఆర్ఎస్ గెలుపొందిందని ఆయన అన్నారు. 2023 నవంబర్‌తో తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని పోలీసులు గుర్తించి దీనిపై వాంగ్మూలం కోసం పిలిచారని, ఇందులో భాగంగానే తాను విచారణకు వచ్చానని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. తాను బిఆ ర్ఎస్ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్ ట్యాపింగ్‌కు గురయ్యిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. అప్పట్లో డిజిపిగా వున్న మహేందర్ రెడ్డి తన ఫోన్‌ను ట్యాపింగ్ చేయించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో తనతో పాటు తన భార్య, అనుచరుల కదలికలను నిరంతరం గమనించేందుకు పోలీసులు ఫోన్ ట్యాపింగ్‌ను ఆయుధంగా వాడుకున్నారని ఆయన ఆరోపించారు. అప్పట్లో తన స్నేహితుడు బంగారం కొనేందుకు వున్న 72 కోట్ల రూపాయలను పట్టు కున్నారని, అనంతరం అతన్ని బెదిరించిన బిఆర్ఎస్ నాయకులు 13 కోట్ల రూపాయల ఎలక్ట్రోరల్ బాండ్లు రాయించుకున్నారని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై తాను పార్లమెంట్‌లో ప్రశ్నలు సంధిస్తానని ఆయన అన్నారు. కాగా ఫోన్ ట్యాపింగ్‌పై ఓ పత్రికాధిపతి కూడా శుక్రవారం నాడు సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు.

**యశోద ఆసుపత్రిలో రఘునందన్ రావు వాంగ్మూలం నమోదు**

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి ఎంపి రఘునందన్ రావు వాంగ్మూలాన్ని సిట్ అధికారులు శుక్రవారం రాత్రి నమోదు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అధికారుల విచారణ తీరుతెన్నులను రఘునందన్ రావు విమర్శించిన కొన్నిగంటలకే ఆయనవాంగ్మూలాన్ని నమోదు చేయడం గమనార్హం. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి తన వద్ద వున్న ఆధారాలను రఘునందన్ రావు ఈ సందర్భంగా సిట్ అధికారులకు అందజేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ వేగంగా సాగాలని, సాగదీసే ధోరణిలా వుండకూడదని ఆయన సిట్ అధికారులను కోరినట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్‌లో వున్న నిందితులు ఎంతటి వారైనా వదలకూడదని, వీరికి శిక్షలు పడాల్సిందేదనని ఆయన స్పష్టం చేసినట్లు తెలిసింది. దుబ్బాక ఉప ఎన్నికల సమ యంలో తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని, ఆ తరువాత కూడా అనేకసార్లు తన ఫోన్ ట్యాప్ అయ్యిందని రఘునందన్ రావు సిట్ అధికారులకు చెప్పినట్లు స మాచారం. గతంలో జరిగిన దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో కూడా తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని రఘునందన్ రావు వెల్లడించినట్లు తెలిసింది. దీనిపై ఆ సమయలో డిజిపితో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన సిట్ అధికారులకు చెప్పారని తెలిసింది. మూడు గంటలకు పైగా సాగిన రఘునందన్ రావు వాంగ్మూలం నమోదులో ఈకేసు విచారణలో ఎదురవుతున్న అడ్డంకులను, ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు వెలుగుచూసిన వివరాలను రఘునందన్ రావుకు వెల్లడించినట్లు తెలిసింది.

**కాంగ్రెస్ నాయకుల వాంగ్మూలం**

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ శుక్రవారం నాడు సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల వేళ తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని ఆయన తెలిపారు. దీనిపై సిట్ అధికారుల నుంచి అందిన పిలుపు మేరకు తాను వాంగ్మూలం ఇచ్చానని ఆయన తెలిపారు. అప్పట్లో బిఆర్ఎస్ నాయకులు పోలీసులను పావులుగా వాడుకుని అనేక అరా చకాలకు పాల్పడ్డారని, ఇందుకుగానూ వారికి శిక్షలు పడాల్సిందేనని ఆయన తెలిపారు. అప్పట్లో తన ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యుల ఫోన్‌లు కూడా ట్యాప్ అయ్యాయని ఆయన తెలిపారు. దేవరాజు గౌడ్‌తో పాటు మరో నలుగురు కాంగ్రెస్‌నాయకులుకూడా శుక్రవారంవాంగ్మూలం ఇచ్చారని తెలిసింది.

## ప్రమాణాలే కీలకం

>> తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## సందీప్ మాథుర్

>> కోస్తా రైల్వే జోన్ జిఎంగా పనిచేస్తున్న సందీప్ మాథూర్‌ను నియమిస్తూ రైల్వే బోర్డు ప్రత్యేక సంచాలకులు రవీందర్ పాండే శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే రెగ్యులర్ జిఎంను నియమించే వరకు సందీప్ మాథూర్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని ఆయన ఆదేశాల్లో పేర్కొన్నారు.

## వారంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్27:** తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు నియామకానికి సమయం ఆసన్నమైంది. మరికొద్ది రోజుల్లో తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడు రాబోతున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.మరో మూడు నెలల్లోపే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిపై అధిష్టానం తీవ్రంగా దృష్టి సారించింది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి స్థానంలో మరొకరి పగ్గాలు అప్పగించేందుకు ఇప్పటికే అధిష్టానం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి రేసులో ఈటల రాజేందర్‌తో పాటు ధర్మపురి అరవింద్ ముందువరుసలోఉన్నట్లు సమాచారం.

# పూరీ జగన్నాథ రథయాత్ర

>> కొంత కాలం గడుపుతారు. తరువాత అక్కడ నుంచి జగన్నాథ ఆలయానికి తిరిగి వస్తారు. అంటే 27న మొదలైన ఈ రథయాత్ర జులై 8న ముగ్గురు దేవతలు తమ ప్రధాన మందిరానికి తిరిగి రావడంతో ముగుస్తుంది. 12వ శతాబ్దం నుంచి నేటి వరకు ఏటా ఇలానే పూరీ జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా అప్రతిహతంగా జరుగుతూనే ఉంది. పూరీ జగన్నాథుని రథయాత్రకు దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. అందుకే అధికారులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు 10,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఒడిశా పోలీసులు సహా సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ (సీఏపీఎఫ్)కు చెందిన 8 కంపెనీలు ఉన్నాయి. నిఘా కోసం పోలీసులు పూరీ పట్టణంలో 250కి పైగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్డ్ కెమెరాలు అమర్చారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించిన దృష్ట్యా, పూరీలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఒడిశా డీజీపీ వైబీ ఖురానియా తెలిపారు. పూరీలో మొదటిసారి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ఉత్తరా చెక్‌పూరి పట్టణాల మధ్య, పూరికోణార్క్ మార్గాల్లో దాదాపు 250కి పైగా ఏఐఎనేబుల్డ్ సీసీటీవీ కెమెరాలను అమర్చాం. వీటి ద్వారా ట్రాఫిక్ కదలికను నిత్యం పర్యవేక్షిస్తాం. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. రథయాత్ర భద్రత కోసం ప్రత్యేకంగా భవనాలపై ఎన్ఎస్‌జీ స్నిప్పర్ కమాండోలను మోహరించాం. యాంటీడ్రోన్ టెక్నాలజీని వాడుతున్నాం. పోలీసులు నిరంతర పర్యవేక్షణ కోసం డ్రోన్‌లను కూడా మోహరిస్తున్నారు. యాంటీసాబోటేజ్ బృందాలు, బాంబ్‌స్క్వాడ్‌లు, డాగ్ స్క్వాడ్‌లను కూడా రంగంలోకి దించామని ఒడిశా డీజీపీ వైబీ ఖురానియా తెలిపారు. రథయాత్ర దృష్ట్యా ఒడిశాలోని సముద్రతీరంలోనూ భద్రత పెంచారు.

# ఇందిరమ్మ క్యాంటీన్లు

>> కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా కొత్త నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు.ప్రతి ప్లేట్లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు.భవిష్యత్తులో మరిన్ని కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉన్న జిహెచ్ఎంసి భోజనం తినేందుకు ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేయాలన్న యోచనలో కూడా ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు.

## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్‌షా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్27:** నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఇదే సమయంలో బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత నేత డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించనున్నారు.

# గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక బోర్డు

### వినియోగదారులు చెల్లించే మొత్తంలో ఒకటి, రెండు శాతం సెస్ విధించే అంశాన్ని పరిశీలిస్తున్నాం: మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనున్నామని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గిగ్ వర్కర్ల రక్షణ కోసం దేశంలోనే ది బెస్ట్ పాలసీని తీసుకురాబోతున్నామని అన్నారు.

వారికి ఎలా సాయం అందించాలన్న అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటానమ వెల్లడించారు. రాజస్థాన్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం ఒక చట్టం తెచ్చిందని గుర్తు చేశారు. కర్ణాటక, రాజస్థాన్‌లలో గిగ్ వర్కర్ల రక్షణకు ప్రత్యేక చట్టాలు న్నాయని అన్నారు. అదే తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా స్పెషల్ యాక్ట్ తేబోతున్నామని తెలిపారు. వాళ్ల హక్కుల పరిరక్షణ కోసం 66 సూచనలు, సలహాలు వచ్చాయని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ సైతం గిగ్ వర్కర్లతో ప్రత్యేకంగా బేటీ అయ్యారని.

వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకోబోతున్నామని అన్నారు. దీనిపై త్వరలోనే కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్లున్నారని చెప్పారు. కస్టమర్ చెల్లించే బిల్లులో ఒకటి గానీ రెండు శాతం గానీ సెస్ పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆసెస్‌ను వాళ్ల సంక్షేమం కోసం వినియోగిస్తామన్నారు.

## ప్రముఖ టివి యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య



**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్27, ప్రభాతవార్త:** ప్రముఖ టీవీ ఛానల్‌కు చెందిన యాంకర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఈ సంఘటనతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ ప్రముఖ టీవీ ఛానెల్‌లో యాంకర్‌గా స్వేచ్ఛ (40) ఉద్యోగం చేస్తున్నారు. తొమ్మిదేళ్ల కుమార్తె ఉంది. గత నాలుగేళ్లుగా రాంనగర్‌లోని పార్శి గుట్టలోని ఓ అపార్టుమెంట్‌లో కుమార్తెతో కలిసి నివాసం ఉంటుంది. ఈ క్రమంలో ఆమె ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈమె తల్లిదండ్రులు తెలంగాణ శంకర్,శ్రీదేవిలు గాంధీనగర్‌లో ఉంటున్నారు.

ఆత్మహత్య చేసుకున్న విషయం తెలియడంతో హుటాహుటిన పార్శిగుట్టలోని అపార్టుమెంట్‌కు వచ్చారు. స్వేచ్ఛ టీవీ జర్నలిజంలో చాలా కాలంగా పనిచేస్తున్నారు. ఒక కవితా సంకలనం సైతం వెలువరించింది. చిక్కడపల్లి పోలీసులు గాంధీనగర్ లోని స్వేచ్ఛ నివాసానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.

ఆమె ధైర్యవంతురాలని, వివాహదాంపత్యంలో అడుగడుగున కష్టాలే ఎదురయ్యాయని తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. పెళ్లి చేసుకున్న కొన్నాళ్లకే విడాకులు, రెండో పెళ్లి చేసుకున్న ఇబ్బందులు తప్పలేదని తల్లి బాధను వ్యక్తం చేశారు.ఘటన స్థలానికి ఏసీపీ రమేశ్‌కుమార్, స్థానిక ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ,తదితర సిబ్బంది వచ్చి పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 30 నుంచి జూడాల సమ్మె

### డిఎంఇకి సమ్మె నోటీసు ఇచ్చిన జూడాలు

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్లు ఈ నెల 30 నుంచి సమ్మె బాట పట్టనున్నారు. తమ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30 నుంచి సమ్మె చేయాలని జూడాలు నిర్ణయించారు. ఈ మేరకు వైద్య విద్య డైరక్టర్(డిఎంఈ)కి జూడాలు శుక్రవారం సమ్మె నోటీసును ఇచ్చారు. జూడా ఛైర్‌పర్సన్ డాక్టర్ కె మదన్ కుమార్, ప్రెసిడెంట్ డాక్టర్ జె ఇజాక్ న్యూటన్, జనరల్ సెక్రటరీ డాక్టర్ డి అజయ్‌కుమార్‌తోపాటు ఇతర జూనియర్ డాక్టర్లు కలిసి శుక్రవారం డిఎంఈకి సమ్మె నోటీసును ఇచ్చినట్టు జూడా ప్రెసిడెంట్ డాక్టర్ ఐజాక్ న్యూటన్ తెలిపారు. ప్రధానంగా గతేడాది నవంబర్ నుంచి పెండింగ్‌లో ఉన్న స్టయిఫండ్‌ను మంజూరు చేయాలని కోరారు. అలాగే స్టయిఫండ్ మంజూరు కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలన్నారు. స్టయిఫండ్‌ను పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 59ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ భర్తీ కోసం ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు మెడికల్‌కాలేజీల్లోనూ స్టయిఫండ్‌ను సక్రమంగా ఇవ్వడం లేదని.. వాటిని అందించేలా చూడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ అండ్ ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 30 నుంచి చేపట్టబోయే సమ్మెలో అండర్‌గ్రాడ్యుయేట్స్, పీజీలు, హౌస్‌సర్జన్స్, సీనియర్ రెసిడెంట్స్ కూడా సమ్మెలో పాల్గొంటారని ఐజాక్ న్యూటన్ తెలిపారు.

# దేశంలోనే తొలిసారి బీహార్‌లో మొబైల్‌యాప్ ఓటింగ్!

**పాట్నా,జూన్ 27:** మొబైల్ ఫోన్ యాప్ ద్వారా ప్రజలు తొలిసారి ఓటు వేయనున్నారు. ఈ విధానానికి అనుమతి ఇచ్చిన తొలి రాష్ట్రంగా బీహార్ నిలిచింది. ఆ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ ఈ విషయాన్ని శుక్రవారం తెలిపారు. మూడు జిల్లాల్లోని ఆరు మున్సిపల్ కౌన్సిల్ పదవులకు శనివారం పోలింగ్ జరుగనున్నది. పోలింగ్ బూత్‌కు వెళ్లలేని వారికి ఈ కొత్త ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని దీపక్ ప్రసాద్ చెప్పారు. ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసిన యాప్ ద్వారా ఓటు వేయవచ్చని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు, వలస ఓటర్లు, శారీరక లేదా ఇతర కారణాల వల్ల పోలింగ్ కేంద్రానికి చేరుకోలేని వారు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని ఓటు వేయవచ్చని వివరించారు. మొబైల్ ఫోన్ యాప్ ద్వారా ఓటింగ్ గురించి జూన్ 10 నుంచి 22 వరకు అవగాహన ప్రచారం నిర్వహించినట్లు వెల్లడించారు. కాగా, ఈఓటింగ్ కోసం నమోదు చేసుకోవాలనుకునే ఓటర్లు తమ మొబైల్‌లో 'ఇఎస్ఇసిబిహెచ్ఆర్'యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ తెలిపారు. ఈ యాప్ ప్రస్తుతం ఆండ్రాయిడ్ ఫోన్‌లకు మాత్రమే అనుకూలంగా ఉంటుందని చెప్పారు. ఓటర్ల జాబితాలో ఇప్పటికే పేరు నమోదు చేసుకున్న ఫోన్ నంబర్‌కు ఈ యాప్‌ను లింక్ చేయాలని అన్నారు. మరోవైపు ఇప్పటికే 10,000 మంది ఓటర్లు యాప్‌లో సైన్ అప్ చేసుకున్నారని దీపక్ ప్రసాద్ తెలిపారు. సుమారు 50,000 మంది పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా వెబ్‌సైట్ ద్వారా కూడా ఓటు వేస్తారని భావిస్తున్నట్లు చెప్పారు. బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫామ్, ఫేస్ మ్యాచ్, స్కానింగ్ వంటి వ్యవస్థలతో కూడిన మొబైల్ యాప్ ద్వారా ఓటింగ్ విధానం ట్యాంపర్ ప్రూఫ్‌గా పని చేస్తుందని వివరించారు. అయితే త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో మొబైల్ ఫోన్ యాప్ ద్వారా ఓటింగ్‌కు అనుమతి ఇస్తారో లేదో అన్నది ఆయన స్పష్టం చేయలేదు.

## వారం - వర్జ్యం

తేది : 28-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
తదియ ఉ.9.58
పుష్యమి ఉ.6.36
వర్జ్యం రా.7.23-8.59
దు.ము.5.38-ఉ.7.18
శుభసమయం :ఉ.10.45-11.15, సా.7.15-8.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**వృషభం :** మిత్రులనుండి విలువైన సమాచారం అందుకొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** ఆర్థిక వ్యవహారాలలో ఆచితూచి ముందుకు సాగండి. రుణాలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం :** భూముల క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**సింహం:** వృత్తి వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో ముందుకుసాగుతారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరటచెందుతారు. ముఖ్యమైన పనుల సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపందాలుస్తాయి. వృత్తి-వ్యాపారాలలో లాభాలుపొందుతారు.

**మకరం:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి విదేశీపర్యటనలు వుంటాయి. ధనలాభం.

**కుంభం:** ఎదురుచూస్తున్న విధంగా ఒక మంచి అవకాశం లభిస్తుంది. దాని సద్వినియోగం చేసుకోండి.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్యంకలిగిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేడు గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం

### ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్27:** హైదరాబాద్ వాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాగా, ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్ధన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన ఎక్స్ ఖాతా ద్వారా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ) కింద నిర్మించిన మరో కీలక ప్రాజెక్టు అందుబాటులోకి రావడం గర్వంగా, సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పౌరుల తరఫున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 42 ఫ్లైఓవర్లకు ప్రణాళికలు రూపొందించామని, వాటిలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. మరో 6 ప్రాజెక్టులు 2024 నాటికి పూర్తి కావాల్సిందని అన్నారు.

# పౌరసత్వ హక్కుపై ట్రంప్‌కు ఊరట

>> అధికారాలను నియంత్రిస్తూ ఆదేశాలు జారీచేసింది. 6:3 నిష్పత్తిలో వెలువడిన ఈ తీర్పులో జిల్లాకోర్టు న్యాయమూర్తులు కాంగ్రెస్ ఫెడరల్‌కోర్టులకు కేటాయించిన సమానత్వ అధికారాలను ఉల్లంఘించినట్లయిందని అభిప్రాయపడ్డారు. అయితే ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు వెనువెంటనే స్పందించలేదు. అయితే ట్రంప్ జారీచేస్తున్న వివాదాస్పద ఉత్తర్వులపై దేశవ్యాప్తంగా వెలువడుతున్న నిరసనలు వ్యక్తం అవుతున్నా దిగువ కోర్టులు తీర్పులు ఇస్తున్నా సర్వోన్నత న్యాయస్థానంలో ఈ ఒక్క ఉత్తర్వుతో సడలింపులు ఇవ్వడం ట్రంప్‌తోపాటు శ్వేతసౌధం అధికారాలకు మరింత పదును పెట్టినట్లయింది. కార్యనిర్వాహక వ్యవస్థపై ఫెడరల్‌కోర్టులు మితిమీరి వెళ్లకూడదని కాంగ్రెస్‌చట్టసభ కేటాయించిన సమానత్వ హక్కులకు లోబడి వారు విచారణలు, తీర్పులు ఉండాలని జస్టిస్ అమి కానీ బారెట్ అన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థను ఉల్లంఘించినట్లు కోర్టు ముగింపునకు వచ్చినంతమాత్రాన ఆకోర్టు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి వ్యవహరించిందనికూడా భావించలేమని బారెట్ అన్నారు. ఈ తీర్పుపై ముగ్గురు లిబరల్ న్యాయమూర్తులు మాత్రం తమ అసమ్మతిని తెలిపారు. ఏకన్యాయమూర్తులున్న జిల్లాకోర్టుల్లోని జడ్జిలు ఇచ్చే తీర్పులు ఇకపై ప్రతినిధులచట్టసభ కల్పించిన అధికారాలకు, రాజ్యాంగపరిమితులకు లోబడి ఉండాలని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మేరిలాండ్, మసాచుసెట్స్, వాషింగ్టన్‌స్టేట్ కోర్టులుట్రంప్ జారీచేసిన జన్మతహపౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేస్తూ జారీచేసిన కార్యనిర్వాహక ఉత్తర్వులు చెల్లనేరవని ప్రకటించాయి. దీనితో అహం దెబ్బతిన్న ట్రంప్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దేశవ్యాప్తంగా జారీచేస్తున్న ఇంజక్షన్ ఉత్తర్వులనురద్దుచేయాలని తన పిటిషన్‌లోకోరారు. ఓటర్ల అభిమతానికి వ్యతిరేకంగా ట్రంప్ ఆయన పార్టీ రిపబ్లికన్లు వెళుతున్నారన్న నిరసనలు కూడా వ్యక్తం అవుతున్న తరుణంలోసుప్రీం తీర్పు ట్రంప్‌కు భారీ ఊరటకల్పించింది.

# రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకున్నాకే బీహార్‌కు రాహుల్ రావాలి

## జెఎస్‌పి చీఫ్ ప్రశాంత్ కిషోర్ డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** బీహార్ ప్రజలను కించపరిచేలా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చర్యలు తీసుకోవాలని జన్ సురాజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిశోర్ డిమాండ్ చేశారు. ఆ తరువాతే బీహార్ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి రాహుల్ రావాలని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బీహార్ అడ్వైసర్‌లను, అధికారులను పెట్టుకొని తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీయించాడని, కూలీ పనులు చేయడం బీహార్ ప్రజల డిఎన్‌ఎలోనే ఉందని రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు. ఇవాళ రాహుల్‌గాంధీ ఏం మొహం పెట్టుకొని బీహార్‌లోకి వస్తున్నారని ప్రశ్నించారు. బీహార్ ప్రజలను కించపరిచేలా మాట్లాడిన రేవంత్ రెడ్డిపై ముందు చర్యలు తీసుకున్న తరువాతే రాహుల్‌గాంధీ బీహార్‌లో ఎన్నికల ప్రచారానికి రావాలని ప్రశాంత్ కిశోర్ విమర్శలు గుప్పించారు. రాహుల్ ఢిల్లీలో ఉండి బీహార్ వాళ్లపై జోకులు వేస్తున్నారని, బీహార్ కు వచ్చి ఉపన్యాసం ఇవ్వాలని ఎద్దేవా చేశారు. 1989లో అప్పటి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ బీహార్ కు రూ.50వేల కోట్లు కేటాయించారని, నిధులు మాత్రం ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. బీహార్ లో లోక్ సభ ఎన్నికలలో ప్రధాని మంత్రి మోడీ సక్సెస్ అయ్యారని తెలిపారు. బీహార్‌లో కుల ప్రాతిపదికన, మోడీ పేరుతో ప్రజలు ఓట్లు వేస్తారని పిఎం నరేంద్ర మోడీ అన్నారని, మోడీ కులానికి చెందిన ప్రజలు బీహార్‌లో ఎంత మంది ఉన్నారని ప్రశాంత్ కిశోర్ ప్రశ్నించారు. మోడీ కులానికి చెందిన వ్యక్తులు బీహార్‌లో లేనప్పుడు మోడీకి ఎలా ఓట్లు పడ్డాయని నిలదీశారు.

**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O. A. No. 447 of 2024**

BETWEEN
M/s. HDFC Bank Limited ...Applicant
And
M/s. Catalog IT Solutions Private Limited and Others ..Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **M/s. Catalog IT Solutions Private Limited,** Rep. by its Directors and Guarantors Mr. Lagumavarapu Venkata Guru Abhiram & Mrs. Sanjana Lagumavarpu, Suit No. 216, 2nd Floor, Prajay Corporate House, Chikoti Gardens, Near Prakash Nagar Metro Station, Hyderabad, Telangana State - 500016.
E-mail: accounts@catalogsolutions.in
**Also at: M/s. Catalog IT Solutions Private Limited,** Rep. by its Directors and Guarantors Mr. Lagumavarapu Venkata Guru Abhiram & Mrs. Sanjana Lagumavarpu, D. No.403, Metro Residency, Rajbhavan Road, Somajiguda, Hyderabad, Telangana State - 500082.
E-mail: accounts@catalogsolutions.in
...Defendant No. 1
2. Mr. Lagumavarapu Venkata Guru Abhiram, S/o. Lagumavarapu Srinivasa Rao, Age: 21 Years, Occ: Business, 4-41/A, Sri Venkateshwara Nilayam, Vikas Nagar, Dilsukhnagar, Hyderabad, Telangana State - 500060. ...Defendant No. 2
3. Mrs. Sanjana Lagumavarpu, D/o. Bikshapathi Chandra, Age: 44 Years, Occ: Business, H. No. 16-11-741/C/A/27, Near Bindu Hospitals, Shalivahana Nagar, Dilsukhnagar, Hyderabad, Telangana State - 500036. ...Defendant No. 3
....Defendants

Please take the summons in the above **O.A. No. 447 of 2024** filed by the Applicant for recovery of money of **Rs.5,42,14,404.29 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha" Telugu Daily,** Edition Newspaper and posted the matter to **28-07-2025.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **28.07.2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **13th day of June 2025.**
(By order of the Court)
**Asst. Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**

## జూలైలో రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణ

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** జూలై నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించనున్నట్లు సిఐడి అదనపు డిజి చారు సిన్హా తెలిపారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం నాడు ఆమె తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తప్పిపోయిన చిన్నారులు, అనాధలు, అక్రమ రవాణా చేయబడుతున్న పిల్లలను గుర్తించి వారిని హోంలకు తరలించి మంచి భవిష్యత్తును ఇచ్చేందుకు ఉద్దేశించిన ఆపరేషన్ ముస్కాన్ కేంద్ర హోం శాఖ ఆదేశాల ప్రకారం జరు గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐడి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని, ఇందులో 706 మంది పోలీసులతో కూడిన 121 బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ బృందాలు మహిళా, శిశు, సంక్షేమ శాఖతో పాటు కార్మిక శాఖ, ఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తాయని ఆయన తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో సర్కారీ విభాగాల సిబ్బంది కూడా పాల్గొంటారని ఆమె తెలిపారు.

# నేటి నుంచి ఎప్‌సెట్-2025 కౌన్సెలింగ్ ప్రారంభం

**జూలై 7 వరకు స్లాట్‌బుక్ చేసుకోవడానికి అవకాశం**

**10 వరకు వెబ్‌ఆప్షన్లు..18లోపు మొదటి విడత సీట్ల కేటాయింపు**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌ను నేటి(శనివారం) నుంచి ప్రారంభించనున్నారు. జులై 1 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభించనుండగా.. జులై 6 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జులై 18లోపుగా మొదటి విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. ఎప్ సెట్-2025 షెడ్యూల్‌ను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం విడుదల చేశారు. ఎప్ సెట్-2025 అడ్మిషన్ల కమిటీ సమావేశం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయలో జరిగింది. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ కమిషనర్, ఎప్ సెట్ అడ్మిషన్ల కన్వీనర్ శ్రీదేవసేనతోపాటు ఎప్ సెట్ కౌన్సెలింగ్ క్యాంప్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేశారు. నేటి(జూన్ 28) నుంచి జులై 7 వరకు విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జూలై 1 నుంచి జూలై 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. జులై 6 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. జులై 18లోపుగా మొదటి విడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు జులై 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో జూలై 25న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. జూలై 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జూలై 26, 27 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు ఇవ్వాలి. జూలై 30 లోపు రెండో విడత సీట్ల కేటాయింపు చేస్తారు. జూలై 30 నుంచి ఆగస్టు 1 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఆగస్టు 5న వివరాలను అప్‌లోడ్ చేయాలి. ఆగస్టు 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. ఆగస్టు 6, 7 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. ఆగస్టు 10లోగా సీట్ల కేటా యింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 10 నుంచి 12 వరకు ట్యూషన్ ఫీజు చెల్లిం చి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఆగస్టు 18, 19 తేదీల్లోన దరఖాస్తు చేసుకోవ డా నికి అవకాశం కల్పించారు. ఆగస్టు 22న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 22, 23 తేదిల్లో కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 23న వెలువడనున్నాయి.

# సున్నంచెర్వు నీటిని వినియోగించొద్దు : హైడ్రా

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** మహానగరంలోని 6 చెరువుల పునరుజ్జీవానికి కృషి చేస్తున్న హైడ్రా.. తొలిదశలో భాగంగా మాదాపూర్‌లోని సున్నం చెరువుపై దృష్టి సారించింది. కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో నీటి నమూనాలను సేకరించి పరీక్షించగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రాంతంలోని భూగర్భజలాలు అత్యంత ప్రమా దకరస్థాయిలో ఉన్నట్లు హైడ్రా తేల్చింది. నిత్యావసరాలకు కూడా ఆ చెరువు నీటిని వినియోగించవద్దని, 12రెట్లు అధికంగా సీసం

# లా కమిషన్ ఛైర్మన్ దినేశ్ మహేశ్వరి బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, జూన్ 27:** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి దినేశ్ మహేశ్వరి శుక్రవారం 23వ లాకమిషన్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. సీనియర్ న్యాయవాది హితేష్‌జైన్; బనారస్ హిందూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డిపివర్మ కమిషన్‌లో సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. లాకమిషన్‌లో వీరి పదవీకాలం 2027 ఆగస్టు 30వ తేదీవరకూ ఉంటుంది. 22వ కమిషన్ రిటైర్డ్ జడ్జి రితురాజ్ అవస్థి ఛైర్మన్‌గా కొనసాగింది. ముందున్న కమిషన్ పదవీకాలం 2024 ఆగస్టు 31వ తేదీతోనే ముగిసింది. ఉమ్మడి పౌరస్మృతిపై లాకమిషన్ నివేదిక అత్యంత కీలకంగా మారింది. 23వ లాకమిషన్ వచ్చే సెప్టెంబరునుంచి పనిచేస్తుంది. 22వ లాకమిషన్ యుసిసిపై అన్నివర్గాల అభిప్రాయాలను సేకరించింది. ఛైర్మన్‌జస్టిస్ రితురాజ్ అవస్థి లోక్‌పాల్‌కు నియమితులు కావడం, అప్పటివరకూ 749 పేజీల నివేదికను కూడా రూపొందిచడం జరిగింది. అయితే 21వ లాకమిషన్ మాత్రం 2018 ఆగస్టులో సమర్పించిన నివేదికలో యుసిసి ఈ సమయంలో అవసరం కానేకాదని నివేదించింది. అయితే బిజెపి మాత్రం యుసిసి అమలుకే మొగ్గుచూపింది. బిజెపి అధికారంలో ఉన్న ఉత్తరాఖండ్ యుసిసిని దేశంలోనే మొదటిసారిగా అమలుచేసింది. గుజరాత్ యుసిసి అమలుకోసం ఒక ప్రత్యేక కమిటీని నియమించింది.



# టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 73.35 శాతం ఉత్తీర్ణత

**బాలికల ఉత్తీర్ణతా శాతమే ఎక్కువ**

**బాలికలు 77.08 శాతం.. బాలురు 71.05 శాతం ఉత్తీర్ణత**

**జూలై 7 వరకు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహించిన ఎస్ఎస్‌సీ- 2025 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 73.35 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈసారి కూడా బాలుర కంటే బాలికలే ఎక్కువ ఉత్తీర్ణతా శాతం సాధించారు. టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను శుక్రవారం ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఫలితాలను మధ్యాహ్నం 3 గంటల తరువాత పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. పరీక్షల్లో 73.35 శాతం ఉత్తీర్ణత సాధించారు. 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ పరీక్షలను జూన్ 03 నుంచి 13 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. జవాబు పత్రాల మూల్యాంకనాన్ని జూన్ 14 నుంచి 16 వరకు ముగించారు. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 42,834 మంది దర ఖాస్తు చేసుకోగా.. వారిలో 38,741 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకి హాజరైన వారిలో 28,415 మంది (73.35 శాతం) ఉత్తీర్ణత సాధించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు ప్రకటనలో తెలిపారు. బాలుర ఉత్తీర్ణత శాతం 71.05 కాగా.. బాలికల ఉత్తీర్ణత 77.08 శాతంగా ఉంది. పరీక్షలకు బాలురు 23,976 మంది హాజరు కాగా వారిలో 17,034 (71.05 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 14,765 మంది పరీక్షలకు హాజరైతే వారిలో 11,381 (77.08 శాతం) మంది పాసయ్యారు. షార్ట్ మెమోలను విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు జులై 7 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

రీ కౌంటింగ్‌కి రూ. 500.. రీ వెరిఫికేషన్‌కి రూ. 1000 చెల్లించాల్సి ఉంటుందని కృష్ణారావు తెలిపారు. రీవెరిఫికేషన్‌కి దరఖాస్తు చేసుకున్న వారు రీ కౌంటింగ్‌కి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

భారతీయ ప్రౌద్యోగికీ సంస్థాన ఖడగపుర
**ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్**

**ప్రకటన నం.: R/06/2025 తేది: జూన్ 12, 2025**

భారతీయ జాతీయుల నుండి ఈ క్రింది ఉద్యోగానికి పై సంస్థ ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది:
(i) ప్రొఫెషనల్ ట్రైనీ (లైబ్రరీ) – 8 పోస్టులు.
విద్యార్హత, వయస్సు సంబంధిత వివరాలకు మరియు అప్‌డేట్స్ http:// www.iitkgp.ac.in/non-teaching-positions వీక్షించండి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది: **12.07.2025**
CBC 21255/12/0009/2526
రిజిస్ట్రార్

తెలంగాణ ప్రభుత్వం
**మహిళా, శిశు, వికలాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా**
**ప్రకటన**

ఇచ్చట ప్రచురించబడిన ఫోటోలోని పిల్లలు జిల్లా సంక్షేమ అధికారిణి మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శిశు గృహ సంగారెడ్డి వారి సంరక్షణలో ఉంచబడినారు.



పై పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా తగిన సాక్ష్యాధారాలతో సహా దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును. లేని పక్షంలో ఈ పిల్లలని అనాథలుగా ప్రకటించబడును మరియు ప్రభుత్వముచే నిర్దేశించిన నియమ నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వబడును. దత్తత పట్ల ఆసక్తి గల వారు WWW.CARA.NIC.IN నందు రిజిస్టర్ చేసుకోవచ్చు.

సం/- జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,
DIPR.No.4253-PP/CL/Advt/1/2025-26, తేది: 27.06.2025 సంగారెడ్డి జిల్లా

# ఇన్‌సెంటివ్‌లు ఇవ్వం.. ఇచ్చినవి రికవరీ చేయం

## కెఆర్ఎంబి సమావేశంలో ఛైర్మన్ అతుల్‌జైన్

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ఇంజనీర్లకు ఉద్యోగులకు ఇచ్చిన ప్రత్యేక ఇన్సెంటీవ్‌లను రికవరీ చేయవద్దని హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేయబోమని వారి నుంచి ఏలాంటి రికవరీ చేయబోమని కెఆర్ఎంబి ఛైర్మన్ అతుల్ జైన్ ప్రకటించారు. శుక్రవారం ఛైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన హైబ్రిడ్ విధానంలో సమావేశం జరిగింది.

ప్రత్యేక సమావేశంలో సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన జడ్జిమెంట్లు కూడా చర్చించారు. ఇన్సెంటివ్ క్యాన్సిల్ చేయడం, రికవరీ చేయాలని బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు గతంలో హైకోర్టులో సవాల్ చేశారు. దీంతో బోర్డు నిర్ణయాన్ని న్యాయస్థానం తప్పుబట్టి ఆదేశాలు నిలిపివేసింది. ఉభయ రాష్ట్రాలకు చెందిన ఇంజనీర్లకు ఇక ముందు ఏలాంటి ఇన్సెంటీవ్‌లు కూడా ఇవ్వబోమని స్పష్టం చేశారు. కెఆర్ఎంబి బోర్డు సభ్య కార్యదర్శి డిఎం రాయిపురే వర్చువల్ విధానంలో ఏపీ, తెలంగాణ అధికారులతో సమావేశంకు ఏర్పాటు చేశారు.

కృష్ణాబోర్డులో పనిచేస్తున్న ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్‌పై చర్చతో పాటు ఇతర అంశాలపై కూడా . కేంద్ర జలశక్తిశాఖ గైడ్‌లైన్స్‌పై హైకోర్టు ఆదేశాలపై భేటీలో సుదీర్ఘంగా చర్చజరిగింది. ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్ అవసరాల నిమిత్తం ఇరు రాష్ట్రాలకు నీటి విడుదలపై చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టులలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి అవసరాలకు పోను సాగునీటికి ఎంత కేటాయించాలనే అంశాలపై అధికారులు చర్చించారు.. అలాగే తమ రాష్ట్రాల అవసరాలు, డిమాండ్లను అధికారులు బోర్డు ముందు ఉంచారు. అలాగే ప్రాజెక్టులలో ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని బోర్డు సూచించనుంది.

**రుణాల రికవరీ అప్పెల్లేట్ ట్రిబ్యునల్‌లో కోల్‌కతా వద్ద**
9, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వీధి, 7వ అంతస్తు, కోల్‌కతా-700001
రెగ్యులర్ అప్పీల్ నం. 47 ఆఫ్ 2025
ఎరైజింగ్ అవుట్ ఆఫ్ SA 450 ఆఫ్ 2023 DRT విశాఖపట్నం

కొటక్ మహీంద్రా బ్యాంక్ ...అప్పీలుదారులు
వెర్సస్
M/S MD డెవలపర్స్ & ANR ...ప్రతివాది

1. **M/S MD** డెవలపర్స్, ఒక భాగస్వామ్య వ్యాపారం దాని మేనేజింగ్ పార్టనర్‌చే ప్రాతినిధ్యం శ్రీ ఎం. సరేంద్ర కుమార్, ఇ.నం.4-42-1083/1, ఫ్లాట్ నం.202, రోడ్ నం.13, పాపారాయుడునగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.
2. **శ్రీ ఉదుతా రాజేంద్ర ప్రసాద్,** లేట్ విదుత నరసయ్య యొక్క కుమారుడు, నివాసం: ఇ.నం. 1-8-17 వద్ద, జండా చెట్టు బజార్, గుజ్జనగుండియ, పట్టాభిపురం, గుంటూరు-522006 (ప్రతివాది)

సమన్లు

1. ఇది ఇలా ఉండగా అప్పీలుదారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 18 క్రింద Ld. ప్రిసైడింగ్ అధికారి, DRT, విశాఖపట్నం మరియు ఇతర రిలీఫ్‌లచే పాస్డ్ ఉత్తర్వుకు సంబంధించి ఒక అప్పీల్ ఫైల్ చేసారు. ఆ క్లైమ్‌కు సమాధానానికి 01.07.2025న ట్రిబ్యునల్ యొక్క వీలు ప్రకారం ఆపై వెంవెంటనే ఆ సమయం వద్ద లేదా ఉ.10.30 గం. వద్ద ట్రిబ్యునల్ ఎదుట హాజరవటానికి మరియు రాతపూర్వక స్టేట్‌మెంట్ ఫైల్ చేయుటానికి ఇందుమూలముగా మీరు సమ్మన్డ్ అయ్యారు.
2. మీకు ఏవైనా డాక్యుమెంట్‌లు ఫైల్ చేసే ఉద్దేశం ఉంటే, రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో కూడా వాటి జాబితాతో ఫైల్ చేయవచ్చును.
3. ట్రిబ్యునల్ ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీరు సక్రమంగా సూచనలు ఇచ్చిన ఒక ప్లీడర్/న్యాయవాదిచే గానీ మీరు హాజరైనప్పుడు ప్రవేశంలో మీ రిజిస్టర్డ్ చిరునామా మరియు ఎపియరెన్స్ యొక్క ఒక మెమో ఫైల్ చేయవలెను.
4. ఇందులో పేర్కొనబడిన తేదీన ఎదుట హాజరు అవటంలో మీరు డిఫాల్ట్ అయితే, మీ గైర్హాజరులోనే ప్రొసీడింగ్స్ వినటం మరియు నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని మీకు హెచ్చరించటమైనదని మీరు నోటీస్ చేయవలెను.

ఈ 20వ రోజు యొక్క జూన్, 2025న ఈ ట్రిబ్యునల్ యొక్క సీల్ మరియు నా స్వహస్తం క్రింద ఇవ్వబడినది.

SEAL
సం/- ఆఫీసర్ యొక్క సంతకం
సమన్లు జారీ చేయడానికి అధీకృతులైనవారు
రిజిస్ట్రార్ రుణాల రికవరీ అప్పెల్లేట్ ట్రిబ్యునల్
కోల్‌కతా

# ఇరాన్‌కు రూ. 2.5 లక్షల కోట్లు..

## ప్రతిపాదనను పరిశీలిస్తున్న ట్రంప్ కార్యవర్గం

వాషింగ్టన్, జూన్ 27: పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్లు సిఎన్ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్‌పైకి తీసుకు వచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన మర్నాడు ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతోను శ్వేతసౌధంలో కొన్ని గంటలపాటు సమావేశం అయ్యారు. అదే సమయంలో కొందరు అమెరికా, పశ్చిమాసియా ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఈ చర్చలు కొనసాగుతున్నట్లు సిఎన్ఎన్ వెల్లడించింది. కాకపోతే ఇరాన్ అణుశుద్ధి చేపట్టకూడదన్న తమ విధానంలో మాత్రం ఎటువంటి రాజీ పడకూడదని అమెరికా భావిస్తోంది ప్రాథమికంగా పౌర అణు కార్యక్రమానికి 20 నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చు కావచ్చని అంచనాకు వచ్చింది. అరబ్ భాగస్వాములు కూడా ఈ ఖర్చులో కొంత పంచుకోవాలని అమెరికా ఆశిస్తోంది. కొన్నాళ్ల క్రితం ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో కూడా పౌర అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు అంశం ప్రస్తావణకు వచ్చింది. ఆంక్షల తొలగింపుతోపాటు, వివిధ బ్యాంకుల్లో అమెరికా స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన వచ్చింది.



# దేశ చరిత్రలో నీచమైన స్కాం ఫోన్ ట్యాపింగ్

## బిజెపిఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారందేశ చరిత్రలోనే నీచమైన స్కాం అని బిజెపిఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్‌లో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని, ఈ విషయం ఐజి కాల్ చేసి చెప్పారని అన్నారు. ఎప్పుడు పిలిచినా వెళ్లి వాంగ్మూళం ఇస్తాననిచెప్పారు. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. సిట్ అధికారులు ఫోన్లు చేసి చెప్పే వరకు బాధితులకు తెలియడం లేదు.

Vi

# మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.
- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**
- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN – L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్ - 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345

# ప్రభుత్వ కాలేజీల్లో కొత్తగా 720 ఇంజినీరింగ్ సీట్లు

**రెండు వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీల్లో 420 సీట్లు**

**ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీలో 300 సీట్లు**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీల్లో అదనంగా 720 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను తీసుకోనున్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని హుస్నాబాద్‌లో యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేశారు. అందులో సిఎస్ఈలో 60, సిఎస్ఏలో 60 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో 60 సీట్లతోపాటు ఈసిఈలో 60 సీట్లు కలిపి ఈ ఏడాది 240 సీట్లు భర్తీ చేయనున్నారు. అలాగే పాలమూరు యూనివర్సిటీ పరిధిలో మహబూబ్‌నగర్‌లో మంజూరు చేసిన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో సిఎస్ఈలో 60 సీట్లు, సిఎస్ఎంలో 60 సీట్లు, సిఎస్‌డిలో 60 సీట్లు కలిపి 180 సీట్లను భర్తీ చేయనున్నారు. ఇక ఈ ఏడాది కొత్తగూడెంలో కొనసాగుతున్న యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీని ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అక్కడ సిఎస్ఈ, ఈఈఈ, ఈసిఈ, ఐటి, మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ఒక్కో బ్రాంచ్‌లో 60 సీట్ల చొప్పున మొత్తం 300 సీట్లను భర్తీ చేయనున్నారు. ఇలా మూడు కొత్త ఇంజనీరింగ్ కాలేజీల్లో అదనంగా 720 సీట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

ADITYA BIRLA CAPITAL
FINANCE

Regd Office: Indian Rayon Compound, Veraval, Gujarat - 362 266 | (T) +91-22-6723 9101 | (Toll free) 1800 270 7000 | CIN: L64920GJ2007PLC058890 | www.adityabirlacapital.com

# నోటీసు

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో **https://abcf.financial/fraudawareness** అందుబాటులో ఉన్న క్రింది లింక్ **https://www.adityabirlacapital.com/**లో పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతున్నది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ("ఎబిసిఎల్") (గతంలో ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎబిఎఫ్ఎల్") నిర్వహించిన దర్యాప్తులో, పైన ఉన్న లింక్‌లో పేర్లు ప్రస్తావించబడిన రుణగ్రహీతలైన మీరు, రుణం పొందే ఉద్దేశ్యంతో తప్పుడు మరియు కల్పిత పత్రాలను ఉపయోగించి ఎబిసిఎల్ నుండి వ్యక్తిగత రుణం పొందేటప్పుడు మోసం చేశారని వెలుగులోకి వచ్చింది.

రుణగ్రహీతలుగా మీరు అనుసరించే, మీరు అమలు చేసే ఈ కార్యనిర్వహణ విధానం మా ప్రామాణిక నిబంధనలు మరియు షరతులను ఉల్లంఘిస్తుంది మరియు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వర్తించే చట్టాలు మరియు నిబంధనలను కూడా ఉల్లంఘిస్తుంది.

అందువల్ల, పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ఎబిసిఎల్ వెబ్‌సైట్ యొక్క హైపర్‌లింక్‌లో పేర్కొన్న రుణగ్రహీతలు, ఈ నోటీసు అందిన 21 రోజుల్లోపు, ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్ ఆన్ ఫ్రాడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ఇన్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు (NBFCలు) (హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలతో సహా) ప్రకారం, డాక్యుమెంటరీ ప్రూఫ్‌తో కూడిన వ్రాతపూర్వక వివరణను అందించాలని కోరుతున్నాము. తేదీ 15.07.2024 నంబరు RBI/DOS/2024-25/120 DOS. CO. FMG. SEC. నం.7/23.04.001/2024-25.

నిర్ణీత సమయ వ్యవధిలోపు మీరు ఈ నోటీసుకు ప్రతిస్పందించడంలో విఫలమైతే, మీకు సరైన వివరణ లేదని మేము భావిస్తాము మరియు మీకు వ్యతిరేకంగా అవసరమైన చట్టపరమైన చర్యలను ప్రారంభించడంలో మేము ముందుకు వెళ్తాము, ఇందులో చట్ట అమలు అధికారుల ముందు అధికారిక ఫిర్యాదును దాఖలు చేయడం మరియు మీ ఖాతా మోసపూర్వకమైనదని ప్రకటిస్తామని తెలియపరుస్తున్నాము.

చట్టపరమైన పరిణామాలను నివారించడానికి దయచేసి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించండి.

ప్రదేశం : తెలంగాణ
ప్రచురించే తేది : 28 జూన్ 2025

**ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. తరపున**
**సంతకం/-**
సంతకం చేయడానికి అధీకృతం చేయబడిన వారు

వార్త

మాటలకే పరిమితమయ్యే మిత్రుడెవ్వడూ నీ మిత్రుడిగా ఉండలేడు. మానవ సంక్షేమానికి అసలు మూలం పనే.

-లియో టాల్‌స్టాయ్

# 'మత్తు' ముప్పు నుంచి కాపాడలేమా?

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయడమో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తిచేయడం సామర్థ్యం. మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీన్ని ఎలా నిరోధించాలో కూడా స్పష్టంగా తెలుసు. కానీ ఆ రక్కసిని దేశం నుంచి పారద్రోలలేకపోతున్నారు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి మాదకద్రవ్యాలపై యుద్ధమే ప్రకటించారు. రాబోయే రోజుల్లో కళాశాలల్లో పాఠశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలు పట్టుబడితే యాజమాన్యాల మీద కూడా కేసులు పెట్టాలని ఆదేశించారు. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో తెలంగాణ యాంటీనార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఫీజులు వసూలు చేయడం తప్పపిల్లల బాధ్యత తమది కాదని, విద్యాసంస్థలు భావిస్తే ఇక కుదరదు అని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో కిరాణా దుకాణాల్లో గంజాయి చాక్లెట్ విక్రయించే సంస్కృతి కన్పిస్తోందని, అలాంటి సమాచారం వెంటనే పోలీసులకు అందివ్వాలని సూచించారు. తల్లిదండ్రులు ఉద్యోగాల్లో తలమునకలై విద్యాసంస్థలపై నమ్మకంతో లక్షల రూపాయలు చెల్లించి పిల్లలను చేర్పిస్తున్నారని, ఎక్కువ సమయం విద్యాసంస్థల్లోనే పిల్లలు గడుపుతున్నారని, అందుకే చదువు చెప్పడంతోనే యాజమాన్యం బాధ్యత అయిపోదని పిల్లల్లో వచ్చే మార్పులు, ఎలాంటి వ్యసనాలకు గురవుతు న్నారో పర్యవేక్షించాల్సిన సామాజిక బాధ్యత విద్యాసంస్థలపై ఉన్నదని స్పష్టంచేశారు. విద్యార్థుల్లో వచ్చే మార్పులను గమనించడానికి మానసిక నిపుణులను కూడా నియమించుకోవాలని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు. వాస్తవంగా కూడా ఈ మాదకద్రవ్యాలు తమ సంస్థల్లోకి ప్రవేశించినా కొన్ని యాజమాన్యాలు నిస్సహాయక స్థితిలో చూస్తూ ఉండిపోతున్నాయి. ఎన్నోసార్లు విద్యాసంస్థల చుట్టుపక్క లనే ఉన్న కిరాణాదుకాణాల్లో మాదకద్రవ్యాలతో తయారు చేసిన చాక్లెట్లను అమ్ముతూ పట్టుబడ్డాయి. పోలీసులు అరెస్టు చేసి కేసులుపెట్టారు. అయినా మళ్లీ అదేవ్యాపారం ఆ షాపుల్లోనే జరుగుతుండడం దురదృష్టకరం. రానురాను ఏడు, ఎనిమిది తరగతులు చదువుతున్న విద్యార్థులను లక్ష్యంగా ఎన్నుకొని వారికి అలవాటు చేస్తున్నట్లు ఎన్నో సందర్భాల్లో వెలుగు చూసింది. ఇది రానురాను విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురో గాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసిపోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈమత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. ఈరోజు, ఆరోజు అనికాదు. ప్రతిరోజూ వేలాదికోట్ల రూపాయల విలువైనమాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకుంటూనే ఉన్నారు. ఈమత్తువ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటినుంచో కొనసాగుతున్నది. అంతర్జాతీయంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. మారుతున్న జీవనవిధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలోకి నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, మరికొన్ని పబ్‌లు, రెస్టారెంట్లు మొదలు విద్యాలయాలు, ప్రయాణప్రాంగణాలు, నగరాల శివార్లలోని పారిశ్రామికవాడల దాకావ్యాపించిన ఈ దుష్ట సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీన్ని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకావడం లేదు. వాస్తవంగా సరఫరా, వినియోగమవుతున్న మత్తు మందుల్లో వందోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టు బడిన కేసుల్లోకూడా తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టు బడి జైళ్లకు వచ్చినవారు సైతం మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈమత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులులేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు నేరం రుజువుచేసి నిందితులకు శిక్ష వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది. యువతను నిర్వీర్యంచేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీవ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులుముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్, థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఇండోనేషియా ఉత్తర కొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లోనైతే పాలకులు మరోఅడుగుముందుకు వేసి ఈ మత్తుమందుల వ్యాపారంలోభాగస్వాములైన వారిని కాల్చిచంపింది. అమెరికా లాంటిదేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధం విషయంలో యేటావేలాదికోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాలవ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్ని ప్రకటి స్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో కాలం వెల్లబుచ్చుతున్నారు. ఫలితంగా అంతకంతకు పెరిగిపోతున్నది. యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



### హింసను ప్రేరేపించే భాష వద్దు

సినిమా భాష కొన్ని సందర్భాలలో సన్నివేశాన్ని బట్టి అసభ్యంగా ఉండవచ్చు. దాన్ని ప్రామాణికంగా తీసుకుని రాజకీయ నాయకులు, ఇతరులు ప్రజా వేదికల మీద మాట్లాడితే అది విమర్శలకు దారి తీస్తుంది. గత ఆంధ్ర రాష్ట్రాధినేత రప్పారప్పా ఏదో జాతరలోలాగ తలలు తెగ్గోడతాం అంటూచేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేవిగా ఉన్నాయే తప్ప మరల పదవిలోకి రావడానికి పునాదిలా మాత్రంలేవు. వేలకోట్ల రూపాయల అవినీతి, అనేక కోర్టు కేసులు సదరు పూర్వ ప్రజానాయకుని మీద ఉన్నా, ఆ కేసులు వేలసార్లు వాయిదాల మీద వాయిదాలు పడుతున్నా ఆ నాయకుడు ధైర్యంగా, నోటికొచ్చినట్లు మాధ్యమాల్లో మాట్లాడుతున్నా, ఏళ్ల గడుస్తున్నా కోర్టులు తీర్పు ఇవ్వడం లేదంటే ఆవ్యక్తికి ఏదో ఒక అతీతమైన శక్తి తెర వెనుక నుంచి కాపాడుతోందనే నిశ్చితాభిప్రాయం ప్రజలలో కలుగుతోంది. ఆ కారణంగా ప్రస్తుత ప్రభుత్వం ఆవ్యక్తి మీద ఏ చర్య తీసుకోలేకపోతోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వ బడులను మెరుగుపర్చాలి

గవర్నమెంట్ పాఠశాలలో సరైనసౌకర్యాలు కల్పిస్తూ పిల్లలు ఆహ్లాదకరమైనవాతావరణంలో చదువుకునే విధంగా మౌలిక వసతులు కల్పించిపేద, మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలు అందించాలి. పెరిగిన శాస్త్రసాంకేతికత అనుగుణంగా నూతన విద్యావిధానంతో పాటు కంప్యూటర్ విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. ఎందుకంటే కార్పొరేట్ దీటుగా ప్రభుత్వబడులలో కూడా విద్యను అందించినప్పుడే సంపూర్ణ అక్షరాస్యత వస్తుంది.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### అంధకారంలోకి ప్రజాస్వామ్యం

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంధకారంలోకి వెళుతుంది. ప్రజలపై రాజకీయ శక్తుల అఘాయిత్యాలు అధికమై ప్రజలు స్వేచ్ఛగా స్వతంత్రంగా నివసించలేక తీవ్ర వేదనలకు గుర వుతున్నారు. సామాన్యులపై రాజకీయశక్తుల ఆగడాలు అధికమై ప్రజాస్వామ్య రాజ్యంలో శాంతియుతంగా బతికే అవకాశం లేకుండాపోతుంది. దేశంలోని ప్రజలు శాంతియుతంగా, మతసామరస్యాలు లేకుండా స్వేచ్ఛగా బతికినాడే ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకోవచ్చు.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### సామాన్య ప్రజలపై భారం తగ్గించాలి

జూలై 1, 2025 నుండి రైల్వే టికెట్ ధరలు పెంచనున్నట్టు రైల్వేశాఖ ప్రకటించినది. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువులధరలు పెరిగిన దృష్ట్యా, రైల్వే టికెట్ ధరల పెంపు సామాన్య ప్రజలకు ఆర్థిక భారం కలిగించే అవకాశం ఉంది. రైల్వేలు ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ, సాధారణ ప్రయాణికులపై భారం తగ్గించే విధంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి జనరల్ టికెట్ల ధరలు గణనీయంగా పెరగకూడదు. తక్కువ ఆదాయ గల వర్గాలకు, వృద్ధులకు, విద్యార్థులకు, దివ్యాంగులకు కొనసాగుతున్న రాయితీలు యథావిధిగా ఉండాలి. పెరిగే ధరలకు తగ్గట్లుగా రైల్వే ప్రయాణదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది. రైల్వే స్టేషన్లలో శుభ్రత, కూర్చొనే స్థలాలు, తాగునీటి వసతి, లైటింగ్, సమాచార బోర్డులు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యావ్యవస్థల పట్ల చిన్నచూపు

యువతకు ఉద్యోగ, ఉపాధులు కల్పన చేయలేకపోతున్న ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు విద్యావ్యవస్థ పట్ల చిన్నచూపు చూస్తున్నాయి. విశ్వవిద్యాలయాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించడంలోను, కొరతపడ్డ ఆచార్యులు నియామకాల్లోను పూర్తిగా నిర్లక్ష్య వైఖరినే ప్రదర్శిస్తున్నాయి. చాలా చింతించవలసిన విషయం ఇది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ప్రేమను కొత్తగా ఒక కోర్సుగా ప్రవేశపెట్టి యువతతో, వారి బలహీనతలతో ఆడుకోనారంభించాయి. ఏది మంచో, ఏది చెడో గ్రహించజాలని అమాయకమైన యువత ముందు కల్పనలు సృష్టించి వారిన ఊహాప్రపంచలో విహారింపచేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### ఆధిపత్యధోరణి పనికిరాదు

ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం కావొచ్చు. బలమైన ఆర్థిక వ్యవస్థలు అని చెప్పుకున్న దేశాలు తోక ముడిచాయి ఎందుకని ఉక్రెయిన్‌తో వారికి నిత్యావసరాల అవసరం ఉంది. ఈయుద్ధాలు ఇలాగే కొనసాగితేఆర్థిక మాంద్యాలు, ధరల పెరుగుదలలు, సరఫరా వ్యవస్థలు దెబ్బతినడం అన్నింటికీ మించి మానవ హననం జరుగుతుంది. నేడు చిన్న దేశాలు పెద్ద దేశాలకు భయపడడంలేదు. ఇక ఎంత మాత్రం ఆధిపత్య ధోరణి పనికి రాదు.

-భారత అవినాష్, జనగామ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మృత్యుపాశాలుగా మూఢనమ్మకాలు!

**కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరో పేరుతోనో మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరూ స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణ శుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాముల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇది కూడా వ్యాపారంగా మారిపోయింది. దీనికి ఎలాంటి పెట్టుబడి అక్కరలేదు. కావల్సిందల్లా ప్రజలను నమ్మించడం, వారి విశ్వాసం, బలహీనతలే పెట్టుబడులు. ప్రజలనాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీ లేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కషాయవస్త్రాలు ధరించి స్వామిజీలుగా, బాబాలుగా భూతవైద్యులుగా అవతారం ఎత్తవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

అన్ని తెలిసిన వారు అమావాస్యరోజు చనిపోతే ఏమీ తెలియనివారు ఏకాదశిరోజు చనిపోయినట్లుగా ఉంది. ఒకపక్క సాంకేతిక పరిజ్ఞానంతో అంచనాలకు అందని అభివృద్ధితో పరుగులిడుతుంటే, మరొకపక్క సైన్స్, విజ్ఞానం రోజురోజుకు పురోభివృద్ధివైపు అడుగులిడుతుంటే ఇంకొకపక్క మూఢనమ్మకాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తుండడం అత్యంత దురదృష్టకరం. అందులోనూ ఏమీ తెలియని అమాయకులు ఈ మూఢనమ్మకాలలో మునిగిపోతున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ అంతోఇంతో చదువుకున్న వారు లోకజ్ఞానం ఉన్నవారు నగరాలకు, పట్టణాలకు చేరువలో నివాసాలు ఉంటున్నవారు సైతం ఈ మూఢనమ్మకాలతో బజారుపాలవుతున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు, వందల్లో కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఈ మూఢనమ్మకాలకు బలైపోతున్నాయి. ఎన్నో ఏళ్లుగా కూడబెట్టుకున్న బంగారం, డబ్బులే కాదు చివరకు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను తమ కళ్లముందే వైద్యం పేరుతో భూతవైద్యుడు మంత్రాల ప్రయోగాలతో పెట్టే చిత్రహింసలను చూస్తూ మనసు చంపుకొని ఏదో ఆశతో ఎదురుచూసి చివరకు తమ కళ్లముందే ప్రాణాలు వదిలిన తర్వాత కానీ అసలు విషయం వారికి బోధపడడం లేదు. కానీ అప్పటికే జరగాల్సింది జరిగిపోతున్నది. గతంలో నెల్లూరు జిల్లాలో ఒక భూతవైద్యుడు చేసిన ఘాతుకానికి చేతికి అందివచ్చిన ఇరవైఐదేళ్ల కన్నబిడ్డను కాటికి పంపారు. ఆ యువకుడు మానసికంగా కొన్ని ఇబ్బందులకు గురౌతుండటంతో దెయ్యం పట్టిందని ప్రచారం జరిగింది. దానికి ఎవరు సలహా ఇచ్చారోఏమోకానీ సమీపంలో ఉన్న భూతవైద్యుడి దగ్గరకు తీసుకువెళ్లారు. దెయ్యం పట్టిన మాట వాస్తమేనని, దాన్ని వదిలిస్తానని తల్లిదండ్రులను నమ్మించాడు. ఆయన సూచన మేరకు ఇంట్లో పసుపు, కుంకుమ అన్ని చల్లి చుట్టుపక్కల వారిని పిలిచి అందరూ చూస్తుండగా ఆ యువకుని నోట్లో గుడ్డలు కుక్కి సైకిల్ చైన్‌తో గట్టిగా బిగించారు. పెనుగులాడుతున్న ఆ యువకుడిని కదలకుండా పట్టుకున్నారు. ఇరుగుపొరుగు యువకులను పిలిచి ఆ యువకుని శరీరంపై ఎక్కమని లేకపోతే దెయ్యం ఆయన శరీరం నుంచి బయటపడి గ్రామంపై పడుతుందని బలవంతం పెట్టారు. ఎంత బతిమిలాడినా ఆ యువకుడిని వదలలేదు. ఈ తతంగంతో ఆ యువకునిలో చలనం లేకుండాపోయింది. దెయ్యం వెళ్లిపోయిందంటూ ఆనందోత్సాహం వ్యక్తం చేశారు. ఈ అరుపులు విని గ్రామస్థులు వచ్చి ఆ యువకుడు చనిపోయాడని చెప్తే కానీవారికి తెలియలేదు. ఇరవైఐదేళ్లపాటు పెంచి పెద్ద చేసి చేతికి అందాల్సిన సమయంలో చేతులారా కళ్లముందే చంపుకున్న వాస్తవాన్ని ఇప్పటికీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలా ఎన్నో జరుగుతున్నాయి. ఇక ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామంటూ కొందరు బాబాలనండి, స్వామిజీలుఅనండి రకరకాల ప్రశ్నలకు జవాబులు అందిస్తుంటారు. ఇవికూడా ఎందరి ప్రాణాలకో ముప్పు తెస్తున్నాయి. మొన్న నెల్లూరు జిల్లాలోనే ఒకరి ఇంట్లో సెల్‌ఫోన్ పోయింది. ఆ సెల్‌ఫోన్ ఎవరు దొంగతనం చేశారన్న ప్రశ్నకు సమీపంలో ఉన్న మైనర్ గిరిజన బాలిక చేసిందని సమాధానం వచ్చింది. దాంతో ఆ బాలికను అత్యంత కిరాతకంగా కొట్టడమేకాక ముఖంమీద వీపులపై వాతలుపెట్టి చిత్రహింసలకు గురిచేశారు. ఆర్తనాదాలు విని ఇరుగుపొరుగు వారు పోలీసులకు

## ఒక్క మాట

సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కొవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చావుబతుకుల మధ్యఉన్న ఆ బాలికను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు అపోలా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించే ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఆమె స్వయంగా ఆస్పత్రికి వెళ్లి బాలికను పరామర్శించి చికిత్స పూర్తి అయిన తర్వాత విపిఆర్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో చేర్పించి బాగోగులన్నీ చూస్తామని హామీ ఇచ్చారు. ఆ మధ్య తిరుపతిలో ఒక ప్రొఫెసర్ తన కూమార్తెలను దేవుడు పిలుస్తున్నాడని బలవంతంగా బలి పీఠంపై ఎక్కించారు. ఇప్పటికీ వారు తిరిగి వస్తారని ఆయన నమ్ముతున్నాడు. రాయలసీమలోని ఒక జిల్లాలో నరబలులు ఇచ్చిన సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయి. తమ వ్యతిరేకులను మానసికంగా, శారీరకంగా ఇబ్బం ది పెట్టేందుకు కొందరు చేతబడి, బణావతి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు చేయిస్తున్నారు. గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపించినప్పుడు కూడా ఇలాంటి క్షుద్రపూజలు, జంతుబలులు, చివరకు నరబలులు కూడా ఇస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిసార్లు కొందరు చేత బడులు చేయడం వల్లనే తమ కుటుంబాలకు, గ్రామాలకు నష్టం జరుగుతుం దనే అపోహతో దాడులు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఆరోపణల్లో జగిత్యాల్లోని ఒక కుటుంబమే బలైపోయింది. కొందరు బంగారం భూమి లో ఉందంటూ క్షుద్రపూజలు చేసి నరబలులు ఇస్తే నిధులు దక్కించుకోవచ్చన్న భ్రమతో అన్నెం పున్నెం ఎరుగని చిన్న పిల్లలను బలి ఇచ్చిన సంఘటనలు కూడా అక్కడక్కడ జరు గుతున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఈ మూఢనమ్మకాలు మృత్యు పాశాలు అవుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బద్రాస్‌లో జరిగిన అత్యం త మానవీయ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ముక్కుపచ్చలారని బాలిక శరీర అవయవాలను ఆహారంగా భుజిస్తే సంతాన యోగం కలుగు తుందన్న ఒకే ఒక నమ్మకం ఓ ఏడేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, ఆపై పాశవికంగా హత్యచేసి, ఆమె శరీరంలోని గుండె, కాలేయం తదితర ముఖ్యమైన అవయవాలను వెలికితీసి వండు కొని భోంచేసిన సంఘటన చోటు చేసుకున్నది. పోలీసులకు సమాచారం అందడంతో డొంకలాగడంతో మొత్తంకథఅంతా బయటకు వచ్చింది. నిందితులను అరెస్టుచేశారు. ఇక మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో పదకొండు మంది చిన్నారులను బలిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందనే భూతవైద్యుడి సలహా మేరకు ఆ జంట అత్యంత కిరాతకంగా మారి అభంశుభం తెలియని ఐదుగురు పసికందులను పొట్టన పెట్టుకున్నారు. ఆ తర్వాత పోలీసు దృష్టికి వెళ్లడం, వారికి సంకెళ్లువేయడంలో అది అక్కడికే ఆగిపోయింది. దేశవ్యాప్తంగా వెలుగు చూడని, పోలీసుల దృష్టికి వెళ్లని కేసులు ఎన్నోఉన్నాయి. జరగాల్సిన నష్టం జరిగింది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబులు చెప్పలేక, న్యాయస్థానాల చుట్టూ తిరగలేక, కొత్త ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న భయంతో పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి భయపడుతున్నారు. కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరో పేరుతోనో మోసం చేయడమే కాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరూ స్వామిజీలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణ శుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీలు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాముల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇది కూడా వ్యాపారంగా మారిపోయింది. దీనికి ఎలాంటి పెట్టుబడి అక్కరలేదు. కావాల్సిందల్లా ప్రజలను నమ్మించడం, వారివిశ్వాసం, బలహీనతలే పెట్టుబడులు. ప్రజల నాడీని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనక వర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కాషాయ వస్త్రాలు ధరించి స్వామిజీలుగా, బాబాలుగాభూత వైద్యులుగా అవతారం ఎత్తవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు. అలాంటివారు వికృత చేష్టలు అమాయకుల ప్రాణాలమీదకు తెస్తున్నాయి. ఇలాంటి నకిలీస్వాములు చేసే కార్యక్రమాలుముందు గానే పసిగట్టి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే పటిష్టమైన చట్టాన్నికూడా తీసుకురావాల్సిన అవసరంఉంది. బాధ్యతంతా ప్రభుత్వం మీదనే పెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, ప్రజాసంఘాలు, వీటిని నిరోధించే యజ్ఞంలో పాలుపంచుకోవాలి. ●

# ఇంతకు ఐక్యరాజ్య సమితి ఏం చేస్తున్నట్లు?

కనుమ ఎల్లారెడ్డి

శాంతికి కృషి చేయాల్సిన ఐక్యరాజ్య సమితి దేశాలు ఈ విధంగా పెట్రేగిపోతుంటే ఏమి చేస్తుందో అర్థం కావడం లేదు. పశ్చిమ ఆసియాలో ఇప్పుడు పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తతతో ఉన్నాయి. అమెరికా ప్రవేశించటంతో యుద్ధం వేడెక్కింది. ఇరాన్ ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. పైగా అమెరికాను బెదిరించే ధోరణి కనిపిస్తూ ఉంది. ఇరాన్ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేని ఘాటుగా అమెరికాను హెచ్చరించడం తెలిసిందే. ఇరాన్ ప్రజల కోసం మేము వెరవం అని చెప్పడం చూస్తే మాతృ భూమి పట్ల అతనికి గల నిబద్ధత ఇరాన్‌కు ధైర్యాన్ని ఇచ్చే విధంగా ఉంది. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ అస్తవ్యస్తం అవుతోంది. ఇజ్రాయెల్‌ను దెబ్బ తీయాలన్న అక్కడ రష్యా భాష మాట్లాడే వాళ్ల మిక్కుటం అని పుతిన్ చెప్పడం, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరా ఘిచిని నివ్వెర పరచింది. అతను రష్యా నేత పుతిన్‌తో భేటీ కావడం, ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం జరగడం, అమెరికా దాడులు చేయడం పుతిన్‌కు చెప్పడంతో, పుతిన్ స్పందించి మేము ఇరాన్ వెంటే అని సంకేతాలు ఇచ్చారు. ఇంత జరుగుతున్నా నాయకులు ఒకరిని ఒకరు కలుస్తున్నా, దేశాలు కలవరపడుతున్నా శాంతిని కాంక్షించే ఐక్యరాజ్య సమితి ఏమి పట్టనట్లుగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇజ్రాయెల్ పై ఇరాన్ ప్రతీకారదాడులు చేయడం ప్రారంభించింది. ఒకప్రక్క ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడి, మరో వైపు ఇజ్రాయెల్ దాడితో ఇరాన్ రాజధాని టెహరాన్‌లో పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈ విధంగా దాడులు, ప్రతిదాడులతో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాలు ఉన్నాయి. ఇంత నష్టం జరుగుతున్న ఐక్యరాజ్య సమితి ఎందుకు మిన్న కుందో, అది ఏర్పడింది శాంతి కోసమే. దేశాలను, నాయకులను కట్టడి చేయకపోతే దాని లక్ష్యం నెరవేరదు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రధాని మోదీయే ఇది యుద్ధాలా యుగంకాదు అని అంటున్నారు. మిగతాయే దేశం, యే నాయకుడు కూడా ఇటువంటి శాంతిమాటలు అనడం లేదు. యుద్ధంకే ప్రాముఖ్యత ఇస్తున్నాయి. వాటికి శాంతి అనే మాటలు వినిపించడం లేదు. ఈదిశలోట్రంప్‌కు నోబుల్ బహుమతి ఇవ్వాలని పాక్‌చెప్పడం విడ్డురం. నోబుల్ బహుమతి అంటే శాంతికి కృషి చేయడం, అటువంటి కృషి



ట్రంప్ యే కోశానా చేయడం లేదు. పాలస్తీనా, లెబనాన్, సిరియా, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ దాడులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మద్దతు ఇవ్వడం శాంతికి కాక అశాంతిని ప్రోదిచేసినట్లు అవుతుంది. పాక్ వెంటనే ట్రంప్‌కునోబుల్ బహుమతి ఇవ్వడం అనే మాట వదులుకోవాలి. ఇదే విషయాన్ని ఐక్యరాజ్య సమితి కూడా చెప్పాలి. దేశాలు శాంతిగా ఉండాలంటే ఆయా దేశాల మధ్య ఏవైనా సమస్యలుంటే చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి. అందుకు సమితికృషి చేయాలి. నాయకులు సంయమనం పాటించాలి. ఇప్పుడున్న దేశ నాయకులు, ఒక్క భారత్ తప్పా అందరూ యుద్ధాన్ని కాంక్షిస్తూ ఉన్నారు. అందుకేనేమో పహెల్గాం దాడితో భారత్ పాక్‌ను తీవ్రంగా దెబ్బతీస్తే పాక్ ప్రాధేయపడటంతో భారత్ కరుణించి పాక్‌పై దాడులుఆపింది. లేకుంటే పాక్ తీవ్రనష్టం చవి చూడవలసి వచ్చేది. ఇంత జరిగినా కూడా బిలవల్ భుత్తో వైఖరిలో మార్పు రాలేదు. సింధు జలాలు ఆపితే రక్తం పారుతుంది అనే మాటలు మేకపోతు గాంభీర్యాన్ని సూచిస్తున్నాయి. ఇరాన్ సుప్రీం కమాండర్ కూడా బీరాలు పోతున్నట్లుగా అతని మాటలు ఉంటున్నాయి. అమెరికాకు శిక్ష విధిస్తాం, యుద్ధాన్ని మేముముగిస్తాం అనే మాటలు వాళ్ల ధోరణి తెలియపరుస్తోంది. నాయకులు కాని, దేశాలు కాని ఆచితూచి నడచుకోవాలి. యే దేశభద్రతదానికి ఉంటుంది. అయితే యుద్ధంలో అమెరికా దిగటం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. అది ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ముందు శాంతి కోసం ప్రయత్నం చేసిఉంటే బాగుం డేది. అమెరికా చెప్పుచేతలలో ఉన్న ఐక్యరాజ్య సమితి అమెరికా, ఇజ్రాయెల్‌కు వంత పాడటంతోమౌనంగా ఉంది. ఐక్యరాజ్య సమితి ఎందుకు ఏర్పడిందో, దాని ఆశయం అది పూర్తిగా మరచిపోయినట్లు ఉంది. ఎప్పుడో పాతవిజయాలు విద్యార్థుల పాఠ్యపుస్తకాలో ఉన్నాయి. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి పని తీరు ఏమాత్రం సమంజసంగా లేదు. అదిఉండి ఏమి ప్రయోజనం? అంత మంది సిబ్బంది, దానికొక ప్రధాన కార్యదర్శి ఏమిచేస్తున్నారో అంతు బట్టడం లేదు. దేశాలు, నాయకులు హద్దుమీరి ప్రవర్తిస్తే వాటిని కట్టడిచేసేశక్తి ఐక్యరాజ్యసమితికి ఉండాలి. అంటే ఐక్య రాజ్య సమితి బలోపేతం కావాలి. సొంత నిధులుఉండాలి. ఏదేశ పెత్తనం ఐక్యరాజ్య సమితిపై ఉండరాదు. అదిఎప్పుడైతే సొంత నిర్ణయాలు తీసుకుంటుందో అప్పుడు యుద్ధాలే ఉండవు. నాయకులు కూడా చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటారు. ఐక్యరాజ్య సమితి కూడా పరిపుష్టం అవుతుంది. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలు ప్రతిదేశం గౌరవించాలి. అప్పుడే విశ్వం శాంతితోఉంటుంది. దేశపౌరులు కూడా ఐక్యరాజ్యసమితిని కొనియాడతారు. ●

# ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయండి!

భాస్కర్ యలకంటి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరగా 2011లో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేశారు. వారంతా ప్రస్తుతం ప్రమోషన్లు పొంది ఉన్నత హోదాలో ఉన్నారు. వీరంతా అప్పటి నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగంలోకి వచ్చినవారే కావడం గమనార్హం. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ పోస్టులు మళ్లీ భర్తీకి నోచుకోలేదు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లందరూ ఇన్చార్జిలే కావడం గమనార్హం. అట్లే 612 మండలాలలో 90నుంచి 95 శాతం వరకు ఆయా మండలాలలోని సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులుగా ఇన్చార్జ్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. వారంతా ఒకపక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తూ అదనంగా మండల విద్యాశాఖ అధికారులుగా కొనసాగుతున్నారు. వీరే కాకుండా 33 జిల్లాలకుగాను 26 జిల్లాలకు జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా ఇన్చార్జిలే ఉండడం వల్ల విద్యాశాఖలో పర్యవేక్షణ పడకేసిందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునికి మండల విద్యాధికారిగా ఇన్చార్జ్ బాధ్యతలను ఇవ్వడం వల్ల తన బడికి హెడ్మాస్టర్‌గానే కాకుండా తరగతి బోధకుడిగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా, పిఎం శ్రీ నోడల్ అధికారిగా ఇలా బహుళ పాత్రలను పోషించాల్సిన పరిస్థితి రావడంతో సొంత పాఠశాల పర్యవేక్షణ గాల్లో దీపంగా మారిపోయింది. పైపెచ్చు పెరిగిన పని ఒత్తిడి వల్ల బోధన చేయడం సాధ్యం కాకుండా పోతుంది. ఫలితంగా ఉపాధ్యాయుల పనితీరు, బోధన, హాజరు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు తదితర అంశాలను పర్యవేక్షించే తీరికే లేకుండా పోతుంది. అలాగే ఒక జిల్లా విద్యాధికారి రెండు, మూడేసి జిల్లాలకు జిల్లా విద్యాధికారిగా కొనసాగుతుండడం పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయలేకపోతున్నామని, అలాగే తన మాతృ సంస్థలకు కూడా సరియైన న్యాయాన్ని చేకూర్చలేకపోతున్నామని చాలామంది ఇన్చార్జిలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జిల్లా విద్యాధికారుల కింద ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు కూడా ఇన్చార్జిలే కావడం గమనార్హం. ఇలా పర్యవేక్షణ అధికారులందరూ ఇన్చార్జిలుగా కొనసాగుతుండటం వల్ల వికేంద్రీకరణకు బదులుగా కేంద్రీ



కరణ ఎక్కువగా జరుగుతున్నదని, విద్యా వ్యవస్థకు మేలు కన్నా కీడే ఎక్కువ అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. గత విద్యాసంవత్సరం సుమారు 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావడంతో పాటు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పదోన్నతులను కూడా చేపట్టడంతో కొంత మేర విద్యాబోధన గాడిలో పడి నట్లయింది. బోధనా నైపుణ్యాల పెంపు కోసం ఎస్సీఈఆర్టీ ఉపాధ్యాయులకు వేసవి సెలవులలోనే వృత్యంతర శిక్షణను సైతం అందించింది. అయితే కేవలం బోధనా నైపుణ్యాలను పెంచడం ద్వారా మాత్రమే సత్ఫలితాలను ఆశించలేమని నిరంతరం పటిష్ట పర్యవేక్షణ కూడా అవసరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కానీ ఇన్చార్జి పర్యవేక్షణాధికారుల ద్వారా అనుకున్న ఫలితాలు రాబట్టలేమని వారు బాహాటంగానే విమర్శిస్తున్నారు. కొత్త నోటిఫికేషన్ ద్వారా ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా సత్ఫలితాలను సాధించవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు. ఆ భర్తీ ప్రక్రియలో ఇప్పటికే క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన ఉండి, బోధన అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు కొంత వెయిటేజ్ ఇవ్వడం బాగుంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను కూడా భర్తీ చేయడం ద్వారా విద్యావ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళనకు నోచుకునే అవకాశం ఉందని పలువురు విమర్శకులు సైతం అభిప్రాయపడుతున్నారు. ఖాళీగా ఉన్న డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పూర్తిస్థాయిలో పర్యవేక్షణపై దృష్టి కేంద్రీకరించడానికి అవకాశం ఏర్పడుతుంది. మండల స్థాయిలో ఎంఈఓ పాత్ర పోషిస్తున్న సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల స్థానంలో రెగ్యులర్ ఎంఈఓల నియామకం ద్వారా మరింత పర్యవేక్షణను పెంచవచ్చునని, తద్వారా ఇప్పుడున్న ఇన్చార్జిల మీద పని భారం తగ్గుతుందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని విద్యాశాఖకు బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయింపు చేయడం ద్వారా మౌలిక వసతులను కూడా కల్పించడానికి అవకాశం ఏర్పడుతుంది. కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు 30 శాతం బడ్జెట్లో కేటాయింపులు చేయాలి. కనీసం 20 శాతం అయినా కేటాయింపులు చేయడం ద్వారా విద్యా కమిషన్ సూచనలకు సార్థకత లభిస్తుంది. ఇటు నిధుల కేటాయింపు ద్వారా విద్యా వ్యవస్థ పరిపుష్టికి దారి తీయగా అటు ఖాళీల భర్తీ ద్వారా పర్యవేక్షణ అధికారుల నియామకం వల్ల పర్యవేక్షణ పటిష్టంగా నిర్వహించబడుతుంది. తద్వారా విద్యా వ్యవస్థ తప్పక గాడిన పడుతుందని ఆశించవచ్చు. ●

# సరిహద్దు ఉద్రిక్తతల కట్టడికి కొత్త ఫార్ములా

## 4 అంశాలతో రూపొందించిన భారత్ రక్షణమంత్రి రాజ్‌నాథ్ చైనా రక్షణమంత్రితో భేటీ



**బీజింగ్,జూన్ 27:** భారత్-చైనాల సరిహద్దు ఉద్రిక్తతల సమస్యలు పరిష్కారం కోసం ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నాలుగు అంశాల ఫార్ములాను ప్రతిపాదించారు. 2024లో కుదిరిన బలగాల ఉపసంహరణకు కట్టుబడి ఉండటం, ఉద్రిక్తతలను తగ్గించేందుకు నిరంతర ప్రయత్నాలు, సరిహద్దుల గుర్తింపు నిర్ధారణ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు విభేదాలను తొలగించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతంచేసే దిశగాప్రత్యేక ప్రతినిధుల వ్యవస్థను కొనసాగించడం వంటి నాలుగు అంశాలతో రాజ్‌నాథ్ ఈప్రణాళికను సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా పాక్‌ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం అంశాన్ని కూడా రాజ్‌నాథ్ ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని అడ్డుకునేందుకే తాము ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టామని చైనా రక్షణమంత్రి మంత్రి డాంగ్‌జన్‌తో ఆయన చెప్పారు. తన భేటీకి సంబంధించిన చిత్రాలను ఆయన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. చైనా రక్షణమంత్రితో జరిగిన సమావేశం ఫలప్రదం అయిందన్నారు. ఆరేళ్ల తర్వాత కైలాస మానస సరోవర యాత్రనుచైనా పునఃప్రారంభించడంపై ఆయన ఆనందం వ్యక్తంచేసారు. ఈ సందర్భంగా బీహార్‌ప్రత్యేక మదుబని పెయింటింగ్‌ను చైనా మంత్రికి రాజ్‌నాథ్ కానుకగా అందించారు. షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణమంత్రుల సదస్సులో పాల్గొనేందుకు రాజ్‌నాథ్‌చైనాలోపర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సు అనంతరం ఆయన మాట్లాడుతూ జాయింట్ డాక్యుమెంట్‌లో పాక్ ప్రేరేపిత సీమాంతర ఉగ్రవాదం, పహల్గాం ముష్కరదాడులను మచ్చుకైనా ప్రస్తావించకపోవడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఉమ్మడిప్రకటనపై సంతకం చేసేందుకు నిరాకరించారు. దీనితో సంయుక్త ప్రకటన లేకుండానే చర్చలు ముగిసాయి. గత డిసెంబరులోనే భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవల్ బీజింగ్‌లో పర్యటించారు. అక్కడ ఉన్న భద్రతా సలహాదారు విదేశాంగమంత్రి ప్రత్యేకప్రతినిధి వాంగ్ యీతో చర్చలు జరిపి సరిహద్దు సమస్య లపైనే ఎక్కువ ఫోకస్ పెంచారు. ఆ తర్వాత జైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని నరేంద్ర మోడీ 2023అక్టోబరులో కజాన్‌లో జరిగిన సదస్సులో కలిసి చర్చలు జరిపారు.

దేశ్‌పాంగ్, డెమ్‌చోక్‌ల నుంచి బలగాల ఉపసంహారణకు అంగీకరించిన రెండురోజుల తర్వాతనే వీరి భేటీ అప్పట్లో జరి గింది. ఇదిలా ఉండగా చైనాలోని క్వింగ్దావ్ నగ రంలో జరిగిన షాంఘైసహకారసంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రుల సమావేశానికి హాజరయిన ఇతర దేశాలు ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, తజకిస్తాన్, భారత్‌లతో వేరువేరుగా చైనా రక్షణమంత్రి డాంగ్‌జంగ్ అంతర్జాతీయ భౌగోళిక, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు.




# పంజాబ్‌లో భారీ ఉగ్ర కుట్ర భగ్నం

## పోలీసుల ఆపరేషన్‌లో మైనర్ సహా ముగ్గురి అరెస్టు

### గ్రెనేడ్లు, మందుగుండు సామగ్రి స్వాధీనం

**చండీగఢ్, జూన్ 27:** పాకిస్థాన్ ఐఎస్ఐ సహకారంతో భారీ ఉగ్రకుట్రకు జరిగిన ప్లాన్‌ను పంజాబ్ పోలీసులు శుక్రవారం భగ్నం చేశారు. టెర్రల్ మాడ్యూల్ ఆట కట్టించారు. ఉగ్ర కుట్రకు పన్నాగం పన్నిన ఒక మైనర్‌సహా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. వీరిని బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్(బికెఐ)కు చెందిన వారిగా గుర్తించారు. భారీ ఉగ్రకుట్రను భగ్నం చేయడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడగలిగామని పంజాబ్ డిజిపి గౌరవ్‌యాదవ్ తెలిపారు. అమృత్‌సర్‌లో లక్షిత హత్యలు, పోలీసుస్టేషన్ లపై దాడులకు ఈ టెర్రల్ మాడ్యూల్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. 'ఇంటెలెజెన్స్ సమాచా రంతో రాష్ట్ర ప్రత్యేక ఆపరేషన్ సెల్ ఆపరేషన్ నిర్వహించింది. పాక్ ఐఎస్ఐ సహకారం కలిగిన బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ టెర్రర్ మాడ్యూల్‌ను విజయవంతంగా పట్టుకున్నాం. యుకెకు చెందిన నిషాన్‌సింగ్, పాకిస్థాన్‌కు చెందిన టెర్రరిస్టు హర్వీందర్ రిందాలు దీనిని ఆపరేట్ చేస్తున్నారు. బికెఐతో అసోసియేషన్ కలిగిన ఒక జువనైల్, మరో ఇద్దరిని అరెస్టు చేశాం' అన డిజిపి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఒక పిస్తోలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని డిజిపి చెప్పారు. పట్టుబడిన ఇద్దరిని అమృత్‌సర్ రూరల్‌కు చెందిన సెహజ్‌పాల్‌సింగ్, విక్రమ్‌జిత్ సింగ్‌గా గుర్తించామని, మరో జువైనల్ కూడా ఉన్నాడని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మోహాలి పోలీస్ స్టేషన్‌ను ఎఫ్ఐఆర్ నమోదైం దన్నారు. రాష్ట్రంలో టెర్రల్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసి, సంస్థాగత నేరాలను నిర్మూలించడం ద్వారా శాంతి, సామరస్య స్థాపనకు పంజాబ్ పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారని వివరించారు. దీనికి ముందు ఏప్రిల్‌లో పంజాబ్ పోలీసులు ఐఎస్ఐ సహకారం సహకారం ఉన్న ఖలిస్థాన్ టెర్రర్ మాడ్యూల్‌కు చెందిన 13 మందిని అరెస్టు చేశారు. రెండు రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్‌లు, రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, ఐఇడిలు, ఆర్‌డిఎక్స్, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



# మా విధుల్లో 80% ప్రాధాన్యేతర పనులకే

## లింక్డ్‌ఇన్‌లో సీనియర్ ఐఎఎస్ సుదీర్ఘ పోస్టు

**జైపూర్,జూన్ 27:** భారత పరిపాలనా వ్యవస్థలో కీలకమైన ఐఎఎస్ అధికారుల పనితీరుపై ఓ సీనియర్ అధికారి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఐఎఎస్ అధికారులు తమ పని సమయంలో 80శాతానికి పైగా తమ విభాగానికి ఏమాత్రం సంబంధం లేని పనులకే కేటాయించాల్సి వస్తోందని రాజస్థాన్ ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి అజితాభ్ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిపాలనా సంస్కృతిపై ఆయన చేసిన ఈ విమర్శలు బ్యూరోక్రసీలో అంతర్గత చర్చకు దారితీశాయి. రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన అజితాభ్ శర్మ, ఇటీవల ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తన లింక్డ్‌ఇన్ ఖాతాలో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "మా పనిలో 80 శాతానికి పైగా సమయం అన్ని శాఖల అధికారులు హాజరయ్యే సాధారణ సమావేశాలు, మానవ వనరుల సమస్యలు, కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులు, పత్రికల్లో వచ్చిన వార్తలకు జవాబులు ఇవ్వడం, సాధారణ ఉత్తర ప్రత్యుత్తరాలు, వివిధ రకాల నివేదికలు తయారు చేయడానికే సరిపోతోంది. నేను దీనిని నాన్‌కోర్ వర్క్ (ప్రధానంకాని పని) అని పిలుస్తాని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పరిపాలనలో అన్ని పదవులు, బాధ్యతలు ఒకే రకమైన సవాళ్లతో కూడుకున్నవి అనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఐఎఎస్‌లో అన్ని బాధ్యతలు ఒకే స్థాయిలో ఉంటాయన్న ఆలోచనతో నేను ఎప్పుడూ ఏకీభవించలేను. బహుశా మనం పనిచేసే పరిపాలనా సేవల సాధారణ స్వభావం వల్ల ఈ అభిప్రాయం ఏర్పడి ఉండవచ్చని ఆయన విశ్లేషించారు. ఈ రకమైన ఆలోచనావిధానం వల్ల అధికారులు తమ శాఖాపరమైన లక్ష్యాలపై దృష్టి సారించలేకపోతున్నారని, కేవలం పరిపాలనాపరమైన లాంఛనాల్లో చిక్కుకుపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

# న్యాయవిద్యార్థినిపై అత్యాచారం కేసులో ముగ్గురు అరెస్టు, వీరిలో ఒకరు టిఎంసివిపి కార్యదర్శి



**కోల్‌కత్తా,జూన్ 27:** దక్షిణ కోల్‌కత్తా లాకళాశాల విద్యార్థిని అత్యాచారంకేసుకు సంబంధించి ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్టుచేసినట్లు పోలీసులు వెల్లడించారు. కస్బాలో ఉన్న లాకళాశాల విద్యార్థినిని క్యాంపస్‌లోనే మూకుమ్మడి అత్యాచారం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. రాత్రి 7.30 గంటలనుంచి 10.50 గంటలమధ్య ఈ అకృత్యం నడిచిందని అన్నారు. ఫిర్యాదుల ఆధారంగానే ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసారు. వీరిలో ఒకరు లాకళాశాల మాజీ విద్యార్థి, మరో ఇద్దరు ఇదే సంస్థలో థర్డ్ సెమిస్టర్ చదువుతున్నవారు కావడం గమనార్హం. నిందితుల్లో ఇద్దరిని గురువారం సాయంత్రం అరెస్టుచేస్తే మూడో వ్యక్తిని అర్ధరాత్రివేళలో అరెస్టుచేసినట్లు చెప్పారు. పోలీసులు మనోజిత్ మిశ్రా(31) మొదటి ముద్దాయి అని తెలిపారు. జైబ్ అహ్మద్(19), ప్రమిత్ ముఖోపాధ్యయ్(20)లు మిగిలిన ఇద్దరు నిందితులని తెలిపారు. మిశ్రా టిఎంసి విద్యార్థి విభాగంలో కొనసాగుతున్నట్లు కూడా తేలింది. దీనితో ఈ సంఘటనకు రాజకీయ రంగు కూడా పులుముకుంది. దక్షిణ కోల్‌కత్తా జిల్లాకకు తృణమూల్‌విద్యార్థి విభాగం ఆర్గనైజేషనల్ కార్యదర్శి అని ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో పెట్టుకున్నాడు. అంతే కాకుండా ఆలిపూర్‌కోర్టులో క్రిమినల్ లాయర్‌గా ప్రాక్టీసుచేస్తున్నట్లు తేలింది. టిఎంసిపి రాష్ట్ర అధ్యక్షుడు తృణంకూర్ భట్టాచార్య మాట్లాడుతూ ఎవరు మా విభాగంనుంచి ఈ సంఘటనలో ప్రమేయం ఉందని తేలినా మేం కఠిన చర్యలకు డిమాండ్‌చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం ఆరోపణలున్న వ్యక్తి మా విభాగంతో ఎలాంటి సంబంధంలేదని ఈ ఆరోపణలు నిజమైతే టిఎంసిపి నూరుశాతం న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు డిమాండ్ చేస్తుందన్నారు. బెంగాల్ ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి మాట్లాడుతూ ఇది కేవలం నేరం మాత్రమే కాదని, విద్యాసంస్థల్లో టిఎంసి నేతల అవినీతి, అక్రమ కార్యకలాపాలు ఎలా ఉన్నాయో తెలియచేస్తోందన్నారు. ఇలాంటి అకృత్యాలను విద్యాసంస్థల్లోకి అనుమతించకూడదని సమాజానికి సిగ్గుచేటని అన్నారు. తృణమూల్ విద్యార్థి నాయకులు పదేపదే ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. అరెస్టు చేసిన ముగ్గురునీ ఆలిపోర్ కోర్టులో హాజరు పరిచారు. 14 రోజుల పోలీస్ కస్టడీకి కోరితే కోర్టు వారిని మంగళవారం వరకూ పోలీస్ కస్టడీకి ఆదేశించింది. కోల్‌కత్తా మేయర్ ఫిర్హాద్ హకీమ్ మాట్లాడుతూ పోలీసులను సమగ్ర నివేదిక కోరామని ఆ తర్వాతే స్పందిస్తామని చెప్పా రు. ఏడాదిక్రితమే రాధాగోవిందకర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో పిజిమెడికోపై అత్యాచారం జరిగిన సంఘటన తర్వాత మళ్లీ ఇలా లా విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైంది.

# విద్యుత్‌సరఫరా లేదని ఫిర్యాదు చేస్తే చావబాదిన సెక్యూరిటీ సిబ్బంది



**గ్రేటర్‌నోయిడా,జూన్ 27:** విద్యుత్‌సరఫరా ఎందుకులేదని నిలదీసిన పాపానికి ఒక రెసిడెంట్‌కాలనీ వాసులను సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ సిబ్బంది లాఠీలతో చితక్కొట్టిన సంఘటన నోయిడా ఎకోవిలేజ్‌వన్ సొసైటీలో చోటుచేసుకుంది. ఈఘటనకు సంబంధించిన విడియోలు వైరల్ కావడంతో పోలీసులు వెంటనే స్పందించి సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ సిబ్బందిలో నలుగురిని అరెస్టులు చేసారు. గంటలకొద్దీ హౌసింగ్‌కాలనీలో విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో కాలనీ వాసులు నిరసన తెలిపారు. మెయింటెనెన్స్ స్టాఫ్‌వద్దకు ఫిర్యాదులు చేసేందుకువెళ్లారు. ఆ తర్వాత వారు సరైన వివరాలు ఇవ్వడకపోవడం ఆపై ఉభయులు వాగ్వాదాలకు దిగడం రానురాను ఇది మరింత తీవ్రతరం కావడంతో సెక్యూరిటీ గార్డులు, మెయింటెనెన్స్ స్టాఫ్ జాయింట్‌గా కాలనీ వాసులపై దాడులకు దిగారు. వారి వద్ద ఉన్న కర్రలతో వారిని కొడుతూ వారిని తరిమికొట్టారు. అంతేకాకుండా కొందరు సిబ్బంది అయితే దొరికినవారిని దొరికినట్లుగా చితక కొట్టారు. కాలనీలో విద్యుత్ సరఫరా మూడు గంటలపాటు నిలిచిపోయింది. మెయింటెనెన్స్ సిబ్బంది మేంచేస్తున్న కాల్స్‌ను కూడా తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఫిర్యాదులుచేసారు. సెంట్రల్ నోయిడా డిసిపి శక్తిమోహన్ అవస్థి మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే తమ సిబ్బంది సంఘటన ప్రాంతానికి చేరుకుని నలుగురిని అరెస్టు చేసారని తెలిపారు. వారు రవీంద్ర, సోహిత్, సచిన్ కుంతాల్, విపిన్ కసానాలుగా గుర్తించినట్లు తెలిపారు.

# వరదల్లో కొట్టుకుపోయిన ఐదు మృతదేహాలు వెలికితీత

## హిమాచల్‌లో కుంభవృష్టి, భారీగా వరదలు



**సిమ్లా,జూన్ 27:** హిమాచల్‌ప్రదేశ్‌లోని కంగ్రా, కుల్లూ వ్యాలీల్లో సంభవించిన ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయిన వ్యక్తుల ఆచూకీ గాలింపుచేస్తున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఐదు మృతదేహాలను వెలికితీసాయి. ఉరుములు మెరుపులతోపాటు కుంభవృష్టి సంభవించడంతో కాంగ్రా, కుల్లు జిల్లాల్లో భారీ ఎత్తున ప్రవాహం కాలనీలను ముంచెత్తింది. హైడ్రోప్రాజెక్టుకు సైతం వరదలు సంభవించడంతో కొంత వరదనీటిని బయటికి వదిలివేయాల్సి వచ్చింది. ఇప్పటికీ ముగ్గురు ఆచూకీ తెలియాల్సి ఉంది. కుల్లుజిల్లాలోని రెహ్లా బిహాల్‌నుంచి మిస్ అయిన ముగ్గురు వ్యక్తుల ఆచూకీ కోసం విస్తృత గాలింపు జరుపుతున్నారు. ఛాంబాజిల్లాలో గాలింపు బృందాలు సమీపంలోని అటవీప్రాంతంనుంచి 13 మంది చిక్కుకున్నట్లు తేలింది. వారిలో ఐదుగురు కొండలవైపు పరుగులుతీసారు. మిగిలిన వారు వరదనీటిలో కొట్టుకునిపోయినట్లు తేలింది. వరదలు వస్తున్నాయని పెద్దగా అరుస్తూ ముందునుంచే ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అందువల్లనే లోతట్టుప్రాంతాల వాసులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లగలిగారని దయా కృష్ణన్ అనే కార్మికుడు తెలిపాడు. ప్రాజెక్టువద్ద పనులను వరదల కారణంగా సస్పెండ్‌చేసారని అందువల్ల అందరం సురక్షిత ప్రాంతాలకువెళ్లిపోయామన్నారు. కొందరు తాత్కాలిక షెడ్లలోనే బసచేస్తున్నారని, మనుని ఖాద్ వంటి సమీప డ్రైన్లనుంచి వరదనీటిని వదిలివేసారని, ఈ నీటిలోనే కొందరు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ బల్జిందర్‌సింగ్ మాట్లాడుతూ ప్రాజెక్టుసైట్‌నుంచి కొట్టుకుపోయినవారి ఆచూకీకోసం చూస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ధర్మశాల బిజెపి ఎమ్మెల్యే ఉధీర్‌శర్మ ఈ వరదప్రాంతాల వాసులకోసం షెల్టర్లను ఏర్పాటుచేసామని అందువల్ల ఎవ్వరూ కూడా పరుగులు తీసే అవసరం లేదని వెల్లడించారు.



# కనీసం ముగ్గురిని కనాలి

## టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ సందేశం

**వాషింగ్టన్,జూన్ 27:** పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాలరేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాలరేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాలరేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్యసమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల యూఎన్ఎఫ్‌పీఏ విడుదలచేసిన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తిరేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది.

# మహాకూటమి సిఎం అభ్యర్థిగా ఆర్జేడి అధినేత తేజస్వియాదవ్..

## తేల్చిచెప్పిన కాంగ్రెస్ నేత కన్హయ్యకుమార్



**న్యూఢిల్లీ,జూన్ 27:** మహాఘటబంధన్ నుంచి బీహార్‌ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ ఉంటారని అందులో ఎలాంటి అనుమానం లేదని కాంగ్రెస్ నాయకుడు కన్హయ్యకుమార్ ప్రకటించారు. మా కూటమికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసే సంఖ్యాపరమైన సీట్లు లభిస్తాయన్నారు. బిజెపికి ఛాన్స్ రాగానే ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌ను మార్చి తమ పార్టీ నేతను సీఎం కుర్చీలో కూర్చోబెడుతుందని అన్నారు. ముందు ప్రాంతీయ పార్టీ మద్దతు తీసుకుంటుందని, రానురాను ఆ పార్టీని తరిమేస్తుందని, ఇక రానున్న కాలంలో నితీష్‌కు, ఆయన పార్టీకి అదే గతిపడుతుందని హెచ్చరించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు అనివార్యమని, ప్రజలు మార్పు కోరుతున్నారని, ఖచ్చితంగా ఈ సారి మహాకూటమి గెలుస్తుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్ అస్త్రంగా వాడినా ప్రజలు స్వాగతించరని, సింధూర్ ఒక దేశ భద్రతకు సంబంధించిన అంశమని, ఎన్ని కల్లో రాజకీయం చేయకూడదన్నారు. సీనియర్లనునిర్లక్ష్యంచేస్తున్నారన్న విమర్శలపై కన్హయ్య కుమార్ స్పందిస్తూ ఒక కారునే తీసు కోండి క్లచ్ తోపాటు బ్రేక్, వెనుక అద్దం కూడా ముఖ్యమని అదిచోదక శక్తిఉన్నవాడే నాయ కుడవుతాడని అన్నారు. వికాస్‌సీల్ ఇన్‌సాన్‌పార్టీ మహాకూటమిలో భాగస్వామి అని ప్రతి ఒక్కరు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. కూటమిలోని అన్ని పార్టీలో అసెంబ్లీలోని 243 సీట్లకు కూడా పోటీ చేయవచ్చని కాంగ్రెస్ పార్టీకూడా పోటీ చేస్తుందన్నారు. ఆర్జేడి, కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, సహాని పార్టీ కూడా ఎన్నికల్లో పోటీచేస్తుందని స్పష్టంచేసారు. ఈపార్టీలన్నీ సమిష్టిగా 243 స్థానాల్లో ఉంటాయన్నారు. ఎవరికి భారీస్థాయి మెజార్టీ వస్తుందో రాష్ట్ర బాధ్యతలు వారికే వెళతాయని కుమార్ అన్నారు. ఆర్జేడి ఎక్కువస్థానాల్లో పోటీచేస్తుందని, ఎక్కువ సీట్లు గెలుస్తుందని, అందువల్ల సీఎం పదవి అడిగే హక్కు వారికి ఉంటుందని అందులో ఎలాంటి సందేహంలేదన్నారు. ఎటొచ్చీ ఎన్డీయేలోనే సందేహం వస్తోందని సీఎం అభ్యర్థిగా నితీష్ ఉంటారా లేక బిజెపి నాయకుడెవరైనా ఉంటారా అన్నది ఎన్డీయే తేల్చిచెప్పలేకపోతోందని విమర్శించారు. ప్రశాంత్‌కిశోర్ జనసురాజ్‌పార్టీపై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ పోటీచేసే హక్కు ఉంటుందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు రానున్న అక్టోబరులో జరిగే అవకాశం ఉన్నందున బీహార్‌ప్రజలు ఈసారి మార్పును కోరుతున్నారన్నారు.

# విమానప్రమాద బాధితుల కోసం రూ.500 కోట్లతో ప్రత్యేక ట్రస్టు

## టాటాసన్స్ బోర్డు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,జూన్ 27:** ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులను ఆదుకునేందుకు టాటా గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏకంగా రూ. 500 కోట్లతో ఒక ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేయాలని టాటా సన్స్ బోర్డు నిర్ణయించింది. అంతేగాక ఈ తీవ్రమైన సంక్షోభ సమయంలో ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాలను టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ స్వయంగా పర్యవేక్షించనున్నారు. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం పేర్కొంది. ఈ ట్రస్ట్ ఏర్పాటుకు రూ. 500 కోట్లు కేటాయించాలని బోర్డును అనుమతి కోరారు. ఈ నిధులతో 271 బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించనున్నారు. దీంతో పాటు క్షతగాత్రుల వైద్య ఖర్చులు, ప్రమాదం జరిగిన సమీపంలో దెబ్బతిన్న మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, విమాన శకలాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చడం వంటి పనులను ఈ ట్రస్ట్ చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాల కోసం వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ఈ ట్రస్ట్‌ను అధికారికంగా రిజిస్టర్ చేసి, దేశ, విదేశాల్లోని బాధితుల కుటుంబాలకు నేరుగా సహాయం అందించే ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) పీబీ బాలాజీ నేతృత్వం వహిస్తారు.

ఈ విమాన దుర్ఘటనను టాటా యాజ మాన్యం అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. సంస్థకు ఇది పెనుసవాలుగా మారడంతో ఛైర్మన్ చంద్రశేఖరన్ స్వయంగా రంగంలోకి దిగారు. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రత, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటి కీలక అంశాలను ఆయన నేరుగా పర్యవేక్షిస్తారు. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా బాధ్యతలు తీసుకోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటా స్టీల్‌లో జరిగిన అగ్నిప్రమాదం సమ యంలో జేఆర్‌డీ టాటా, 26/11 తాజ్ హోట ల్‌పై ఉగ్రదాడి జరిగినప్పుడు రతన్ టాటా స్వయంగా వ్యవహారాలను పర్యవేక్షించారు. ఆ దాడి తర్వాత కూడా బాధితుల కోసం టాటా గ్రూప్ ఒక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలం పాటు అండగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో చంద్రశేఖరన్ ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమయ్యారు.

# సిఎం కాన్వాయ్ కార్లలో డీజిల్‌కు బదులు నీళ్లు!



**భోపాల్, జూన్ 27:** రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్వాయ్‌లోని 19 కార్లు ఉన్నట్లుండి ఒకేసారి ఆగిపోయాయి. దీంతో గందరగోళం తలెత్తింది. అనుమానం వచ్చిన సిబ్బంది ఆ వాహనాల డీజిల్ ట్యాంక్‌లను తెరిచి చూడగా అందులో నీళ్లు ఉండటంతో వారంతా షాక్ అయ్యారు. డీజిల్‌లో నీళ్లు కలిపి ఏకంగా సిఎం కాన్వాయ్‌నే బురిడీ కొట్టించిన ఘటన మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. రాట్లాంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ గురువారం రాత్రి రోడ్డు మార్గంలో బయల్దేరారు. మార్గమధ్యంలో దోసిగావ్ అనే ప్రాంతంలో ఉన్న శక్తి ఫ్యూయెల్ పెట్రోల్ పంప్ వద్ద సిఎం కాన్వాయ్‌లోని వాహనాలన్నింటికి సిబ్బంది డీజిల్ కొట్టించారు. ఆ తర్వాత కొద్ది దూరం ప్రయాణించగానే వాహనాలన్నీ ఒక్కొక్కటిగా ఆగిపోయాయి. ముందుకు కదలకుండా మొరాయించడంతో ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో సిబ్బంది తోసుకుంటూ వాటిని రోడ్డుపక్కకు తీసుకెళ్లారు. సిఎం కాన్వాయ్ ఆగిందన్న సమాచారం రాగానే స్థానిక యంత్రాంగం హుటాహుటిన అక్కడికి చేరుకుంది. వాహనాలు ఎందుకు బ్రేక్‌డౌన్ అయ్యాయని తెలుసుకునేందుకు వారంతా తీవ్రంగా శ్రమించారు. చివరకు డీజిల్ ట్యాంక్ తెరిచి చూడగా అందులో నీళ్లు కనిపించాయి. వాహనాల్లో నింపిన డీజిల్‌ను బయటకు తీయగా సగానికి సగం అందులో నీరు కలిపినట్లుగా ఉంది. డీజిల్‌ను కల్తీ చేసినట్లు గుర్తించిన అధికారులు వెంటనే ఆ పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. ఆ బంక్‌లో డీజిల్ కొట్టించుకున్న ఇతర వాహనదారులు కూడా ఇదే విధమైన ఫిర్యాదులు చేయడంతో వెంటనే సంబంధిత అధికారులు రంగంలోకి దిగారు. పెట్రోల్ పంప్‌ను తనిఖీ చేసి కల్తీని నిర్ధారించారు. ఆ బంక్‌ను సీజ్‌చేసి ఘటనపై దర్యాప్తు చేపట్టారు. సిఎం ప్రయాణం కోసం ఇండోర్ నుంచి మరో వాహనశ్రేణిని తెప్పించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# జగన్నాథ రథయాత్రలో భక్తులపైకి గజరాజులు..

## గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘటన!

**గాంధీనగర్, జూన్27:** దేశవ్యాప్తంగా జగన్నాథుడి ఆలయాల్లో రథయాత్రకు సంబంధించిన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఓఆలయంలో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తుండగా అపశ్రుతి చోటుచేసుకుంది. రథయాత్రలో ఊరేగింపుగా వచ్చిన మూడు ఏనుగులు ఒక్కసారిగా అదుపుతప్పి భక్తుల పైకి దూసుకురావడంతో తోపులాట జరిగింది. ఏనుగులు తమ పైకి రావడంతో తీవ్ర భయాందోళనకు గురైన భక్తులు వాటి నుంచి తప్పించుకోవడానికి పరుగులు తీయడంతో ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అయితే కొంతసే పటికి పరిస్థితిని అదుపుచేయడంతో రథయాత్రను తిరిగి కొనసాగించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటల సమయంలో జగన్నాథ రథయాత్ర ఊరేగింపు అహ్మదాబాద్‌లోని ఖాదియా ప్రాంతం గుండా వెళుతుండగా ఒక్కసారిగా ఏనుగులు అదుపు తప్పాయన్నారు. ఈ వేడుకల్లో ఎటువంటి అసాధారణ ఘటనలు జరగకుండా ఉండేందుకు నగరం అంతా దాదా పు 23,800 మంది భద్రతా సిబ్బందిని మోహా రించినట్లు అధికారులు పేర్కొన్నారు. 16 కిలో మీటర్ల మేర జరిగే రథయాత్రను వీక్షించేందుకు సుమారు 15లక్షల మందిభక్తులు పాల్గొనే అవ కాశం ఉన్నట్లు తెలిపారు.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు



**న్యూఢిల్లీ,జూన్ 27:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ రోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. ఎయిర్ ఇండియా విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన ఓ బెదిరింపుతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై విస్తృత తనిఖీలు చేపట్టగా, అది బూటకపు బెదిరింపని తేలడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఢిల్లీ విమానాశ్రయంలోని టెర్మినల్ 3 వద్ద ఉన్న ఎయిర్ ఇండియా విమానంలోని క్యాబిన్‌లో సిబ్బందికి ఓ టిష్యూ పేపర్ లభించింది. దానిపై ఎయిర్ ఇండియా 2948 లో బాంబు ఉందని రాసి ఉండటాన్ని గమనించిన సిబ్బంది, వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ బెదిరింపు సందేశంతో విమానాశ్రయ భద్రతా అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీతో పాటు విమానంలోని ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంటల తరబడి సాగిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో ఇది ఎవరో ఆకతాయిలు చేసిన పనిగా అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, టిష్యూ పేపర్‌పై సందేశం రాసిందెవరనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు.

## ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పివిదే : సిఎం రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27: మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారత రత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు.ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి. నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు.నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారన్నారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల

## దివ్యాంగులను సాంస్కృతికోత్సవాల్లో భాగస్వామ్యం చేస్తాం

### రాష్ట్ర సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల


హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 27, ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగే సాంస్కృతికోత్సవాల్లో దివ్యాంగులను భాగస్వామ్యం చేస్తామని తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల అన్నారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ, హెలెన్ కెల్లర్ విద్యాసంస్థల సంయుక్తంగా హెలెన్ కెల్లర్ 145వ జయంతి సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యం తో ఘనంగా జరిగాయి. చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 30 మంది విద్యార్థులకు రామిజాబీ మెమోరియల్ అవార్డులు ప్రదానం చేసిన అనంతరం గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా దివ్యాంగులకు అవసరమైన సహాయం చేస్తామని అన్నారు. ఎన్‌పిఆర్‌డి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దివ్యాంగుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. యుద్ధాల వలన దివ్యాంగులు పెరిగిపోతున్నారని అన్నారు.

## రాష్ట్రంలో యువతకు డ్రగ్స్ అలవాటు చేసింది కెటిఆరే

### పిసిసి జనరల్ సెక్రటరీ గజ్జెల కాంతం ఆరోపణ

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: తెలంగాణలో యువతకు డ్రగ్స్ అలవాటు చేసింది కెటిఆరే అని పిసిసి జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం ఆరోపించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ సృష్టి కర్తే కెటిఆర్ అని ఆయన సిద్ధాంతీకరించారు. తెలంగాణలో కెటిఆర్ డ్రగ్స్ కాంట్రాక్ట్ సరఫరా పద్ధతిలో తెలంగాణకు పది వేల కోట్ల డ్రగ్స్ సరఫరా చేశారని విమర్శించారు. వెయ్యి మందిని పెట్టుకొని అన్ని మండలాలకు, గ్రామాలకు డ్రగ్స్ సరఫరా చేసిందని తెలిపారు. గ్రామాలలోని ఎస్సిల, ఎస్టీల కుటుంబాలను సర్వనాశనం చేసిన వ్యక్తి కెటిఆర్ అని ఆరోపించారు. యువత చాలామంది చనిపోయారని, కాలేజ్ యువతకు డ్రగ్స్, గంజాయ్ మత్తులో ఉంటున్నారని అన్నారు.

కరీంనగర్ ,ఆదిలాబాద్,నిజామాబాద్, రంగారెడ్డి జిల్లా కేంద్రాలలో 5వేల మందికి డ్రగ్స్ అలవాటు చేసి విచ్చల విడిగా దోపిడీ చేసింది అని అన్నారు. ఒక వైపు గంజాయి అలవాటు చేసి ఇంకో వైపు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెట్టింది అని ఆవేదన చెందారు. కెటిఆర్‌కు అలవాటు ఉంది కొత్తగా సినిమా ఇండస్ట్రీకి వచ్చిన హీరో, హీరో యిన్లకు డ్రగ్స్ అలవాటు చేసి వినకపోతే కేసులు పెట్టిందని ఆరోపించారు. ఇతర దేశాల నుండి తెలంగాణ రాష్ట్రానికి డ్రగ్స్ ను తీసుకొచ్చిందే కెటిఆర్ అని అన్నారు. 2014 వరకు ఉమ్మడి రాష్ట్రంలో డ్రగ్స్ లేదు,అది ఏంటో ఎవరికీ తెలియదు అని ఆయన అన్నారు. 2014 తర్వాత కేసీఆర్ ముఖ్య మంత్రి, కెటిఆర్ మంత్రి అయ్యాక డ్రగ్స్‌ను అలవాటు చేసింది. కేసీఆర్‌కు తెలిసి కెటిఆర్‌కు డైరెక్షన్ ఇచ్చింది. దేశంలో డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కెటిఆర్ మార్చింది. గంజాయ్, ఇసుక, దేన్నీ కెటిఆర్ వదిలిపెట్టలేదని ఆరోపించారు.



సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు

## హెడ్‌మాస్టర్లను సొంత జిల్లాలకు బదిలీ చేశాకే పోస్టులను భర్తీ చేయాలి

హైదరాబాద్ (ప్రభాత), జూన్ 27, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను బదిలీలు చేపట్టిన తరువాతే ఖాళీగా ఉన్న 750 గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులలో స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని తెలంగాణ గజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసింది. 2018 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టు మల్టిజోన్ స్థాయిలో ఏర్పడడం జరిగిందన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాజ గంగా రెడ్డి, ఎస్.గిరధర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ 2023-24లో స్కూల్ అసిస్టెంట్లకు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు వచ్చిన వుడు కొన్ని వందలమంది ప్రధానోపాధ్యాయులకు వారివారి సొంత జిల్లాలకు వెళ్లే అవకాశం లేకపోవడం వల్ల మల్టిజోన్ పరిధిలోని ఇతర జిల్లాల్లో పదవులు పొందడం జరిగిందన్నారు. సీనియర్ ప్రధానోపాధ్యాయులైన వారికి సొంత జిల్లాలో పనిచేసే అవకాశం కల్పించాలని, దీని వల్ల ఎలాంటి ఆర్థిక భారం ఉండదని వారు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు దామోదర్‌రెడ్డి, కృష్ణారావు, ప్రసూన, శైలజ, ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారు?

### నన్ను వదిలేసి అందరిని పిలుస్తున్నారు

### అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరమ్మ క్యాంటీన్ పేరు మార్చడం దౌర్భాగ్యం: బిజెపి ఎంపి రఘునందన్‌రావు



హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ 18 నెలల పాలన తర్వాత తనను తాను సమీక్షించుకొని ప్రజలకు అందుబాటులో ఉండేటువంటి పనులు, ప్రజలకు ప్రామిస్ చేసినటువంటి ఎన్నికల హామీల గురించి మాట్లా డేందుకు ధైర్యం లేక ప్రజల అటెన్షన్‌ని డైవర్ట్ చేసేందుకు రోజుకో కొత్త పేరు, కొత్త కథతోటి వస్తుందని బిజెపి ఎంపి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎమర్జెన్సీ వచ్చి 50 సంవత్స రాలు పూర్తయిం దని చెప్పి జూన్ 25వ తారీఖుకి ఈ దేశమంతా ఎమర్జెన్సీని గుర్తు చేసు కొని, భారత రాజ్యాం గాన్ని కాలరాసినటువంటి చీకటి రోజులని గుర్తు చేసుకొని భవిష్యత్ తరాలకి తెలియజేసే కార్యక్రమాలు నడుస్తుంటే కాంగ్రెస్ పార్టీ ఇంగిత జ్ఞానం పక్కన పెట్టి ఐదు రూపాయలకు అన్నం పెట్టే అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఈ దేశంలో ఎమర్జెన్సీ తీసుకొచ్చిన ఇందిరమ్మ క్యాంటీన్ పేరుగా మార్చడం కాంగ్రెస్ పార్టీ దౌర్భాగ్యాన్ని, దిగజారుడుతనాన్ని తెలుపుతుందన్నారు. 18 నెలలుగా సాగుతున్న ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ వేసి, దానిపై విచారణ నడిపిస్తున్నామంటున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మొదలైంది దుబ్బాకలో ఉపఎన్నిక సమయంలో అప్పుడు పోలీసులు మా ఫోన్లు వింటున్నారని నేను అప్పటి డిజిపికి ఫిర్యాదు చేశాను, కానీ స్పందన లేదు. ఎన్నికల సమయంలో, గెలిచిన తర్వాత కూడా ఇచ్చాను. కానీ ఆ ఉత్తరాలు సిట్‌కి చేరలేవు. అప్పుడు ఉన్న డిజి, చీఫ్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీలను పిలిచారు. ప్రభాకర్ రావును పట్టుకొచ్చినట్టు చెప్పి మిగతా వారిని పట్టుకుంటామని చెబుతున్నారు తప్పితే విచారణ పూర్తి చేసింది లేదన్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ బాధితుని నేను. కానీ నన్ను వదిలేసి, పిసిసి ప్రెసిడెంట్‌ను పిలుస్తున్నారంటూ మండిపడ్డారు. మీరు చేయాలనుకుంటున్నది కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అనే పంచాయితీ చేయడ మేనా? అని ప్రశ్నించారు.ఇంకెప్పుడు నిందితులను అరెస్ట్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. 100 శాతం అప్పటి చీఫ్ సెక్రటరీ చెప్పినట్లుగా ఆ 615 మందిని విచారించాలని డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 29వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా నిజామాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. పసుపు రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు కలగడం కోసం, వారు పండిస్తున్నటువంటి పంటకు ధర రెట్టింపు అవ్వడం కోసం, అలాగే పసుపు ప్రాసెసింగ్ యూనిట్స్ ద్వారా అనేక రకాల బైప్రొడక్ట్స్ తయారు చేసి అంతర్జాతీయంగా కూడా మార్కెటింగ్ చేసుకునే విధంగా రైతులకు మేలు చేసే విధంగా నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డును ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో 2014 నుండి 2025 వరకు కేంద్రంలో ఉన్న ఎన్‌డిఏ ప్రభుత్వం దాదాపు లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ వ్యవసాయ రంగానికి ఖర్చు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 14 పంటలపై క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ మూడే పంటలకు మాత్రమే బోనస్ ప్రకటించి, వాటిలో సగం మంది రైతులకే ఇచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సంవత్సరానికి ఒక్క ఎకరానికి రూ. 18000 సబ్సిడీ మీద ఎరువులు ఇస్తుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులపై అదనపు భారం మోపుతూ ఒక్కొక్క బస్తాకు రూ.25 రవాణా ఛార్జీ కట్టాలంటుందన్నారు. పంట నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## డాక్టర్ భూమ్‌రెడ్డికి పద్మశ్రీ ఇవ్వాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో శుక్రవారం ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత పర్యటించి, పలువురిని పరామర్శించారు. జాగృతి నాయకుడు జాడి శ్రీనివాస్ నివాసానికి వెళ్లారు. అనంతరం ఇటీవలే మరణించిన డాక్టర్ భూమ్‌రెడ్డి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన గండ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. బిసి సంఘాల్లో చాలా చురుకుగా సంపత్ పాల్గొన్నారని, వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. అదేవిధంగా ఇటీవలే మరణించిన డాక్టర్ భూమ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలంగాణలోనే మొట్టమొదటి జనరల్‌సర్జన్, కరీంనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ భూంరెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశ తొలిప్రధాని నెహ్రూకు ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స చేసిన డాక్టర్ భూమ్‌రెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశాలు వచ్చినా వదులుకొని కరీంనగర్‌లో వైద్యసేవలు అందించారని గుర్తు చేశారు. కవిత వెంట జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతిరావు, పొన్నం అనిల్ గౌడ్, బిసి సంఘం నాయకులు వారాల శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఆర్అండ్‌బి 64 డిప్యూటీ ఇఇలకు ఇన్‌చార్జీ ఇఇగా బాధ్యతలు

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలశాఖలో ఖాళీగా ఉన్న 64 కార్యనిర్వాహక ఇంజినీరు పోస్టులను ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లను ఇంచార్జీలుగా నియమిస్తూ ఆర్అండ్‌బి పూర్తి అదనపు బాధ్యతలు కలిగిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.తెలంగాణలో 7947 కిమీ నివిడి కలిగిన రోడ్లను హైబ్రీడ్ అన్యుటీ మోడల్‌లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సన్నాహాలుచేస్తున్నది దీనితో ఇఇ క్యాడర్ అధికారుల కొరత ఆర్ అండ్ బిలో ఇబ్బందికరంగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు నియామకం చేయకపోవడం, రోడ్లను నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణలో రోడ్లు గుంతలమయం అయింది. గతపాలకులు అప్పులు చేయడంతో వాటి కిస్తీలు కట్టడం కు నిధులు పరిమితం కావడంతో ప్రైవేట్ పబ్లిక్ పార్టిసిపేషన్‌తో రోడ్లు వేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. అందులో భాగంగా ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రోడ్లను మరమ్మతు చేయడానికి గుర్తించారు.

పంచాయతీరాజ్‌కు చెందిన 5190 కిమి రోడ్లు కూడా హామ్ పద్ధతిలో బాగు చేయబో తున్నారు. తొలుత 17వేల కి.మీ రోడ్లు బాగుచేయబోతున్నారు. వీటికి రూ.28వేల కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు.హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్లకు సంబంధించి 40శాతం నిధులు ప్రభుత్వం సమకూర్చుతుంది.మిగితా కాంట్రాక్టు సంస్థ60శాతం రుణాల ద్వారా సమకూర్చుతుంది. ఈ రోడ్లపై ప్రయాణించే వాహనాలకు ఏలాంటి టోల్ వసూలు చేయమని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో హరీష్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానం ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పడంతో గ్రామీణ, జిల్లా మండల రహదారుల్లో ప్రయాణించేవారు ఆనందం వ్యక్తంచేశారు.

## అటవీశాఖ అధికారుల బాధ్యత మరింత పెరిగింది

### ఎఫ్ఆర్‌ఒల పాసింగ్ పెరేడ్‌లో అటవీశాఖ ముఖ్యకార్యదర్శి సువర్ణ

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: అటవీ అధికారులు, ఉద్యోగుల బాధ్యత మరింత పెరిగిందని, విధి నిర్వాహణలో నిబద్ధతతో వ్యవహ రించాలని అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి సువర్ణ అన్నారు. శుక్రవారం దూలపల్లిలోని ఫారెస్టు అకాడమిలో జరిగిన అటవీశాఖ క్షేత్రాధికారులుగా (ఎఫ్ఆర్‌వో) ఎంపికై, 18 నెలలు శిక్షణను ముగించుకున్న మహారాష్ట్రకు చెందిన 32మంది ఎఫ్ఆర్‌వో అధికారుల పాసింగ్‌అవుట్ పెరేడ్ ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో ఆమె మాట్లాడుతూ..పర్యావరణ మార్పులు,అడవులపై ఒత్తిడి కారణంగా ఫారెస్టు అధికారులపై ఒత్తిడి పెరిగిందని, ఇటువంటి సమయం లోనే అధికారులు మరింత సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ డా. ఎస్ జె ఆశా (ఐఎఫ్ ఎస్), కోర్స్ డైరెక్టర్ ప్రవీణ (ఐఎఫ్ఎస్) ఇతర అకాడమీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ అటవీ శాఖలో శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సమస్యలను సమర్ధ వంతంగా 32మంది అధికారులతో కూడిన 10వ బ్యాచ్ అటవీ క్షేత్రస్థాయి అధికారుల 18 నెలల శిక్షణా కార్యక్రమం 2023 డిసెంబర్ 28న ప్రారంభమై శుక్రవారంతో ముగిసింది. అడవుల్లో విధులు, ఎదురయ్యే సవాళ్లు, రక్షణ, సంబంధిత అంశాలపై ఈ శిక్షణ ఉంటుంది. దీనిలో భాగంగా వెపన్ ట్రైనింగ్, సర్వే ట్రైనింగ్‌లపై ప్రత్యేక శిక్షణ ఫారెస్ట్ అకాడెమీలో ఇచ్చారు. శిక్షణ ముగింపులో జరిగిన పరీక్షలలో శుభం దశరథ్ ఇంగాలే, ప్రాచీ అనిల్ ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు, క్రీడల్లోనూ ప్రతిభ చూపి ఓవరాల్ ఆల్ రౌండర్‌గా మనీషా క్రాంతిలాల్ నిలిచారు.

## రాష్ట్రవ్యాప్తంగా మినీగోదాముల నిర్మాణం

### నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు

### ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికారులు

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: ప్రభుత్వం మహిళా సంఘాలు, రైతుల కోసం అదిరిపోయే శుభవార్త చెప్పింది! పంట చేతికి వచ్చినా సరైన ధర కోసం ఎదురు చూసే అన్నదాతల కోసం రాష్ట్రవ్యాప్తంగా మినీ గోదాములు నిర్మించనుంది. ఒక్కో గోదాము నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయిస్తూ, నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించనుంది. తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్.. రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కోసం కీలక చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా మహిళలు, అన్నదాతల అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసకుంటుంది. ఇప్పటికే మహిళా సంఘాల కోసంరూ. 10 లక్షల బీమా, వారి చేత పెట్రోల్ బంకులుతెరిపించడం వంటి నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వర్ ఇప్పుడు వారికి మరో శుభవార్త చెప్పెందుకు సిద్దమైంది.మహిళా సంఘాలకు, అన్నదాతలకు ప్రయోజనం కలిగించే నిర్ణయం తీసుకుంది.దీనిలో భాగంగా మహిళాసంఘాలకు రూ.15 లక్షల లబ్ధి కలిగించేందుకు ముందుకు వచ్చింది.పంట చేతికొచ్చిన తర్వాత. మంచి ధరవచ్చే వరకుఆగి అమ్ముకుందామనుకునే అన్నదాతలకు గోదాముల కొరత తీవ్ర సమస్యగా మారింది.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంకీలక నిర్ణయం తీసుకుంది.రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మినీ గోదాములు నిర్మించడానికి చర్యలు ప్రారంభించింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ఆధ్వర్యంలో వీటి నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తోంది.దీనిలో భాగంగా ఒక్కో గోదాము నిర్మాణానికి రూ.15 లక్షలు కేటాయించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది. అంతేకాకుండా గోదాముల నిర్వహణ బాధ్యతలను మహిళా రైతు సంఘాలు, మండల సమాఖ్యలకు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులు వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు మండలాల్లో గోడౌన్ల నిర్మాణం కోసం అనువైన ప్రాంతాల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఇప్పటికే కొన్ని మండలాల్లో భూములు గుర్తించినట్లు అధికారులు తెలిపారు.ఒక్కో గోదాములో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం నిల్వచేయవచ్చు అనే దానిపై నాబ్ కిసాన్ సంస్థ.. అంచనాలు రెడీ చేస్తుంది. త్వర లోనే రాష్ట్రవ్యాప్తంగా గోదాముల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతుండటంతో అధికారులు దీనిపై చర్యలు వేగవంతం చేశారు.ఈ గోదాములు అందుబాటులోకి వస్తే.. రైతులు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడమే కాక..వారి ఆశించిన ధరలు వచ్చినప్పుడు పంటలను అమ్ముకోవచ్చు. ఈ గోదాముల నిర్మాణం, నిర్వహణను సెర్ప్ పర్యవేక్షించనున్నది. అలానే వీటి నిర్వహణపై మహిళా సంఘాలకు, సమాఖ్యలకు శిక్షణ అందించనుంది. మినీగోదాముల నిర్మాణానికి స్థలాలు గుర్తించిన మండలాల్లో త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు గోదాముల నిర్వహణ, బాధ్యతలు అప్పగించడం రాష్ట్ర చరిత్రలో ఇది ప్రథమం. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో మినీ గోదాముల నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటిల్లో అత్యధికంగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై రైతులు, మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం

### మాజీ ఎంపి హనుమంతరావు

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: లోకల్ బాడీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేస్తామని మాజీ ఎంపి హనుమంతరావు ప్రకటించారు.శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ ఇందిరా గాంధీ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజలు తీర్పు ఇచ్చాక బీజేపీ నాయకులు ఎమర్జెన్సీ అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఎమర్జెన్సీ డ్రామాలు బంద్ చేయాలని బిజెపిని హెచ్చరించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని హైకోర్టులో కేసు ఉన్నందున ఎన్నికలు ఆపామన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సిఎం రేవంత్‌రెడ్డి చేసిన కులగణన దేశంలో తెలంగాణ దిక్సూచిగా నిలిపారు.

పూర్వం భార్యలు.. భర్తలను కాపాడండని దేవుళ్లను వేడుకునే వారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. కానీ ఇప్పుడు భార్యలే భర్తలను చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నంబర్‌వన్ సిటీ కావాలంటే ఇలాంటి చెడు సంప్రదాయం దూరం చేయాలని ఆయన అన్నారు. భార్యాభర్తలు కలిసి జీవించాలని, భార్యలు భర్తపై ప్రేమ చూపించాలని, అలాగే పిల్లలు తల్లిదండ్రులపై ప్రేమ చూపించాలని అప్పుడే ఫ్యామిలీ బాగుంటుందని చెప్పారు. లవ్ ఎఫైర్స్ పక్కన పెట్టాలి.. ప్రేమ ఉంటే పెళ్లి చేసుకోండి కానీ, తల్లిదండ్రులను చంపకండి, భర్తలను చంపకండి.. అని విహెచ్ ఉద్బోధించారు. హైటెక్ సిటీలో ఏదైతే జరుగుతుందో దానిపై నేను మంత్రి శ్రీధర్‌బాబుకు లేఖ రాస్తానని విహెచ్ స్పష్టం చేశారు.

## ఎంబిసి యువతకు నైపుణ్య శిక్షణ

### నేటి నుంచి జూలై 12 వరకు దరఖాస్తులు స్వీకరణ

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన తరగతులకు చెందిన యువతకు నైపుణ్య శిక్షణను ఇవ్వనున్నారు. తెలంగాణ ఎంబిసి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్వర్యంలో ఈ నైపుణ్యాల శిక్షణను ఇవ్వ నున్నట్టు ఎంబిసిడి కార్పొరేషన్ సిఇఒ కె అలోక్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీసీ నిరుద్యోగ యువతీయువకులకు వివిధ నైపుణ్యాలను పెంపొందించడానికి హైదరాబాద్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ నాలుగు రోజులపాటు ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ట్రావెలింగ్ అలవెన్స్‌తోపాటు భోజన, వసతి సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.

నిరుద్యోగులు 21 నుండి 30 సంవత్సరాల వారు అర్హులని పేర్కొన్నారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని.. ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అది కూడా ఎంబిసిలోని 36 కులాలకు చెందిన వారే అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థి ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించారు. గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షల వరకు, పట్టణ ప్రాం తంలో రూ.2 లక్షల వరకు వార్షికాదాయం కలిగి ఉండాలని సూచించారు. దరఖాస్తులను నేటి(జూన్ 28) నుంచి జూలై 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని.. అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను జతపరిచి వారివారి జిల్లాలోని జిల్లా బిసి అభివృద్ధి అధికారికి జూలై 14 సాయంత్రం 5 గంటల్లోగా సమర్పించాలని సూచించారు.



నాంపల్లిలోని టిజిపిఎస్సీ కార్యాలయం వద్ద పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న గ్రూప్-2 అభ్యర్థులు

## పోస్టింగ్‌ల జాబితా ప్రకటించాలి

### గ్రూప్-2 అభ్యర్థుల డిమాండ్

హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త: మెడికల్ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేసి, పోస్టింగ్స్ లిస్ట్ ప్రకటించాలని గ్రూప్ 2కి సెలెక్ట్ అయిన అభ్యర్థులు టిజిపిఎస్సీ, గాంధీభవన్‌లో వినతిపత్రాలు సమర్పించారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చి, 2024లో పరీక్ష నిర్వహించి, 2025 మార్చిలో ఫలితాలు ప్రకటించారని, అయితే ఇంత వరకు మెడికల్ వెరిఫికేషన్ పూరినతచేసి పోస్టింగ్ జాబిత ప్రకటించలేదని ఈ సందర్భంగా అభ్యర్థులు పేర్కొన్నారు. నోటిఫికేషన్ నాటి నుండి మూడు సంవత్సరాలు గడుస్తున్నా గ్రూప్ 2 ప్రక్రియ పూర్తి కాలేదదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నందున వీలైనంత త్వరగా తదుపరి ప్రక్రియ పూర్తి చేసి అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాలని అభ్యర్థులు ప్రభుత్వానికి, టిజిపిఎస్సీకి విజ్ఞప్తి చేశారు.

## బాలుడిని బలిగొన్న టిప్పర్

### తల్లి ఎదుటే మృత్యు ఒడిలోకి..

హైదరాబాద్ (దుండిగల్), జూన్ 27, ప్రభాతవార్త: పద అమ్మ.. ఆలస్యం అవుతుందంటూ ఆ బాబు తల్లి స్కూటీపై పాఠశాలకు బయలుదేరాడు. ఇంకా సేపట్లో పాఠశాలలోకి చేరుతారనేలోగా మృత్యువు టిప్పర్ రూపంలో దూసుకు వచ్చింది. నిర్లక్ష్యంతోపాటు అతివేగంగా దూసుకువచ్చిన టిప్పర్ వెనుక నుండి వీరు ప్రయాణిస్తున్న స్కూటీని ఢీకొట్టింది. దీంతో అప్పటి వరకు తల్లిని పట్టుకొని ఉన్న ఆ బాలుడు ఎగిరి టిప్పర్ టైర్ల కిందపడి నలిగిపోయాడు. చూస్తుండగానే తల్లి ఎదుటే మృత్యు ఒడిలోకి చేరాడు. ఈ హృదయ విదారకమైన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన రాజు దంపతులు దుండిగల్ పురపాలిక పరిధి మల్లంపేటలోని ఆకాష్ లేఅవుట్‌లో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు అభిమన్యు (6) స్థానికంగా ఉన్న గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఒకటో తరగతి చదువుతున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు తల్లి ద్విచక్రవాహనంపై కొడుకు అభిమన్యుని తీసుకొని పాఠశాలకు బయలుదేరారు. ఒఆర్ఆర్ సమీపంలోని పల్లవి పాఠ శాల సమీపంలోకి చేరుకోగానే వెనుక నుండి దూసుకువచ్చిన టిప్పర్ వీరి స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తల్లి వెనకాల కూర్చున్న బాలుడు ఎగిరి టిప్పర్ వెనక చక్రాల కిందపడి నలిగిపోయాడు. తల్లికి గాయాల య్యాయి. ఈ హఠాత్పరిణామం నుండి తల్లి తేరుకునేలోపే బాలుడు మృత్యు ఒడిలోకి చేరిపోయాడు.



అభిమన్యు(ఫైల్)



# బిసి బిల్లుల ఆమోదానికి చొరవ తీసుకోండి

**కేంద్రమంత్రి రాందాస్ అథవాలేకు కల్వకుంట్ల కవిత వినతి**

**కవిత ఆహ్వానం మేరకు ఆమె ఇంటికి వెళ్లిన కేంద్ర మంత్రి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 27:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి గానూ తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన బిల్లులను త్వరగా ఆమోదించేలా చొరవ తీసుకోవాలని కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలేకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి అథవాలే ను ఎమ్మెల్సీ కవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి చేస్తున్న బీసీ ఉద్యమం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించారు. అదే సమయంలో బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించడానికి చొరవ తీసుకోవాలని వినతి పత్రం అందించారు. తరతరాలుగా సమాజ నిర్మాణంలో నాగరిక వికాసంలో బహుజనుల పాత్ర అత్యంత కీలకమైనదని, అదే సమయంలో స్థానిక సంస్థల్లో ఆ వర్గాల ప్రాతినిధ్యం వారి జనాభా ప్రాతిపదికన లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. సమాన అవకాశాల కోసం ఓబీసీలు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తున్నారని, అందులో తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ న్యాయమైనదని తెలంగాణ జాగృతి భావిస్తోందని, ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామికంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని వివరించారు. దాంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ, శాసన మండలిలో రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదించింది రాష్ట్రపతి ఆమోదానికి పంపించిందని గుర్తు చేశారు.అయితే,రాష్ట్రపతి ఆమోదానికి బిల్లులు పంపించి చాలా కాలం గడుస్తున్నప్పటికీ ఇంకా ఆమోదముద్ర పడని విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్సీ కవిత... తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపడానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, రూప్ సింగ్, మరిపల్లి మాధవి, మహేందర్ ముదిరాజ్, మనోజ్ గౌడ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ బొల్ల శివ శంకర్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ డిమాండ్, ఉత్పత్తికి ప్రణాళికలు

**పదేళ్ల అవసరాలపై దృష్టి సారించండి**

**విద్యుత్ ఒప్పందాలపై రోజువారీ సమీక్షలు**

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో రాబోయే పదేళ్ల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం సాయంత్రం విద్యుత్ ఉన్నతాధికారులు, జెన్కో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023లో మార్చిలో 15497 మెగావాట్లు, ఈ ఏడాది అదే నెలలో 17162 మెగావాట్ల పీక్ డిమాండ్ ఏర్పడిందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని 2029-30 2030-35, 2047 సంవత్సరాలకు ఏర్పడే విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. వీటితోపాటు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవనం, పెరుగుతున్న పరిశ్రమలు, వ్యవసాయ వినియోగం, మారిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా పెరగనున్న విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అంచనాలు రూపొందించాలన్నారు.

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనిరాష్ట్రంలో సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌కు గాను పంపిణీ సంస్థలకు ఏడాదికి రూ.12,500 కోట్లు చెల్లిస్తున్నటున చెప్పారు. అలాగే గృహోపయోగం తదితర వాటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. వీటి విలువ రూ.2 వేల కోట్లని, అది భవిష్యత్తులో రూ.3 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందన్నారు. మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు భవిష్యత్తులో 17 వేల కోట్ల వరకు విద్యుత్ శాఖకు చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీని పెద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. ఇక గిరిజనులకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా 6.70 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురానున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోని రామగుండం, కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్ల స్థానంలో కొత్తవాటి నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలన్నారు. మూసివేసిన కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ స్థానంలో 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని చెప్పారు. జెన్కో ఆధ్వర్యంలో థర్మల్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు.



ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా పనిచేసేందుకు రెడ్కోకు సిబ్బంది కావాలో ఓ నివేదిక సమర్పించాలని తెలిపారు. దావోస్లో, హైదరాబాదులో, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలతో చేసుకున్న విద్యుత్ ఉత్పత్తి ఒప్పందలపై రోజువారి సమీక్ష చేయాలన్నారు. గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాలపై సోలార్ పవర్ ప్యానల్స్ ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు ఆదాయంతో పాటు, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఫ్లోటింగ్ సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్‌కో సీఎం డి కృష్ణ భాస్కర్, జెన్కో సి.ఎం.డి హరీష్, రెడ్కో ఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఆర్బిట్రేషన్‌కు రూ.350 కోట్ల భూకేటాయింపు రద్దు

**3.5 ఎకరాల కేటాయింపుపై జారీచేసిన జిఒలను కొట్టివేసిన హైకోర్టు**

**జనవరిలో వాదనలు ముగియగా, శుక్రవారం తీర్పు వెలువరించిన ధర్మాసనం**

**నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపులు జరిగాయన్న పిటిషనర్లు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 27:** హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు అత్యంత విలువైన ప్రాంతంలో చేసిన భూ కేటాయింపులను తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీఓలను కొట్టివేస్తూ శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో గల సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని ఐఏఎంసీ(ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ మీడియేషన్ సెంటర్)కి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐటీ కారిడార్‌లో ఉన్న ఈ భూమి విలువ సుమారు రూ. 350 కోట్లు ఉంటుందని అంచనా. అయితే, ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు కేటాయించడం చట్టవిరుద్ధమని న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది.న్యాయవాది రఘునాథ్‌రావు వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా, నిబంధనలను అతిక్రమించి ప్రభుత్వం ఈ కేటాయింపులు జరిపిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు, ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ (ఏజీ) వాదనలు వినిపించారు. హైదరాబాద్‌లో ఐఏఎంసీ ఏర్పాటు వల్ల అంతర్జాతీయ వాణిజ్య వివాదాల పరిష్కారం సులభ తరం అవుతుందని తెలిపారు.

న్యాయస్థానాల వెలుపల వివాదాలు పరిష్కారమవ్వాలని కోర్టులే ప్రోత్స హిస్తున్నాయని, దీనివల్ల న్యాయవ్యవస్థపై భారం కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు. ఇరుపక్షాల వాదనలు ఈ ఏడాది జనవరిలోనే ముగియడంతో, ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచింది. తాజాగా శుక్రవారం తుది తీర్పును వెలువరిస్తూ, ఐఏఎంసీకి భూమిని కేటా యించడంతో పాటు, దాని ప్రస్తుత భవన నిర్వ హణ కోసం జారీ చేసిన జీఓలను సైతం పూర్తిగా కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో ఐఏఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం చేసిన భూ కేటాయింపులు రద్దయ్యాయి.

# నేడు 14 ఎక్సైజ్ పోలీ స్ స్టేషన్లు ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ 14 కొత్త ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ల ప్రారంబోత్స వానికి ముస్తాబయ్యాయి.రంగారెడ్డి డివిజన్ సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ పరిధిలోని హయత్,సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ప్రాంతంలో పెద్ద అంబర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్లను ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ మంత్రిజూపల్లి కృషారావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు స్థానిక ఎమ్మె ల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల చేతులమీదుగా ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రుల ప్రజాప్రతినిధులతో పాటు ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ,ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖకమిషనర్ సి.హరి కిరణ్,మెదక్, రంగారెడ్డి,హైదరాబాబాద్ డిప్యూటి కమిషనర్లు, జె.హరి కిషన్, పి.దశరథ్, కేఏబీ శాస్త్రిలతోపాటు ఇతర అధికారులు పాల్గొననున్నారు.

**గంజాయి వీడ్ ఆయిల్ పట్టివేత.. నలుగురిపై కేసు నమోదు**

సిగరెట్లపై గంజాయి అయిల్‌ను రాసుకొని మత్తులోమునిగి తేలేందుకు వినియోగించే గంజాయి వీడ్‌అయిల్‌ను శుక్రవారంహైదరాబాద్ ఎన్‌ఫోర్స్ మెంట్ సిఐ చంద్రశేఖర్ గౌడ్ అధ్వర్యంలో పట్టుకున్నారు.91 గ్రాముల గంజాయి వీడ్ అయిల్‌తోపాటు 2 బైక్‌లను,2సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.గంజాయి ఆయిల్,బైక్‌ల విలువ రూ.3 లక్షలు ఉంటుందని సిఐ తెలిపారు.సిక్‌విలేజ్ క్రాస్‌రోడ్డు సికింద్రాబాద్ సమీపంలో పక్కా సమాచారంతో గంజాయి అయిల్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో కూకట్‌పల్లికి చెందిన రాజు, ముషీరాబాద్‌కు చెందిన ఎండి సోయాబ్‌లను అరెస్టు చేశారు.ఈ కేసులో కళ్యాణ్ బాను,షేక్ ఇమ్రాన్‌లపై కేసు నమోదు చేశామని, పరారీలు ఉన్నట్లు పెర్కొన్నారు.ఈ కేసులో సీఐ చంద్రశేఖర్ గౌడ్‌తోపాటు ఎస్సై శ్రీనివాస్,హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున్‌రెడ్డి, కరణ్, సిబ్బంది ఉన్నారు.నిందితులతోపాటు గంజాయి అయిల్‌ను సికింద్రాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# వచ్చే నెలలోనే ప్రధాని నాలుగు దేశాల పర్యటన

**బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్‌దేశాల సదస్సుకు హాజరు**

**న్యూఢిల్లీ, జూన్ 27:** ప్రధాని నరేంద్రమోడీ బ్రిక్స్‌దేశాల సమావేశాల్లో పాల్గొనడంతోపాటు మొత్తం నాలుగుదేశాల పర్యటనలకు వెళుతున్నారు. వచ్చేనెల రెండవ తేదీనుంచి తొమ్మిదో తేదీవరకూ ఆయన ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లో పర్యటనకు వెళుతున్నారు. ఘనాదేశ పర్యటనతో మోడీ పశ్చిమాఫ్రికా దేశాలపర్యటన ప్రారంభం అవుతుంది. అక్కడ ఘనా అధ్యక్షుడుని కలిసి చర్చలుజరుపుతారు. రక్షణరంగం ఇంధనం, ఆర్థిక రంగాల్లో పరస్పర సహకారం కోసం కృషిచేస్తారు. అదేవిధంగా ఎకోవాస్ అంటే పశ్చిమాసియాదేశాల ఆర్థిక సమూహంతో చర్చలుజరుపుతారు. అక్కడినుంచి మూడు,నాలుగుతేదీల్లో ప్రధాని ట్రినిడాడ్ టొబాగోదేశాల్లో పర్యటిస్తారు. ప్రధాని కమలా పెర్సాద్ బిస్సెసార్‌తోచర్చలుజరుపుతారు. అధ్యక్షుడు క్రిస్టైన్ కార్లా కంగాలూను మర్యాద పూర్వకంగా కలుసుకుంటారు.ఆ తర్వాత అర్జంటీనా పర్యటనకువెళ్లే ప్రధానిమోడీ ఆదేశ ప్రధాని జేవియర్ మిలీతో భేటీ అవుతారు. అదే విధంగా ఐదునుంచి 8వ తేదీవరకూ జరిగే బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్‌దేశ పర్యటనకువెళతారు. ఆదేశ ప్రధాని లూయిస్ ఇనాసియో లూలా డి సిల్వాను కలసి చర్చలు జరుపుతారు. రియోడీజెనీరోలో జరిగే బ్రిక్స్ దేశాధినేతల సదస్సులో పాల్గొంటారు. ప్రపంచ సుపరిపాలన, శాంతి, భద్రత, కృత్రిమ మేథ బాధ్యతా యుత వినియోగం, వాతావరణ కార్యాచరణ,ప్రపంచ ఆరోగ్యం, ఆర్థికరంగ అంశాలు విభిన్న అంశాలపై చర్చల్లో పాల్గొంటారు. చివరి దేశంగా నమీబియా అధ్యక్షుడు డా.నెటుంబో నండి ఎన్‌డైట్వాహ్ ఆహ్వానం మేరకు ఆదేశపర్యటనకు వెళతారు. దేశ అధ్యక్షుడుతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. నమీబియా పార్లమెంటులో కీలక ఉపన్యాసం చేస్తారు.

# దేశానికి సెక్యులరిజం అవసరం లేదా?

**రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** భారతదేశ సార్వభౌమత్వానికి,అన్ని కులాలు,మతాలు,వర్గాల ప్రజలకు రాజ్యాంగంలోని ప్రియాంబుల్ రక్షణగా నిలుస్తోందని,అందులోని కీలకమైన సెక్యులరిజం,సోషలిజం అంశాలను తొలగించేందుకు ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో ఆరోపించారు.భారత దేశానికి సెక్యులరిజం అవసరం లేదాని ఆయన ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలను సూటిగా ప్రశ్నించారు ప్రియాంబుల్‌లోని సెక్యూలరిజం,సోషలిజం అంశాలను 1976లో 42వరాజ్యాంగ సవరణ చట్టంతో పార్లమెంట్ ఆమోదంతో నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ చేర్చారని,అది దేశంలోని అన్ని కులాలు,మతాలకు రక్షణగా ఉందన్నారు.ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలకు దేశ ప్రజలక్షేమం అవసరం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని,కేవలం మతపరమైన రాజకీయాలే వారికి అవసరమని విమర్శించారు.దేశంలో అన్ని కులాలు,మతాల కుటుంబీకులలో నిరుపేదలు ఉన్నారని,మధ్యతరగతి వర్గాలతో పాటు అపర కుబేరులకు సహితం ప్రియాంబుల్ రక్షణగా ఉందన్న వాస్తవాన్ని ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు గ్రహించాలన్నారు. రాజ్యాంగంలోని ప్రియాంబుల్ అత్యంత కీలకమైందని,ఇందులో సెక్యులరిజం,సోషలిజం అనే ప్రాధాన్యత అంశాలు 1976లోనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేర్చారనే అక్కసుతోనే ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు ప్రియాంబుల్‌లో కీలక అంశాలు తొలగించేందుకు విషపన్నాగం పన్నుతున్నారని ఆయన ఆరోపించారు.మతతత్వ రాజకీయాలకు ఆర్‌ఎస్‌ఎస్ స్వస్తి పలకాలని, ప్రియాంబుల్‌లోని సెక్యులరిజం, సోషలిజం అంశాల జోలికి వెళ్ళవద్దని ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలను ఒక ప్రకటనలో కోరారు.



# బంగ్లాదేశ్‌లో దుర్గామాత ఆలయం కూల్చివేత!

**న్యూఢిల్లీ, జూన్ 27:** బంగ్లాదేశ్‌లోమైనార్టీలు మరీ ముఖ్యంగా హిందువులపట్ల ఆ దేశంలో వివక్ష ఇప్పటికీ కొనసాగుతోంది. తాజాగా ఆదేశ రాజధానిలో దుర్గామాత ఆలయాన్ని కూల్చివేసారు. బంగ్లాదేశ్‌లోమైనార్టీలపట్ల వ్యవహరిస్తున్న తీరుపై భారత్‌నుంచి తీవ్ర స్పందన వచ్చింది. అయితే ఆలయం కూల్చివేతను బంగ్లాదేశ్ అధికారులు సమర్థించుకున్నారు. ఆలయం తాత్కాలిక నిర్మాణం అని చట్టవిరుద్ధమని వెల్లడించారు ఢాకాలోని ఖిల్జిత్‌లోని దుర్గా ఆలయాన్ని కూల్చివేయాలని అరాచకవాదులు నినాదాలుచేస్తున్నారని మేం తెలుసుకున్నామని, తాత్కాలిక ప్రభుత్వం ఆలయానికి భద్రత కల్పించడానికి బదులు ఈ సంఘటన అక్రమ భూ వినియోగంకేసుగా చిత్రీకరించి ఆలయం ధ్వంసంచేసారని విదేశాంగప్రతినిధి రణదీప్ జైస్వాల్ అన్నారు. ఫలితంగా దేవతను మరోప్రదేశానికి తరలించేముందునష్టం వాటిల్లిందని, బంగ్లాదేశ్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడంపై తాము ఎంతోఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. హిందువులు వారి ఆస్తులను వారి మత సంస్థలను పరిరక్షించడం తాతాలిక ప్రభుత్వ బాధ్యత అని రణదీప్ చెప్పారు.

# జూలై 31 వరకు రెండో విడత అడ్మిషన్లు

**ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్, ఎయిడెడ్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మరోఛాన్స్ కల్పించారు. ఇప్పటికే మే 31తో మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ ముగిసింది. మే 31 వరకు జరిగిన అడ్మిషన్లను ప్రక్రియను ఈ నెల 30తో పూర్తి చేయాలని మే 1న జారీ చేసిన మొదటి విడత షెడ్యూల్‌లో ఇంటర్ బోర్డు కార్యదర్శి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఇంటర్మీడియట్‌లో రెండో విడత అడ్మిషన్లకు షెడ్యూల్‌ను జారీ చేసింది ఇంటర్ బోర్డు. జులై 31 వరకు రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియకి షెడ్యూల్‌ను జారీ చేసినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటన జారీ చేశారు. శుక్రవారం జారీ చేసిన షెడ్యూల్‌ను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీలు, కంపోజిట్ కాలేజీలు అన్ని కూడా అమలు చేయాలని బోర్డు కార్యదర్శి ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 1300 ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో సుమారు 4.50 లక్షలకిపైగా అడ్మిషన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రాష్ట్రంలో ఉన్న 430 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో గురువారం వరకు 75వేలు అడ్మిషన్లు అయినట్టు ఇంటర్ విద్య డైరక్టర్ ప్రకటించారు. అయితే ఇప్పుడు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్లు పెరుగుతాయనే ఆలోచనలో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది.

# విహార యాత్రలో విషాదం

**ఆకస్మిక వరదలకు 18 మంది గల్లంతు**

**ముజఫరాబాద్, జూన్ 27:** పాకిస్థాన్‌లో విహారయాత్రకు వెళ్లిన ఒకే కుటుంబంపై వరద రూపంలో మృత్యువు విరుచుకుపడింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది గల్లంతయ్యారు. ఈ దుర్ఘటనలో ఇప్పట ివరకు ఏడుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు తెలిపారు. అధికారిక వివరాలప్రకారం ఒక కుటుంబానికి చెందిన 18 మంది సభ్యులు విహారయాత్ర కోసం స్వాత్ లోయకు వచ్చారు. వారు స్వాత్ నది వద్ద ఉన్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీనితో స్వాత్ నదికి ఒక్కసారిగా వరద నీరు భారీగా పోటెత్తింది. నది ఉగ్రరూపం దాల్చడంతో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగి, ఆకస్మిక వరద సంభవించింది. దీంతో నదిలో ఉన్న ఆ కుటుంబ సభ్యులు వరద ఉద్ధృతికి నిలవలేక కొట్టుకుపోయారని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. మొత్తం 80 మంది సిబ్బందితో కూడిన ఐదు బృందాలు గల్లంతైన వారి కోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. నది పరివాహక ప్రాంతంలోని ఐదు వేర్వేరు ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. ఇప్పటివరకు ఏడు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, మిగిలిన వారి కోసం గాలింపు కొనసాగుతోందని వారు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా స్వాత్ జిల్లాలోని అనేక గ్రామాలు, పట్టణాలు నీట మునిగాయని, పదుల సంఖ్యలో ప్రజలు వరద నీటిలో చిక్కుకున్నారని అధికారులు తెలిపారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయని వారు వెల్లడించారు.

# మలేమహదేశ్వర అభయారణ్యంలో ఐదు పులులు అనుమానాస్పద మృతి

**విషప్రయోగం జరిగిందన్న అంశాలపై దర్యాప్తునకు ప్రత్యేక కమిటీ**



**బెంగళూరు, జూన్ 27:** కర్ణాటకలోని చామరాజనగర్‌జిల్లాలో ఉన్న మలే మహదేశ్వర వన్యప్రాణుల అభయారణ్యంలో ఒక పెద్దపులితోపాటు దాని నాలుగు పిల్లలు కూడా అసహజమరణం పొందినట్లు అటవీ అధికారులు గుర్తించారు. గజనూర్ మహదేశ్వరగుడి బయలు ప్రాంతానికి సమీపంలోని మీణ్యం సమీపంలోని అభయారణ్యంలోని హూగ్యం శ్రేనిలో ఈకళేబరాలను అటవీ సంరక్షణాధికారులు గుర్తించారు. సమీపంలోనే సగం తిన్న ఆవుకళేబరం కూడా కనపడింది. దీనితో దుండగులు ఉద్దేశ్యపూర్వకంగానే కళేబరంలో విషం కలిపి ఉండవచ్చన్న ఊహాగానాలు చెలరేగాయి. ఆవును వేటాడి ఆ పులి తన పిల్లలతో తిరిగి వచ్చి అవశేషాలను తినేసి ఉండవచ్చని ఫలితంగా అవిచనిపోయాయని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే మాట్లాడుతూ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ నేతృత్వంలో దర్యాప్తుబృందాన్ని ఏర్పాటుచేసారు. మలే మహదేశ్వర కొండల్లో నాలుగు పులల అసహజ మరణం తీవ్ర బాధాకరం. పిసిసిఎఫ్ నేతృత్వంలో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసి మూడురోజుల్లోనే నివేదికకోరినట్లు మంత్రి వెల్లడించారు. అటవీసిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నట్లు తేలితే క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. విషప్రయోగంజరిగినట్లు నిర్ధారణ అయితే క్రిమినల్‌చర్యలు కూడా తప్పవని హెచ్చరించారు.

# పాండవులగుట్ట జియోటూరిజం సైట్‌లో జియోహెరిటేజ్ ఇన్ఫర్మేషన్ ప్యానెల్ బోర్డు

**ప్రారంభించిన జిఎస్ఐ డైరెక్టర్**

**హైదరాబాద్ జూన్ 27,ప్రభాతవార్త:** పాండవుల గుట్ట రాళ్ల నిర్మాణాల భౌగోళిక ప్రాముఖ్యత,వయస్సు,పురాతన శిలా చిత్రాలు వంటి అంశాలను హైలైట్ చేస్తూ ఏర్పాటు చేసే సమాచారంప్యానెల్ బోర్డును శుక్రవారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ)తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ డా.ఎస్ మంజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ ప్రదేశానికి భౌగోళిక ప్రాముఖ్యత ఉండేందుకు కారణం అనన్యమైన రాళ్ల నిర్మాణాలు,గుహలు,శిలా తావులు ఉండటమే అన్నారు.అంతే కాకుండా భారతదేశ భౌగోళిక చరిత్రకు వెలుగులిచ్చే విశేషాలను అందించడమేనన్నారు.2 పాండవుల గుట్ట పాఖల్ సూపర్‌గ్రూప్‌లోని ములుగు గ్రూప్‌కు చెందిన జాకారం ఫార్మేషన్‌లోని మోటే ధాన్యాల శిలలు కలిగి ఉందని,దీనికి చరిత్రలో విశేష ప్రాధాన్యత ఉందన్నారు.

పల్లెటూరి ప్రజల జీవన శైలిని ప్రతిబింబించే ప్యాలియోలిథిక్ శిలాచిత్రాలు,మేసోలిథిక్ నుంచి మధ్యయుగాల వరకు నివాసస్థానాల ఆధారాలు కూడా ఇక్కడ కనిపిస్తాయని తెలిపారు.ఈ శిలా చిత్రాల్లో ప్రధానంగా బైసన్, కృష్ణజింక,పులులు,చిరుతపులులు వంటి పెద్ద జంతువుల బొమ్మలు కనిపిస్తాయన్నారు.ఈ శిలా చిత్రాలకూ తోడు,రాష్ట్రకూటుల కాలానికి చెందిన శాసనాలు మరియు మధ్యయుగాంతంలోని ఫ్రెస్కో చిత్రాలు కూడా ఈ కొండలపై గుర్తించినట్లు చెప్పారు.ఈ చిత్రాలు పూర్వాధికాళ ప్రజల జీవన శైలి,విశ్వాసాలను తెలియజేస్తూ ముఖ్య ఆకర్షణగా నిలుస్తాయన్నారు.ఈ చిత్రాలు,నివాస స్థలాల ఉనికి ఈ ప్రాంతంలో ప్రాచీనకాలం నుండే మానవ వ్యవసాయాన్ని సూచించడమే కాక,ఈ ప్రదేశ భౌగోళిక ప్రాధాన్యాన్ని మరింతగా వివరిస్తున్నాయన్నారు.పాండవుల గుట్టలో కనిపించే భౌగోళిక లక్షణాలు,ప్యాలియో లిథిక్ జీవన చరిత్ర ఆధారాలను సందర్శకులు అర్థం చేసుకునేందుకు ఈ సమాచారం ఎంతో ఉపయోగకరమన్నారు.ఈ రాష్ట్రానికి ఏకైక జియోహెరిటేజ్ ప్రదేశంగా ఉన్న పాండవు లగుట్టను ప్రజలు తప్పకుండా సందర్శించి, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ చారిత్రక ప్రాధాన్యతను అనుభవించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు రమేష్ గుండ,డా.రమేష్ సామల, తుషార్ చంద్ర పటేల్,అశోక్ కుమార్ కలబతులా పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డిపై మాట్లాడే నైతికత కోల్పోయిన బిఆర్ఎస్

**జూరాలపై తప్పుడు ప్రచారం మానుకోండి**

**దేవరకద్ర, వనపర్తి ఎమ్మెల్యేలు**

**జి.మధుసూధన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి**

**హైదరాబాద్, జూన్ 27, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి పైన మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ కు లేదని,బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పని పాటా లేక జూరాల పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని దేవరకద్ర,వనపర్తి ఎమ్మెల్యేలు జి.మధుసూధన్‌రెడ్డి, తూడిమేఘారెడ్డిలు విమర్శించారు. శుక్రవారం సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు రేపే కూలిపోతుందనే రీతిలో అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ఈ ప్రాజెక్టు ముప్పై ఏళ్లు అయినా చెక్కు చెదరలేదని ప్రాజెక్ట్ లోని 62 గేట్లు పనిచేస్తున్నాయని అన్నారు.8 గేట్ల కు మరమ్మత్తులు చేయాల్సి ఉండగా నాలుగు గేట్లు మాత్రమే పూర్తి చేశారని వారు తెలిపారు. మిగిలిన నాలుగు గేట్ల రోప్ లు మార్చాల్సి ఉందని తెలిపారు. 10 లక్షల క్యూసెక్ ల వరద వచ్చినా జూరాల ప్రాజెక్టు కు ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. 2009 లో 12 లక్షల క్యూసెక్ ల వరద వచ్చినా ప్రాజెక్టు చెక్కు చెదరలేదని వివరించారు., తాగునీటి కోసం జూరాలలో ఏడాది పొడవునా నీళ్లు నిల్వ ఉంచుతున్నారని .దీని వల్ల మరమ్మత్తులకు ఇబ్బంది అవుతోందని చెప్పారు.తప్పుడు ప్రచారం, తప్పుడు కూతలవల్లనే బిఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడింది, పార్లమెంటు ఎన్నికల్లో జీరో అయిందని ఎద్దేవా చేవారు.10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలని మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ పైన ఒత్తిడి తేలేదని ఆరోపించారు. కరెంట్ బిల్లు కట్టకపోవడం వల్లనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పంప్ లు ఆన్ కాలేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఎమ్మెల్యేలు విమర్శించారు.నార్లాపూర్ లో కేసీఆర్ మోటార్లు ఆన్ చేస్తే ఆయన హెలికాప్టర్ దిగే లోపే ఆగిపోయాయి అని గుర్తుచేశారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులతో రైతులు ఆనందంగా ఉంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వ లేకపోతున్నారు.బిఆర్ఎస్ నాయకుల తీరు వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. లోక్ సభ ఎన్నికల్లో జీరో అయ్యారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుండు సున్నా రావడం ఖాయం అని అన్నారు.

# పేర్లు మార్చడమే మీ పనా?

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్, జూన్ 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో18 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి లేదని, కేవలం పేర్లు మాత్రమే చేంజ్ చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. మార్పు అంటూ హామీ ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ పవర్లోకి వచ్చింది, కానీ 18 నెలల్లో అది చేసింది పేరు మార్పు మాత్రమే కొత్తగా ఎలాంటి అభివృద్ధి లేదు అన్నారు. ఇప్పటికే యూనివర్సిటీలు, ఆస్పత్రులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అవార్డులు, ఫ్లైఓవర్లు, హరితహారం పేర్లుమార్చారు. చివరికి తెలంగాణ తల్లి విగ్రహం కూడా చేంజ్ చేశారు. ఇప్పుడు సిగ్గులేకుండా రూ.5ల అన్నపూర్ణ బోజన పథకాన్ని ఇందిరా క్యాంటీన్ పేరుగా మార్చారు ఇది పాలనకాదు. హిందూ విశ్వాసాలకు అవమానం అంటూ మండిపడ్డారు.

# విజయ్ ఆంటోని మేకింగ్ అంటే నాకు చాలా ఇష్టం

## 'మార్గన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత సురేష్‌బాబు

**విజయ్ ఆంటోని** నటిస్తూ, నిర్మించిన 'మార్గన్' చిత్రానికి లియో జాన్ పాల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. ఈ సినిమాను సురేష్ బాబు తెలుగులో జూన్ 27న రిలీజ్ చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ సందర్భంగా మార్గన్ ప్రీ రిలీజ్ లైవ్ ఇంటరాగేషన్ అనే ఓ ఈవెంట్‌ను చిత్రయూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ,విజయ్ ఆంటోని మ్యూజిక్ డైరెక్టర్ నుంచి హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా ఆయన ప్రయాణాన్ని చూస్తూ ఉన్నాను. నేను అలాంటివారు తీసే చిత్రాల్ని చూసేందుకు ఇష్టపడు తుంటాను. అందుకే నేను 'మార్గన్' మూవీని తీసుకుని తెలుగులో రిలీజ్ చేశాను. ఆయన ప్రొడక్షన్ కంపెనీ, వాల్యూ, మేకింగ్ అన్నీ కూడా నాకు చాలా ఇష్టం అని అన్నారు.



విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, మా సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ బాబుకి చాలా ధన్యవాదాలు. ఆయన చాలా గొప్ప నిర్మాత. ఆయన మా సినిమాను రిలీజ్ చేస్తుండటమే మా మొదటి సక్సెస్. లియో జాన్ పాల్ ఈ మూవీని అద్భుతంగా తీశారు. ఇదొక నార్మల్ సీరియల్ కిల్లర్ చిత్రంలా ఉండదు. ఇందులో చాలా లేయర్లు ఉంటాయి. నేను కంటెంట్ గురించి ఎక్కువ మాట్లాడితే కథ రివీల్ అవుద్ది. ఫస్ట్ ఫ్రేమ్ నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఎంగేజింగ్‌గా ఉంటుంది. నేను ఈ సినిమాకు సంగీతాన్ని అందించాను. నేను ప్రస్తుతం ఆరేడు సినిమాల్ని నిర్మిస్తున్నాను. మా 'మార్గన్' ప్రస్తుతం తమిళ, తెలుగులో రిలీజ్ చేశాను. మా సిస్టర్ సన్ అజయ్ ధీషన్ బిచ్చగాడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. అతడ్ని ఈ చిత్రంతో నటుడిగా పరిచయం చేస్తున్నాను. భాష్యశ్రీ పాటలు, మాటల వల్ల ఇది పూర్తి తెలుగు సినిమాగా అనిపిస్తోంది. బ్రిగిడ, దీప్శిఖ గొప్పగా నటించారు. మా మార్గన్ సినిమాను అందరూ చూడండి అని అన్నారు.అజయ్ ధీషన్ మాట్లాడుతూ, అందరూ తప్పకుండా చూడండి. రెగ్యులర్ క్రైమ్ థ్రిల్లర్‌లా ఉండదు. ఓ కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇస్తుంది. ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌లా ఉంటుంది. మా డైరెక్టర్ లియో జాన్ పాల్ నా మీద ఎంతో నమ్మకంతో అవకాశం ఇచ్చారు. నన్ను నమ్మి ఛాన్స్ ఇచ్చినా ఫాతిమాకి, విజయ్‌కి థాంక్స్ అని అన్నారు. బ్రిగిడ మాట్లాడుతూ,మా మూవీని తెలుగులో రిలీజ్ చేసిన సురేష్‌కి థాంక్స్. 'మార్గన్'తో ఆడియెన్స్ ముందుకు వస్తున్నందుకు ఆనందంగా ఉంది. ప్రతీసారి తెలుగు ఆడియెన్స్ నన్ను ఎంకరేజ్ చేస్తూనే వచ్చారు. ఈ చిత్రంతోనూ నన్ను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. అందరూ చూడండి. నాకు ఈ అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనికి థాంక్స్ అని అన్నారు. దీప్శిఖ మాట్లాడుతూ, 'మార్గన్' చిత్రంలో నా పాత్ర అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన విజయ్ ఆంటోనికి, లియో జాన్ పాల్‌కి థాంక్స్. ఈ మూవీ టీంతో పని చేయడం వల్ల ఎంతో నేర్చుకున్నాను. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. మా సినిమాను అందరూ చూసి సపోర్ట్ చేయండి అని అన్నారు.
రైటర్ భాష్యశ్రీ మాట్లాడుతూ, విజయ్ ఆంటోనితో నా ప్రయాణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 127 నిమిషాల నిడివితో రాబోతోన్న ఈ చిత్రం ప్రతీక్షణం ఎంగేజింగ్‌గా ఉంటుంది. ఎక్కడా కూడా బోర్ కొట్టదు. బ్రిగిడ, దీప్శిఖ, అజయ్ పాత్రలు అద్భుతంగా ఉంటాయి. నన్ను నమ్మి అవకాశం ఇస్తున్న విజయ్ ఆంటోనికి థాంక్స్. ఇది థియేటర్లో చూడాల్సిన సినిమా. అందరూ తప్పకుండా చూడండి అని అన్నారు.

**భారతదేశపు** ప్రముఖ సినిమా నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిలింస్ (వైఆర్ఎఫ్) దేశంలో అతిపెద్ద సినిమాటిక్ ఫ్రాంచైజీలకు కేరాఫ్‌గా నిలుస్తోన్న ఈ సంస్థ, మోస్ట్ అవెయిటింగ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ఆఫ్‌ది ఇయర్ 'వార్2'ను ఆగస్టు 14, 2025న ఐమాక్స్ థియేటర్లలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమా ఉత్తర అమెరికా,మిడిల్ ఈస్ట్,యుకె, యూరప్,ఆస్ట్రేలియా, ఆఫ్రికా, సౌత్‌ఈస్ట్ ఆసియా సహా భారతదేశంలో ఐమాక్స్ థియేటర్లలో విడుదల కానుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు నెక్ట్స్ లెవల్లో ఓ అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్‌ను ఈ చిత్రం అందించనుంది.వైఆర్ఎప్ స్పై యూనివర్స్‌లో వార్ 2 చిత్రం లేటెస్ట్‌గా రూపొందిన భారతదేశపు అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ఫిలిం ఫ్రాంచైజీలలో ఒకటి. పఠాన్,

## ఆగస్ట్ 14న 'వార్ 2' ఐమాక్స్ థియేటర్స్‌లో రిలీజ్

టైగర్ 3,వంటి వైఆర్ఎఫ్ బ్లాక్‌బస్టర్‌ల తర్వాత రాబోతున్న కొత్త మూవీ ఇది. 2023లో విడుదలైన పఠాన్ భారతీయ బాక్సాఫీసులో అత్యధిక ... కలెక్షన్లలో ఒకటిగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇది ఈ స్పై యూనివర్స్‌కు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ ఏంటో తెలియజేస్తోంది. వార్ 2కి సంబంధించి వైఆర్ఎఫ్ సంస్థ వార్ 2 రిలీజ్‌కు ఇంకా 50 రోజులు మాత్రమే ఉందని తెలియజేసే సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్, కియారా అద్వానీల పోస్టర్లను నిర్మాణ సంస్థ విడుదల చేసింది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ నెల్సన్ డిసౌజా ఈ సందర్భంగా మాట్లాడుతూ, యశ్ రాజ్ ఫిలింస్‌గా భారతీయ సినిమాను ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. వార్ 2 అనేది స్పై యూనివర్స్‌లో ఒక ముఖ్యమైన భాగం. ఇండియన్ సినిమాలో ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మధ్య జరిగే ఈ అద్భుతమైన తలపోరును ఐమాక్స్ ఫార్మాట్‌లో ప్రదర్శించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులకు, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించగలగుతాం అన్నారు.
ఐమాక్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ టిల్మాన్ మాట్లాడుతూ,'వార్2' అనే ఈ భారీ ఇండియన్ యాక్షన్ చిత్రాన్ని గ్లోబల్ ఐమాక్స్‌శ్రీ థియేటర్లకు తీసుకురావడం మాకు ఆనందంగా ఉంది. ఈ ఏడాదిలో అతి పెద్ద ఇండియన్ బిగ్గెస్ట్ ఫిల్మ్ కోసం యశ్‌రాజ్ ఫిల్మ్స్, ఆదిత్య చోప్రాతో చేతులు కలపటం చాలా ఆనందంగా ఉంది. దర్శకుడు అయ్యాన్ ముఖర్జీ రూపొందిస్తున్న ఈ సినిమా యాక్షన్ సినిమాకే ఓ పాఠంలా ఉంటుంది. హృతిక్, ఎన్టీఆర్ మధ్య యాక్షన్ సన్నివేశాలు, వారి అద్భుతమైన పెర్ఫామెన్స్‌లు గూజ్ బంప్స్ తెప్పిస్తాయి. ఇలాంటి తిరుగులేని, మరచిపోలేని ని వ వా టి క్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఐ మ్యాక్స్‌లో మాత్రమే పొందగలరు" అని అన్నారు.
అద్భుతమైన విజువల్స్, వావ్ అనిపించే యాక్షన్ సీక్వెన్స్‌లతో కూడిన వార్2 ను దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. అతి పెద్దగా ఉండే ఐ మ్యాక్స్ స్క్రీన్ ఎక్స్‌పీరియెన్స్, ఆకట్టుకునే సౌండింగ్‌తో సినిమాను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఇప్పటికే వార్ 2ఐమాక్స్.టీజర్ ప్రదర్శన మొదలైంది. పూర్తి చిత్రం ఆగస్టు 14, 2025న ఐమాక్స్‌లో మాత్రమే విడుదల అవుతుంది.



**సూపర్ స్టార్ రజనీకాంత్** మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (ఎల్‌సియు)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నారు.
తాజాగా డి. సురేష్ బాబు, సునీల్ నారంగ్, దిల్ రాజు యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఇది ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న మ్యాసివ్ హైప్‌ను సూచిస్తోంది. ...చిత్రాలన్నీ గతంలో బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన నేపథ్యంలో హక్కుల కోసం గట్టి పోటీ ఏర్పడింది.

## 'కూలీ' తెలుగు రైట్స్ సొంతం చేసుకున్న ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్



రజనీకాంత్, నాగార్జునలతో పాటు సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్‌గా విడుదల చేయనుంది.ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి. తాజాగా విడుదలైన మాస్ సాంగ్ 'చికిటు' అదరగొట్టింది. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందించిన ఈ పాటలో ఆయన స్వరాలతో పాటు అరివు కూడా పాటను హై ఎనర్జీగా పాడారు. పాటలో టి. రాజేందర్ సౌండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సూపర్‌స్టార్ రజనీకాంత్ డాన్స్, విజువల్స్ ఫ్యాన్స్‌కు ఫుల్ ఫీస్ట్‌లా ఉన్నాయి.

## జూలై 4న సూర్య సేతుపతి 'ఫీనిక్స్' రిలీజ్

**ప్రముఖ స్టంట్ మాస్టర్** అనల్ అరసు దర్శకత్వం వహిస్తున్న ఫీనిక్స్ చిత్రం, యాక్షన్‌తో పాటు భావోద్వేగాలను మిళితం చేస్తూ, కొత్త హీరోకి సరైన లాంచింగ్ మూవీగా వుండబోతోంది.ఈ సినిమాకి సామ్ సిఎస్ సంగీతాన్ని అందిస్తుండగా, వెల్‌రాజ్ సినిమాటోగ్రఫీ, ప్రవీణ్ కెఎల్ ఎడిటర్. టెక్నికల్ క్రూ బలంగా ఉండటంతో, ఫీనిక్స్‌పై అంచనాలు పెరిగాయి.ఇది సూర్య సేతుపతి పూర్తి స్థాయిలో హీరోగా నటిస్తున్న తొలి చిత్రం కాగా, గతంలో నానుమ్ రౌడీ ధాన్, సింధుబాద్ వంటి చిత్రాల్లో స్మాల్ రోల్స్‌లో కనిపించాడు. ఫీనిక్స్‌తో హీరోగా డెబ్యు చేస్తున్నారు. ఈరోజు విడుదలైన రెండవ సింగిల్ "ఇంధ వంగికో", సామ్ సిఎస్ స్వరపరిచిన పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. బాబా భాస్కర్ కోరియోగ్రఫీ, వెల్‌రాజ్ అందించిన కలర్ ఫుల్ విజువల్స్, సూర్యసేతుపతి ఎనర్జిటిక్ డ్యాన్స్‌తో పాట సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.విజయ్ సేతుపతి స్వయంగా ఈ పాటను సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఇది అభిమానుల్లో మరింత ఆసక్తిని కలిగించింది.



**మల్టీ టాలెంటెడ్** సూపర్‌స్టార్ ఎస్‌జె సూర్య పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకునిగా రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం టైటిల్ 'కిల్లర్'. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు. ఈ చిత్రం ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గోకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్యా సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తెలుగు, మలయాళ, కన్నడ తదితర భాషలలో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన గోకులం మూవీస్, ఈ సినిమాతో తమిళ సినీ రంగంలో కం బ్యాక్ ఇస్తోంది.
ఈ చిత్రానికి సహ నిర్మాతలు వి.సి. ప్రవీణ్, బైజు గోపాలన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కృష్ణమూర్తి వ్యవహరిస్తున్నారు.'వాలి','ఖుషీ' 'న్యూ' వంటి క్లాసిక్ హిట్ చిత్రాలకు

## ఎస్‌జె సూర్య పాన్ ఇండియా మూవీ టైటిల్ 'కిల్లర్'



దర్శకత్వం వహించిన ఎస్‌జె సూర్య, ఈ సినిమాకు స్టార్ స్టడెడ్ తారాగణాన్ని తీసుకొస్తున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో విడుదల కానుంది. ఇది ట్రూ పాన్ ఇండియా అనుభూతిని ఇవ్వనుంది. "కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. దేశవ్యాప్తంగా ప్రతిభ గల నటులు, సాంకేతిక నిపుణుల భాగస్వామ్యంతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే చిత్రంగా రూపొందించబోతున్నాం" అని నిర్మాతలు తెలిపారు.త్వరలోనే ఈ చిత్ర తారాగణం, సాంకేతిక బృందం కథా నేపథ్యం వంటి మరిన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించనున్నారు.

**అంకిత్ కొయ్య,** మానస చౌదరి హీరో హీరోయిన్లుగా యూజీ క్రియేషన్స్ బ్యానర్‌లో "సమ్మతమే" ఫేమ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి రూపొందిస్తున్న చిత్రానికి 'లవ్ జాతరం' టైటిల్ ఖరారు చేశారు. ప్రొడ్యూసర్ కంకణాల ప్రవీణ నిర్మిస్తున్న ఈ చిత్ర టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఈ రోజు రిలీజ్ చేశారు.ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే టైటిల్‌కు తగినట్లే కంప్లీట్ రోలర్ కోస్టర్ లవ్ ఎంటర్ టైనర్ గా "లవ్ జాతర" సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తుండగా..సుజాత సిద్ధార్థ్ డీవోపీగా వ్యవహరిస్తున్నారు. "లవ్ జాతర" కు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే మేకర్స్ ఇవ్వబోతున్నారు. నటీనటులు : అంకిత్ కొయ్య, మానస చౌదరి, తదితరులు. టెక్నికల్ టీమ్: డీవోపీ సుజాత సిద్ధార్థ్, మ్యూజిక్ చేతన్ భరద్వాజ్, బ్యానర్ యూజీ ప్రొడక్షన్స్, పీఆర్‌ఓ జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), మార్కెటింగ్ హౌస్ ఫుల్, ప్రొడ్యూసర్ కంకణాల ప్రవీణ, రచన,దర్శకత్వం గోపీనాథ్ రెడ్డి .

## 'లవ్ జాతర' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్



## సోషియోఫాంటసీగా 'దీర్ఘాయుష్మాన్ భవ'

**ఇప్పటివరకు వచ్చిన** ప్రేమకథా చిత్రాలకు భిన్నంగా సోషియో ఫాంటసీ ప్రేమకథతో సినిమాగా 'దీర్ఘాయుష్మాన్ భవ' చిత్రాన్ని తెరకెక్కించారు. కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లు. ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని జులై 11న విడుదల చేయబోతున్నట్లు నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ తెలిపారు. చక్కటి ఫ్యామిలీ కథాంశంతో రెండున్నర గంటలపాటు ప్రేక్షకులను అలరింపజేసే వినోదంతో ఈ చిత్రాన్ని మలచడం జరిగిందని ఆయన చెప్పారు. సోషియో ఫాంటసీ కావడంతో గ్రాఫిక్స్‌కు ప్రాధాన్యం ఇచ్చాం. ఏ పాటకు ఆ పాట ఆహ్లాదభరితంగా ఉంటుందని అన్నారు. యూత్‌తో పాటు అన్ని వర్గాల



ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని చెప్పారు. దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాత్రలలో ఎవరికి వారు పోటీపడి నటించారు. జబర్దస్త్ ఆర్టిస్టుల కామెడీ ఆద్యంతం నవ్వుల పూలు పూయిస్తుంది. హీరో, హీరోయిన్లు తమ పాత్రలలో ఒదిగిపోయారు. సీనియర్ నటి ఆమని నటన ఓ హైలైట్. మొత్తం మీద ఓ మంచి చిత్రాన్ని చూసిన అనుభూతి ప్రేక్షకుడికి కలుగుతుంది. ఆ విషయంలో మా టీమ్ సక్సెస్ అయినట్లు నమ్మకంగా చెప్పగలం అని అన్నారు.

## 'ఓ భామ అయ్యో రామ' నుంచి లిరికల్ వీడియో సాంగ్ విడుదల

**సినిమా సినిమాకు** డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'గల్లి స్టెప్' లిరికల్ వీడియోను విడుదల చేశారు. 'ఓ మెరుపులా చిందులే వేయారా' అంటూ కొనసాగే ఈ పాటను కథానాయకుడు సుహాస్ ఆలపించడం విశేషం. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటకు సంగీత దర్శకుడు రథన్ స్వరాలు అందించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ సుహాస్ ఆలపించిన ఈ మాస్ సాంగ్ నేటి ట్రెండ్‌కు తగిన విధంగా ఉంటుంది. ప్రతి గల్లిలో తీన్‌మార్ సాంగ్‌లా ఈ సాంగ్ సన్సేషన్ క్రియేట్ చేస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ నిర్మాత హరీష్ కథ చెప్పగానే క్వాలిటీగా తీద్దామని చెప్పాడు. ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు.




శ్రద్ధా దాస్

# 'పవర్‌ఫుల్ లేడీ' గా ప్రశంసలు ..



పర్యావరణానికీ, ఆరోగ్యానికీ హానికారకమైన శానిటరీ నాప్కిన్ల ఉపయోగాన్ని నిర్మూలించాలనుకున్నారీమె. హాయిగా కూర్చోక... ఎండనకా, వానసక తిరగడం అవసరమా అన్నారంతా. అవేమీ లెక్కచేయకుండా... పనిచేయడం మొదలుపెట్టారు దార అరుణ. "అప్నా గ్రీన్ ప్రొడక్ట్స్" అంకురంతో ఏడేళ్లుగా సేవలందిస్తూ గుర్తింపు సంపాదించుకున్నారు.

మాది విజయవాడ పుట్టి పెరిగింది మాత్రం హైదరాబాద్‌లోనే, ఎంబీఏ ఫైనాన్స్ చదివి, కొన్నాళ్లు ఉద్యోగమూ చేశాను. పెళ్లయ్యాక మానేశా మావారు దార నాగరాజు, ఐటీ ఉద్యోగి, ఇల్లూ, పిల్లల బాధ్యతలతో పదిహేనేళ్లు గడిచిపోయాయి వాళ్ళు పెరిగి స్కూళ్లకు వెళ్లే వయసొచ్చాక మళ్లీ కెరియర్‌పై దృష్టి పెట్టాను. ఈ రంగంవైపు ఎలా? మా పిల్లలు చదివే స్కూల్లోనే టీచరుగా పనిచేసేదాన్ని. ఓసారి మా స్నేహితురాలు ఒకరు... మెన్‌స్ట్రువల్ హైజీన్ కోసం ఒక స్పీచ్ రాసివ్వాల్సిందిగా కోరారు. నేను రాసి ఇచ్చింది ఆమెకు చాలా నచ్చింది. తనతో కలిసి అవగాహన కార్యక్రమాల్లో పనిచేయమని అడిగింది. సామాజిక సేవ కోసం నావంతుగా భావించి నేనూ ముందడుగేశా.

**ఎదురైన ఇబ్బందులు...**

నెలసరుల్లో పరిశుభ్రత, ప్యాడ్స్ వాడకం గురించి చెప్పేటప్పుడు వినడానికే చికాకుపడేవారు. సింథటిక్ ప్యాడ్స్ వద్దు.. ప్రత్యామ్నాయాలు ఉన్నాయని చెబితే 'మాటలేనా... ప్రొడక్ట్స్ ఎక్కడా... అని అడిగేవారు. దాంతో కొద్దికొద్దిగా డబ్బు జమ చేసుకుని నా స్నేహితురాలితో కలిసి సంస్థను ప్రాలింభించా. విజయాన్ని ఊహించారా? కోవిడ్ వల్ల నా ఫ్రెండ్ వెనకడుగు వేసింది. అది మొదలు నేనొక్కదాన్నే కానీ చేసే పని ఆగిపోకూడదన్న పట్టుదల మాత్రం ఉంది. అదే నన్ను నడిపించింది. ఇప్పుడు హైదరాబాద్‌లోనే కాదు దేశవ్యాప్తంగా మా సేవలు అందుతున్నాయి. ఝార్ఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలతో కలిసి గ్రామీణ మహిళలకు వీటి తయారీ గురించి చెప్పాను. 'పవర్ విమెన్' అన్న ప్రశంసలూ అందుకున్నా. ఇన్‌సినరేటర్ కోసం చెప్పండి?

**ప్యాడ్స్ వాడకం తర్వాత...** అవన్నీ ఒకేచోట పోగవకుండా సహాయం యంత్రం ఇది. దీని ధర రూ.10 వేల నుంచే జరిగింది. సేకరించిన వ్యర్థాలన్నీ ఇందులో వేసి కాల్చేయొచ్చు. కలప, అరటి, గులాబీ, గుజ్జులతోనే ప్యాన్ని తయారుచేస్తాం కాబట్టి మండేటప్పుడు కాలుష్యం ఏర్పడుతుందని భయపడక్కర్లేదు. స్కూళ్లూ, కాలేజీల్లో మా ప్యాడ్స్ పిల్లలకు అందుబాటులో ఉంటున్నట్లే.. ఇన్‌సినరేటర్ కూడా ఉండాలన్నదే నా లక్ష్యం. ఏర్పడుతుందని భయపడలేదు. స్కూళ్లూ, కాలేజీల్లో మా ప్యాడ్స్ పిల్లలకు అక్కడ ఉంటున్నట్లే.. ఇన్సి రెటర్ కూడా ఉండాలన్నదే నా లక్ష్యం. □

# వాడిన పూలతో మహిళలకు ఉపాధి



ఇళ్లలో పూజ కోసం ఉపయోగించిన పూలను మరుసటి రోజు వృథాగా పడేయడం అలవాటే అదే పెద్ద పెద్ద దేవాలయాల్లో అయితే ప్రతిరోజూ కిలోల కొద్దీ పూవ్వులు, పూల మాలలు వృథా అవడం చూస్తాం. వీటిని నదుల్లో పడేయడం వల్ల ఆ నీళ్ల కలుషితమవుతుంది. అదే నేలపై పడేస్తే కొన్ని టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోతుంది. పర్యావరణానికి హాని కలిగించేవే! అందుకే ఈ వృథాను అరికట్టేందుకు తన వంతుగా కృషి చేస్తున్న జమ్మూ కశ్మీర్‌కు చెందిన పాయల్ శర్మ. దేవాలయాల్లో వృథాగా పడేసే పూలను సేకరించి.. వాటితో వివిధ సుగంధ తయారుచేస్తోంది. ఆటు పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఇటు మహిళలకు ఉపాధి కూడా చూపుతోంది. ఇలా తనవ్యాపారంతో ఎంతోమంది స్ఫూర్తినిస్తోన్న పాయల్ గూర్చి తెలుసుకుందాం.

వాడిన వాటిని తిరిగి ఉపయోగించుకునేలా.. చిన్న పనులే పెద్ద మార్పు తీసుకొస్తాయి అనే మాటల్ని నమ్ముతుంది పాయల్, జమ్మూలోని రెహరి అనే ప్రాంతం ఆమెది. ఆమెకు దైవభక్తి ఎక్కువ. తరచూ అక్కడి దేవాలయాల్ని సందర్శించే పాయల్ దేవుని కోసం ఆలయాల అలంకరణ కోసం వాడిన పూలను నదులు, బహిరంగ ప్రదేశాలోపడేస్తున్నాట్లు తెలుసుకుంది. సాదారణ మనం పూజ కోసం వాడిన పూలను ఎంతో పవిత్రంగా భావిస్తాం. ఆలయాల్లోనూ అంతే! అయితే ఈ వాడిన పూలను నదుల్లో, భూమిపై పడేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుంది. ఈ సమస్యను గుర్తించాక దీనికి ఏదైనా పరిష్కార మార్గం చూపాలని పించింది. దేవుడి సేవకు వినియోగించిన ఈ పూలను వృథాగా పడేయకుండా.. వీటితో తిరిగి పూజ కోసం ఉపయోగించే ఉత్పత్తులనే తయారు చేస్తే బాగుంటుందనిపించింది. ఈ ఆలోచనలో నుంచి పుట్టిందే 'జెకె అరోమాటిక్స్. 2019లో ఈ సంస్థను ప్రారంభించా..'అంటూ తన బిజినెస్ జర్నీ గురించి చెబుతోంది పాయల్.

పూజ కోసం వాడిన పూలను రీసైక్లింగ్ చేసి..దానితో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయడం ఈ సంస్థ ముఖ్యోద్దేశం. కొంతమంది వలంటీర్ల సహాయంతో స్థానికంగా ఉన్న దేవాలయాల నుంచి పూజకు ఉపయోగించిన పూలను, పూలమాలల్ని సేకరించారు. పాయల్ పూజ కోసం వాడిన పూలను వృథాగా పడేయకుండా మరో రకంగా ఉపయోగించేలా చేయాలన్నది నా ఆలోచన. ఇందులో భాగంగానే వాడిన పూలను సేకరించి వాటిని పూర్తిగా ఎండబెట్టి పొడి చేస్తాం. దీనికి సహజ సిద్ధమైన గేమ్స్, రెజిన్స్, గుగ్గిలం, అత్యవసర నూనెలు.. వంటి పదార్థాలు కలిసి వివిధ ఫ్లేవర్లలో అగర్బత్తీలు, హెర్బల్ ఆయిల్స్, సాంబ్రాణి ధూపపు ఉత్పత్తులను తయారు చేస్తున్నాం.. ప్రస్తుతం మా వద్ద లావెండర్, చందనం, మల్లె, గులాబీ, వంటి ఫ్లేవర్లతో కూడిన అగర్బత్తీలు, ధూపాలు లభ్యమవుతున్నాయి.

**.మహిళలకు ఉపాధి కల్పిస్తూ..!**

ఇలా సహజసిద్ధమైన ఉత్పత్తుల తయారీతో అటు పర్యావరణాన్ని కాపాడుతూనే.. ఇందులో స్థానిక మహిళల్ని భాగం చేస్తూ వారికి ఉపాధి మార్గాలూ చూపుతోంది పాయల్. జమ్మును ఆలయాల నగరంగా పలుస్తారు. పండగలు ప్రత్యేక సందర్భాల్లో పూజలు ఎక్కువగా నిర్వహిస్తారు. దీంతో పూల వాడకమూ పెరుగుతుంది. అయితే మొదట్లో దేవాలయాల్లో ఉపయోగించిన పూలను సేకరించడం సవాలుగా అనిపించేది. ఎందుకంటే వీటిని మాకిచ్చే వారు కాదు కానీ మా ఆశయం గురించి వివరించాక ఒప్పుకొన్నారు. ఇదనే కాదు.. పెట్టుబడి పరంగానూ పలు సవాళ్లు ఎందుర్కొన్నా ఈ క్రమంలో స్థానికంగా నిర్వహించే వివిధ అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటూ.. వ్యాపార నిర్వహణ గురించి ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. ఇక నా సంస్థ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యనరకమాలు, వర్క్‌షాప్స్ వంటివి నిర్వహిసునతన్నా. వీటి ద్వారా అటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూనే.. ఇటు పూల వ్యర్థాలతో ఆయ వస్తువుల తయారీ గురించి నేర్చుకున్నా. ప్రస్తుతం మా వద్ద 30 మంది మహిళలు పనిచేస్తున్నారు. అంటోన్నపాయల్ తన సంస్థ ద్వారా 'స్వచ్ఛభారత్ అభియాన్', మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలకు ప్రత్యక్షం తన మద్దతు తెలుపుతోంది. ఇలా పాయల్ ఎకోఫ్రెండ్లీ వ్యాపారాన్ని స్ఫూర్తిగా తీసుకున్న పలువురు. వివిధ ప్రాంతాలలో ఈ తరహా వ్యాపారాలను ప్రారంభించడం గమనార్హం. □

# అసనాలు వేసేలా.. క్యాజువల్ వేర్‌కు స్టైల్‌గా..







యోగా.. ఇది ఈనాటిదా? అయిదు వేల ఏళ్ల క్రితం నుంచే మనదేశ సంస్కృతిలో అంతర్భాగం. శారీరకంగానే కాదు మానసికంగానూ దృఢంగా ఉంచే సాధనమిది. అందుకే మోడరన్ అమ్మాయిలూ దీనివైపు మొగ్గు చూపుతున్నారు. దినచర్యలో వ్యాయామాన్ని అంతర్భాగం చేసుకోవాలనుకునే వారి ప్రధాన ఎంపికా యోగానే అవుతోంది. సంప్రదాయ వ్యాయామ పద్ధతి కదా అని ఏవో ఒక దుస్తుల్లో చేసేద్దామంటే ఊరుకుంటారా ఏంటీ ఈ తరం అమ్మాయిలు. సౌకర్యానికి ప్రాధాన్యమిస్తూనే స్టైల్‌గానూ ఉండాలనుకుంటున్నారు. పైగా వాటిని వ్యాయామానికే పరిమితం చేయొద్దు.. క్యాజువల్ వేర్‌గానూ ఉపయోగించుకోవాలి అనుకుంటూన్నరు. అందుకు తగ్గట్టే ఆధునిక వస్త్రాలూ సిద్ధమవుతున్నాయి. అంగారకా, ధోతి, హరెమ్, ఫ్లో, బోహో ప్యాంట్లకు షార్ట్, మిడ్ లెంత్ టాప్‌లు జత చేసుకొని అమ్మాయిల మనసు దోచేస్తున్నాయి. కో ఆర్డ్ సెట్‌లను తలపించే జంప్‌సూట్‌లు, సైడ్ స్లిట్ డ్రెస్‌లు, లేయర్‌న ప్యాంట్ సెట్ల సంగతిక చెప్పనక్కర్లేదు. చూపరులను కళ్లు తిప్పుకోనివ్వకుండా చేస్తాయంటే నమ్మండి. ఖాదీ, ఆర్గానిక్ కాటన్ రేయాన్, సిల్క్ వంటి భిన్న వస్త్రరకాల్లోనూ దొరుకుతున్నాయి. మీ స్టైల్‌కు తగ్గదేదో ఎంచుకోవడమే తరువాయి. ఆసనాలు వేయడానికి అనువుగామీ ప్రత్యేకతను తెలియజేసేలా ఉండే వస్త్రశ్రేణి వీటిల్లో ఏది మరి?







# చిలకడ దుంప కట్లెట్



**కావలసినవి :** చిలకడదుంపలు-3, ఉప్పు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, మొక్కజొన్న పిండి-3 చెంచాలు, పచ్చిమిర్చి-2, నిమ్మరసం, కారం, అల్లం తరుగు-చెంచా చొప్పున, జీలకర్ర పొడి, గరం మసాలా, ఛాట్ మసాలా- అర చెంచా చొప్పున, నూనె-2 చెంచాలు.

**తయారీ :** చిలకడదుంపలు ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో మొక్కజొన్న పిండి, పచ్చిమిర్చి ముక్కలు, నిమ్మరసం, ఉప్పు, అల్లం తరుగు, జీలకర్ర పొడి,గరం మసాలా, ఛాట్ మసాలా, కారం.. అన్నీ వేసి బాగా కలపాల. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో చిన్నగా ఒత్తుకోవాలి. కడాయిలో కాస్తనూనెవేసి.. బంగారు రంగు వచ్చే దాకాన వేయించుకోవాలి. అంతే ఘుమఘుమలాడే చిలకడదుంప కట్లుట్లు సిద్ధం. □

ఆరోగ్య భాగ్యం

# టి.బిని పూర్తిగా నిరోధించలేమా? -2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

క్షయ మందులవల్ల ఊపిరితిత్తుల పనితీరు తగ్గిన వారిలో 27.9% చికిత్స ఆపివేసిన 3 సంవత్సరాల తర్వాత కూడా వ్యాధి లక్షణాలు కన్పించవచ్చు.

**రిస్క్ ఫ్యాక్టర్స్:** రద్దీగా ఉండే ప్రాంతాల్లో నివసించే వ్యక్తులు, బైళ్ళు ఆసుపత్రుల్లోని లాబ్ టెక్నీషియన్స్, హెల్త్ వర్కర్స్ డ్రగ్ రెసిస్టెంట్ టి.బి. ఉన్నట్లు తెలిసినవారితో గడపడం, తరచూ టి.బి. ఉన్న ఎండమిక్ ప్రాంతాల్లో నివశించడం, ప్రయాణాలు చేయడం, బైళ్ళు, వలసలు, శరణార్థుల్లో, హెచ్ఐవి/ఎయిడ్స్ కీమోథిరపీ, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిలో రిస్క్ ఎక్కువ.

**రకాలు :** ఇది మందుల నిరోధకతని బట్టి 3 రకాలుగా కన్పిస్తుంది.
1. ఐసోనియాజిడ్ నిరోదక టి.బి. ఐసోనియాజిడ్‌కు ప్రతి ఘటన చూపే ఐసోలేట్ వల్ల ఏర్పడుతుంది. 2. రిఫాంపిసిన్ రెసిస్టెంట్ టి.బి. రిఫాంపిసిన్‌కు నిరోధకతను చూపే ఐసోలేట్ వల్ల ఏర్పడుతుంది.
3. పాలీ రెసిస్టెంట్ టి.బి. ఒకటి కంటే ఎక్కువ టి.బి. వ్యతిరేక ఔషధలకు నిరోధకతను కల్గి ఉండే ఒక ఐసోలేట్స్ వల్ల కలిగే టి.బి. 2. విస్తృత ఔషధ నిరోధక టి.బి. ఇది అరుదైనది. ప్రమాదకరమైనది. ఇది 9% కేసుల్లో ఉంటుంది.

భారత్‌లో 130,000 డిఆర్ టిబి కేసులు నమోదు అయ్యాయి. అందుల 35.8% చికిత్స పొందితే, 2,8% కొత్తకేసులు ప్రతి సంవత్సరం నమోదు అవుతున్నాయి. ఢిల్లీ కర్నాటక, ఆంధ్ర, రాజస్థాన్, తమిళనాడు, గుజరాత్ మధ్యప్రదేశ్, తెలంగాణాలో ఎక్కువగా ఎండిఆర్ టిబి కేసులు నమోదు కావడం విశేషం.

**వ్యాధి నిర్ధారణ :** ఫినోటైనింగ్ డ్రగ్ ససెప్టంకిలిటీ టైస్టింగ్ డిఎస్‌టి జీన్ ఎక్స్‌పర్ట్, ట్రూనాట్ పరీక్ష, కఫం పరీక్ష, రక్త పరీక్షలు చర్మ పరీక్ష పార్వర్డ్ మాలిక్యులర్ దయాగ్నోస్టిక్స్, ఎక్స్‌రే, స్కానింగ్ పరీక్షలలో పాటు హైరిస్క్ స్కానింగ్ టెస్ట్, వైరల్‌లోడ్ (హెచ్ఐవి/ఎడ్స్) మూత్ర పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**చికిత్స :** క్షయవ్యాధి చికిత్సకుపయోగించే ఆంటి ట్యూబర్క్యులార్ మందులు టిబి క్రిముల్ని చంపలేవు. కాబట్టి ప్రత్యేక మందులతో చికిత్స చేయాలి. ఇది సంక్లిష్టమైన చికిత్స అని చెప్పవచ్చు. క్షయ మందుల్ని ఎంత మోతాదులో నోటిద్వారా/ఇంజెక్షన్ రూపంలో ఎంత తరుచుగా, ఎంత కాలం తీసుకోవాలనేది రోగి ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. హెచ్‌డిఆర్, టిబి ఉంటే టి.బి.క్రిముల్ని చంపేంత బలమైన నాణ్యమైన, ప్రత్యేకమైన మందులతో చికిత్స వైద్య పర్యవేక్షణలో చేయాలి. వ్యాధి లక్షణాల్ని బట్టి, మందుల సైడ్ ఎఫెక్ట్‌ని బట్టి చికిత్సని మధ్యలో ఆపకూడదు. ఎండిఆర్-టిబి సోకిన వ్యక్తి నుండి వ్యాధి సోకిన వ్యక్తికి నేరుగా వ్యాపిస్తుంది. గతంలో చికిత్స చేయనివ్యక్తి కూడా ఎండిఆర్ టిబి క్రొత్తకేసుని అభివృద్ధి చేయడాన్ని ప్రైమరీ ఎండిఆర్ టిబి అని అంటారు. ఇది 75% కేసుల్లో కన్పిస్తుంది. టి.బి. యొక్క నాన్ రెసిస్టెంట్ స్టెయిన్ ఉన్న వ్యక్తికి సరిపడే చికిత్స అందించబడినప్పటికి పొందిన ఎండిఆర్ టిబి అభివృద్ధి చెందుతుంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఎండిఆర్/ఆర్ఆర్ఆర్ టిబిని త్వరితగతిన నిర్ధారించడం సాధ్యం కాదు. దీని చికిత్స సుదీర్ఘమైనది (6-24 నెలలు), ఖరీదైనది, కష్టమైనది, ఎందుకంటే మైకోబాక్టీరియం జన్యుపరమైన మార్పులకు లోనవుతుంది. కాబట్టి తగిన మందుల కలయికతో చికిత్స అందించేటప్పుడు డ్రగ్ సెన్సిటివిటీ టెస్ట్‌లు, సైడ్ ఎఫెక్ట్స్ రాకుండా చూడాలి. నయమయ్యేవరకు రోగికి శారీరక, మానసిక మద్దతు ఇవ్వాలి. రోగిని సపరేట్‌గా ఉంచి చికిత్స చేయాలి. సాధారణ చికిత్స కంటే 10-100 రెట్లు ఖర్చు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి సకాలంలో పరీక్షలు చేయాల్సి ఉంటుంది. వ్యక్తిగతంగా రోగిని నయం చేయడమే కాకుండా వ్యాధి ప్రసారాన్ని నిరారించడమే దీని లక్ష్యం అవసరమైతే శస్త్రచికిత్స చేయాల్సి ఉంటుంది. వేగవంతమైన రోగనిర్ధారణ మరియు చికిత్స ద్వారా కంటిన్యూగా జ్వరం రావడాన్ని కంట్రోల్ చేయాలి. పారసిటమాల్ టాబ్లెట్స్ ఎక్కువగా వాడరాదు. స్పాంజింగ్ ద్వారా టెంపరేచర్‌ని కంట్రోల్ చేయాలి. 4-5 క్రియశీల మందులు అవసరం. సైడ్ ఎఫెక్స్ లేకుండా ఇమ్యూనిటీని పెంపొందించే శారీరక మానసిక ఆరోగ్యం, విశ్రాంతి అవసరం, దీనికి కుటుంబ, స్నేహితుల సహకారం ముఖ్యం. సెల్‌వాల్ సంశ్లేషణ, ప్రోటీన్ సంశ్లేషణ, న్యూక్లియర్ ఆసిడ్ సంశ్లేషణ నిరోధాన్ని బట్టి మందుల్ని ప్రతిరోజూ ఒకే సమయంలో తీసుకోవాలి. నొప్పి ఉపశమనం కోసం నాన్‌స్టీరాయిడ్ ఆంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్‌ను ఎంచుకోవాలి. □

# పూరీ జగన్నాథుడు

శ్రీకృష్ణుని స్థిర విశ్వాస క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పూరీకి శ్రీక్షేత్రమనే పేరు కూడా ఉంది. ఎక్కడైనా ఏ దేవుడైనా సతీ సమేతంగానో, ఏకమూర్తిగానో వెలుస్తాడు. కానీ పూరీలో సోదరుడు. బలరాముడు, సోదరి సుభద్రలతో కలిసి కొలువుతీరిన కృష్ణుడు జగన్నాథుని పేరుతో పూజలందుకుంటున్నారు. ఇది జగన్నాథుని పురం కనుక జగన్నాదపురి అని పిలిచేవారు. కాలక్రమేణా అటు దిటు మారి.. పురం జగన్నాథ్.. పూరీ జగన్నాదగా స్థిరపడింది. శ్రీరాముడు నిరంతరం తననే సేవించి, తన జీవించిన లక్ష్మణుడి పట్ల ప్రేమ కోసమే, ఆదరణలతో పై జన్మలో నీకు తమ్ముడినై సేవిస్తాను అని వరమిచ్చాడు. ఆ ప్రకారం లక్ష్మణుడు బలరాముడిగా, రాముడు శ్రీకృష్ణుడిగా జన్మించారు. శ్రీరాముడు సీతాదేవి, లక్ష్మణులతో కూడి దర్శనం ఇస్తున్నట్లే శ్రీకృష్ణుడు అన్న చెల్లెళ్లతో కూడి దాదాపు వెయ్యి అడుగుల ఎత్తులో శ్రీమహావిష్ణువు ఆయుధమైన సుదర్శన చక్రాకారంలో ఉన్న పూరీ. జగన్నాథ ఆలయానికి దిక్కుల ద్వారా ఉండటం విశేషం. ఏటు నుంచి అయినా లోనికి వెళ్లవచ్చు. ఇక్కడి దేవతలు చెక్కతో చేసిన వారు మూర్తులు ఆలయంలో అనేక నియమాలున్నాయి. వంట కోసం మట్టి కుండలను మాత్రమే వాడతారు. నిత్యం 56 రకాలు నైవేద్యాలు నివేదిస్తారు. ఉదయం ఆధ్యాత్మిక చింతన, పారమార్థిక ప్రయోజనాలను చేకూరుస్తూ సామాజిక ఐక్యతను పెంచే ఉత్సవం రథయాత్ర ఏటా 9 రోజులు సాగే ఈ రథయాత్ర ఆషాడ శుక్ల విడిది మొదలై దశమినాడు ముగుస్తుంది. నిజానికి వైశాఖ శుద్ధ విదియ నాడే రథయాత్ర కోసం పనులు ప్రారంభిస్తారు. అక్షయ తృతీయనాడు రథాల తయారీకి శ్రీకారం మడతారు. శ్రీకృష్టమైన కలపను సేకరిస్తారు. జగన్నాధుని. రథం పేరు నందికోశ బలభద్రుని రథం తాళధ్వజం సుభద్రాదేవి రథం పేరు దర్పదలన్. అన్నీ సిద్ధం చేయడానికి రెండు నెలలు పడుతుంది.జగన్నాథుని రథానికి దారకుడు, బలభద్రుని రథానికి మాటలి, సుభద్రాదేవి రథానికి అర్జునుడు సారథులు. □


ఆధ్యాత్మికం

# స్కేళ్లను విరగ్గొట్టేస్తున్నారా ?

స్కేలు చాల అవసరం, లేకపోతే పనే జరగదు అన్నట్లు పిల్లలు స్కేళ్లను తెగ కొంటారు. అంత మారాం చేసికొని పించుకుంటారా.. ఎన్ని రోజులు ఉంచుతారు? ఒక్కోసారి రెండు రోజుల్లోనే రెండు ముక్కలు చేసి చేతిలో పెడతారు. పైగా 'పౌచ్‌లో పెడితే విరిగింది, పక్కవాడు విరగ్గొట్టాడు అని బోలెడు కబుర్లు చెబుతారు. ఆటలాడుతూనో, చూడకుండా తొక్కో విరిగేవీ ఎక్కువ తరవాతేంటి.. మళ్లీ కథ మొదటికే.. ఇంకోటి కావాలంటూ ఏడుపు. ఇలా ఎన్నని కొంటాం చెప్పండి? అలాగని కొనకుండానూ ఊరుకోలేం. అందుకే.. ఈ ఫ్లెక్సిబుల్ లేదా బెండబుల్ రూలర్స్‌ని తెచ్చేయండి.



భిన్నరంగుల్లో, కార్టూన్ రూపాల్లో చూడటానికి అందంగా ఉండటమే కాదు..ఏం చేసినా త్వరగా విరగవు. కొన్నింటినైతే బ్రేస్‌లెట్‌లానూ పెట్టుకోవచ్చు. హమ్మయ్యా.. ఒక బాధ తప్పిందని మీకూ అనిపిస్తోందా? అయితే వెదికేయండి. ఆన్‌లైన్ వేదికల్లో దొరుకుతున్నాయి. □



# నేరేడులో ఎన్ని సుగుణాలో..



నేరేడులో ఎన్ని సుగుణాలో.. నల్లగా నిగనిగలాడే నేరేడు పండును చూస్తేనే నోరూరిపోతుంది. కండ తక్కువ, గింజ పెద్దది కనుక ఎన్ని తిన్నా తిన్నట్టే ఉండదు. ఇవి రుచిలోనే కాదు, ఆరోగ్యం అందించడంలోనూ ముందుంటాయి. వీటితో ఎన్ని లాభాలున్నాయంటే.

✦. నేరేడుపండ్లు తినటం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, భాస్వరం, పొటాషియం, సోడియం, సల్ఫర్, థియామిన్‌ఖ, రిబోఫ్లేవిన్, ఫోలిక్ యాసిడ్, ఎ,బి1, బి2, బి3, బి5, బి6, సి-విటమిన్లు అందుతాయి. రక్తపోటును తగ్గిస్తాయి, కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రిస్తాయి. గుండెకు మేలు చేస్తాయి.

✦. బరువు తగ్గటంలో తోడ్పడతాయి.
✦. కీళ్లనొప్పులను నివారిస్తాయి.
✦ కంటిచూపును మెరుగుపరుస్తాయి.
✦. గొంతులో వచ్చే సమస్యలను నివారిస్తాయి.
✦. జుట్టు రాలదు. కుదుళ్ల దృఢంగా ఉంటాయి.
✦ శరీరంలో చేరిన మలినాలను హరింపచేస్తాయి.
✦. కాలేయాన్ని సంరక్షిస్తాయి.
✦ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.
✦ చర్మం కాంతితో మెరిసేలా చేస్తాయి.
✦ మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి.
✦. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. □

# టీమిండియాకు ప్లానింగ్ లోపం



## ఫీల్డింగ్ నుండి లోయర్ ఆర్డర్ వరకూ వైఫల్యం

## రెండో టెస్టుకు టీమిండియా గట్టెక్కేనా?

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్ ఘోర పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు చేసినప్పటికీ విజయం దక్కలేదు. చిన్న చిన్న పొరపాట్లతో భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. భారత్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఫీల్డింగ్ లోపాలు ఒకటి. ముఖ్యంగా యశస్వి జైస్వాల్ వదిలిపెట్టిన క్యాచ్‌లు మ్యాచ్ ఫలితాన్ని మార్చేశాయి. బెన్ డకెట్ తొలి, రెండో ఇన్నింగ్స్‌లోను జైస్వాల్ క్యాచ్‌లు మిస్ చేశాడు. దీంతో క్రీజులో ఎక్కువ సేపు ఉండి ఇంగ్లాండ్‌కు సూపర్ నాక్ ఆడాడు. రెండో ఇన్నింగ్స్‌లో 97 పరుగుల వద్ద వదిలిన క్యాచ్ తర్వాత డకెట్ మరో 51 పరుగులు చేశాడు. ఆరంభంలోనే బెన్ డకెట్ ఇచ్చిన క్యాచ్‌లను బుమ్రా, రిషబ్ పంత్‌లు కూడా వదిలేసారు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 క్యాచ్‌లు వదిలేశారు. రెండోఇన్నింగ్స్‌లోకూడా అదే సంఖ్యలో క్యాచ్‌లు మిస్‌చేశారు. ఇక లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ మరీ దారుణంగా ఉంది. భారత బ్యాటింగ్ మొదటి ఇన్నింగ్స్‌లో 430/3 పరుగులతో బలమైన స్థితిలో ఉండి 471 వద్ద ఆలౌటైంది. చివరి 7 వికెట్లు కేవలం 41 పరుగులకే కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. చివరి 6 వికెట్లు కేవలం 31 పరుగులకే పడిపోయాయి. రెండు ఇన్నింగ్స్‌లలో టెయిల్ ఎండ్ ఆటగాళ్లు పెద్దగా రాణించలేకపోయారు. ఒత్తిడి తట్టుకోలేక పోయారు. అలాగే భారత స్టార్ బౌలర్లు మ్యాచ్ చివరిరోజు తమ సామర్థ్యాన్ని చూపలేక బౌలింగ్‌లో తేలిపోయారు. జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, శార్దూల్ ఠాకూర్ వంటివారు డకెట్-క్రాలీ భాగస్వామ్యాన్ని ఛేదించడంలో విఫలమయ్యారు. డకెట్ 149 పరుగులతో ఆడగా, క్రాలీ 65 పరుగులు చేశాడు. మైదానం మారుతున్న సమయంలో బంతికి స్పిన్, బౌన్స్ తగ్గిపోవడం కూడా బౌలర్లకు అనుకూలించలేదు. తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 5 వికెట్లు తీసుకుని పర్వాలేదనిపించినా అప్పటికే ఇంగ్లాండ్ బిగ్ స్కోర్ మార్కును దాటింది. మిగతా బౌలర్లు రాణించలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో అయితే, మొత్తంగా బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. కాగా భారత్ టీం ఒత్తిడిని జయించలేకపోయింది. 371 పరుగుల లక్ష్యాన్ని డిఫెండ్ చేయడం ఓ సవాల్ అయినా, బౌలింగ్ యూనిట్ చివరి రోజు భారత్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది. బ్యాటింగ్‌లో సెంచరీలు చేసిన జట్టుకు, విజయం వైపు దూకుడుగా వెళ్లే ఆత్మవిశ్వాసం కనిపించలేదు. ఫీల్డింగ్‌లో జరిగిన చిన్నచిన్న తప్పిదాలు మ్యాచ్‌పై ప్రభావం చూపాయి. ఇంగ్లాండ్ బ్యాటింగ్ సమయంలో భారత ప్లేయర్లలో ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా బౌలర్లు వికెట్లు పడకపోవడంతో ఇది స్పష్టంగా కనిపించింది. ఇది ఫీల్డింగ్‌పై కూడా ప్రభావం చూపించింది.



అనిష్ భన్వాలా



నర్మద నితిన్

## త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో..

# భారత్ షూటర్ల విజయం

## అగ్రస్థానంలో అనిష్, నర్మద

**న్యూఢిల్లీ:** త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో భారత్ షూటర్లు అనిష్ భన్వాలా, మహిళల విభాగంలో నర్మద నితిన్ విజయం సాధించారు. డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలోని త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో శుక్రవారం జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ పురుషుల జాతీయ సెలక్షన్ ట్రయల్4లో ఒలింపియన్ అనిష్ భన్వాలా వరుసగా రెండోసారి విజయం సాధించాడు. ఫైనల్స్‌లో అనిష్ 30 పాయింట్లు సాధించాడు, ఇండియన్ నేవీకి చెందిన ప్రదీప్ సింగ్ షెకావత్ రెండవ స్థానంలో నిలిచాడు, అతని రాష్ట్ర సహచరుడు ఆదర్శ్ సింగ్ 23 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు, అనిష్ స్టేజ్ 1లో 291 పాయింట్లు సాధించి మొత్తం 584-20 స్కోరుతో మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత, క్వాలిఫికేషన్ స్టేజ్ 2లో 293 పాయింట్లు జోడించాడు. ఆదర్శ్ 581-14 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు, మన్దీప్ సింగ్ 579-16 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. భవేష్ షెకావత్ (577-10), ఉదయవీర్ సిద్ధు (576-15), మరియు ప్రదీప్ (574-22) అర్హత రౌండ్ నుండి మొదటి ఆరు స్థానాల్లో నిలిచారు. దీనితో, అనిష్, నీరజ్ కుమార్ మరియు ఆదర్శ్ 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ జాతీయ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచారు, సెప్టెంబర్‌లో చైనాలోని నింగ్బోలో జరిగే ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లు 2025 మరియు ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్‌కు అర్హత సాధించే అవకాశం ఉంది. ఇక మహిళల విభాగంలో ఎయిర్ రైఫిల్ ట్రయల్3లో నర్మద విజయం సాధించింది. మహిళల 10 మీటర్ల రైఫిల్ ట్రయల్స్‌లో నర్మద నితిన్ 253.7 స్కోరుతో ట్రయల్3లో అగ్రస్థానంలో నిలిచింది, సోనమ్ మస్కర్ 252 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచింది. రాజశ్రీ సాంచెటి 230 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచింది. అంతకుముందు, అర్హత రౌండ్‌లో మెహులి ఘోష్ 632.2 స్కోరుతో, సోనమ్ 632.1 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచారు. రాజశ్రీ 631.9 స్కోరుతో మూడో స్థానంలో నిలిచారు, శ్రేయ అగర్వాల్ (630.5), విదర్శ కె. వినోద్ (630.3), నర్మద (629.5), అయోనికా పాల్ (629.4), ధ్యానేశ్వరి పాటిల్ (629.3) టాప్ ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

## ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# ఛాంపియన్‌గా భారత్ మహిళా జట్టు

**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్‌షిప్‌లో మహిళల ఫ్రీస్టైల్ పోటీలో భారత మహిళా రెజ్లింగ్ జట్టు ఓవరాల్ ట్రోఫీని కైవసం చేసుకుంది. వియత్నాంలోని వుంగ్ టౌలో జరిగిన సీనియర్ ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్23 మహిళల రెజ్లింగ్ జట్టు విజయం సాధించిన తర్వాత, అండర్17 మహిళా రెజ్లర్లు కూడా అసాధారణమైన ధైర్యం, దృఢ సంకల్పం మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించారు. భారత్ మహిళల జట్టు వెయిట్ విభాగాలలో ఆధిపత్యం చెలాయించింది, మొత్తం 10 పతకాలు గెలుచుకుంది 5 స్వర్ణాలు, 3రజతాలు మరియు 2కాంస్యాలు, తద్వారా 215 పాయింట్లతో ఛాంపియన్ ట్రోఫీని కైవసం చేసుకుంది. చైనా 151 పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, జపాన్ 149 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. భారత్ అండర్17 ఫ్రీస్టైల్ రెజ్లింగ్ జట్టు 3 స్వర్ణాలు, 2 కాంస్య పతకాలను కైవసం చేసుకుంది. మొత్తం మీద మొదటి మూడు ర్యాంకింగ్‌లలో తృటిలో స్థానం కోల్పోయి జట్టు ట్రోఫీని గెలుచుకోలేకపోయినప్పటికీ, వ్యక్తిగత అథ్లెట్ల ప్రదర్శన, ముఖ్యంగా భారీ బరువు విభాగాలలో అసాధారణమైన ప్రదర్శన కనపరిచారు. 65 కిలోల విభాగంలో గౌరవ్ పునియా, 92 కిలోల విభాగంలో అర్జున్ రుహిల్, 110 కిలోల విభాగంలో లాకీ బంగారు పతకాలు గెలుచుకున్నారు.

# యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్..

# క్వార్టర్ ఫైనల్స్‌కు ఆయుష్, తన్వి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్-2025లో భారత మహిళల, పురుషుల యువ షట్లర్లు క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. అమెరికాలోని అయోవాకు చెందిన మిడ్-అమెరికా సెంటర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆయుష్ శెట్టి మరియు తన్విశర్మ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఆయుష్ శెట్టి తన దేశస్థుడు తరుణ్ మన్నెపల్లిపై మూడు గేమ్‌ల (21-12, 13-21, 21-15) హోరాహోరీగా జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో విజయం సాధించగా, తన్వి థాయిలాండ్‌కు చెందిన పిచ్చమోన్ ఒపట్నిపుత్‌ను 21-18, 21-16 తేడాతో ఓడించింది. క్వార్టర్ ఫైనల్లో ఆయుష్ మాజీ జూనియర్ ప్రపంచ ఛాంపియన్ చైనీస్ తైపీకి చెందిన కువో కువాన్‌లిన్‌తో తలపడనున్నాడు. అలాగే మహిళల విభాగంలో మొదటి రౌండ్‌లోనే రెండో సీడ్ క్రీడాకారిణిని ఓడించిన 16 ఏళ్ల తన్వి, 2025లో తన తొలి వరల్డ్ టూర్ ఈవెంట్‌లో చివరి ఎనిమిది స్థానాలకు చేరుకోవడానికి ఉన్నత ర్యాంక్ ఉన్న క్రీడాకారిణిపై వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. క్వార్టర్ ఫైనల్స్‌లో తన్వి మలేషియాకు చెందిన కరుపతేవన్ లెత్సనాతో తలపడనుంది, ఆమె భారత్‌కు చెందిన ఆకర్షి కశ్యప్‌పై మూడు గేమ్‌లతో (21-17, 20-22, 21-13) విజయం సాధించి చివరి ఎనిమిది స్థానాల్లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఇక పురుషుల డబుల్స్‌లో, భారత యువ ద్వయం హరిహరన్ అంసకరుణన్-రూబన్ కుమార్ రెంథినసబాపతి కెనడా జోడీ లై-యాకురాపై వరుస గేమ్ (21-10, 21-17) విజయం సాధించారు. ఇంతలో, ఇతర యువ భారత మహిళా సింగిల్స్ క్రీడాకారిణులు, అన్మోల్ ఖర్బ్ మరియు ఇరా శర్మ, డానిష్ మరియు ఉక్రేనియన్ ప్రత్యర్థుల చేతిలో తమ తమ మ్యాచ్‌ల్లో ఓడిపోయి రెండవ రౌండ్‌లోనే పోటీ నుండి నిష్క్రమించారు.

# ఓటమి దిశగా బంగ్లాదేశ్

## రెండో ఇన్నింగ్స్‌లో 96 రన్స్‌తో శ్రీలంక ఆధిక్యం



**న్యూఢిల్లీ:** రెండో టెస్టులో బంగ్లాదేశ్ ఓటమి దిశగా సాగుతోంది. మూడోరోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి బంగ్లా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు కోల్పోయి 115 పరుగులు మాత్రమే చేసింది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ స్కోరుకు బంగ్లాదేశ్ ఇంకా 96 పరుగులు వెనకబడి ఉంది. లిట్టన్ దాస్ (13) క్రీజులో ఉన్నాడు. లంక బౌలర్లు ధనంజయ డిసిల్వ (4-1-13-2), ప్రభాత్ జయసూర్య (15-2-47-2), తిరిందు రత్నాయకే (2.4-0-10-1), అశిత ఫెర్నాండో (8-1-22-1) చెలరేగడంతో బంగ్లా జట్టు సెకండ్ ఇన్నింగ్స్‌లో పేకమేడలా కూలుతోంది. ఆ జట్టు ఆటగాళ్లు ఒక్కరు కూడా క్రీజ్‌లో కుదురుగా నిలబడలేకపోయారు. ఇప్పటి వరకూ ఔటైన 6 గురు రెండంకెల స్కోర్లు మాత్రమే చేయగలిగారు కానీ భారీ స్కోర్ చేయలేకపోయారు. షద్మాన్ ఇస్లాం 12, అనాముల్ హక్ 19, మొమినుల్ హక్ 15, నజ్ముల్ షాంటో 19, ముష్ఫికరల్ రహీం 26, మెహిది హసన్ 11 పరుగులకు ఔటయ్యారు. 290/2 స్కోర్ వద్ద శుక్రవారం ఆటను ప్రారంభించిన శ్రీలంక మరో 168 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లు కోల్పోయింది. ఓవర్‌నైట్ బ్యాటర్ నిస్సంక తన సెంచరీకి మరో 12 పరుగులు జోడించి 158 పరుగుల వద్ద ఔటయ్యాడు. మరో ఓవర్‌నైట్ బ్యాటర్ జయసూర్య తన వ్యక్తిగత స్కోరుకు మరో 5 పరుగులు జోడించి ఔటయ్యాడు, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లలో కుశాల్ మెండిస్ (84) సెంచరీకి చేరువై ఔట్ కాగా, కమిందు మెండిస్ (33) ఓ మోస్తరు స్కోరు చేశాడు. అంతకు ముందు దినేష్ చండిమల్ (93) తృటిలో సెంచరీ మిస్ కాగా, లహీరు ఉదార 40 పరుగులు చేశాడు. మొత్తంగా శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 458 పరుగులకు ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5, నయిమ్ హసన్ 3, నహిద్ రాణా ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందు బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ అయింది.


# వాణిజ్యం

# రుణాలకు పెరుగుతున్న డిమాండ్..



**ముంబై, జూన్ 27:** సాధారణంగా బ్యాంకుల వద్ద విద్యారుణం తీసుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తారు. మరికొందరు వ్యక్తిగత రుణాలను తీసుకుని, వాటిని చదువుకు ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు రకాల రుణాల మధ్య తేడాలేమిటి, రెండింటిలో ఏది మంచిదో ఇప్పుడు తెలుసు కుందాం. విద్యారుణాలను చదువుకోవటానికి మాత్రమే మంజూరు చేస్తారు. వీటిని ఉపయోగించుకుని మన దేశంతో పాటు విదేశాల్లో కూడా చదువు కోవచ్చు. తక్కువ వడ్డీ రేటుతో పాటు రుణం తీర్చడానికి ఎక్కువ సమయం ఉంటుంది. విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత, ఉద్యోగం చేరిన అనంతరం విద్యా రుణాన్ని చెల్లించడం మొదలుపెట్టవచ్చు. అయితే బ్యాంకుల నుంచి విద్యారుణం పొందటానికి వివిధ పత్రాలు చాలా అవస రం. అడ్మిషన్ నిర్ధారణ, కోర్సు ఫీజు షెడ్యూల్ తదితర సమగ్రమైన డాక్యుమెంట్లు సమర్పిం చాలి. అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాతనే రుణం మంజూరు చేస్తారు. పర్సనల్ రుణాలను వ్యక్తిగత ఖర్చులు, అవసరాల కోసం తీసుకుంటారు. వివాహం, ఇంటి నిర్మాణం, చదువు, వైద్యం.. ఇలా అన్ని అవసరాలకూ వీటిని వాడుకోవచ్చు. వ్యక్తిగత రుణాలను బ్యాంకులు త్వరగానే మంజూరు చేస్తాయి. కానీ వీటికి వడ్డీరేటు ఎక్కువ. మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే ఒక్కరోజులోనే రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణ వాయిదాలు చెల్లింపులకు సమయం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత నెల నుంచే ఈఎంఐల రూపంలో కట్టడం ప్రారంభించాలి. విద్యా రుణాలు, వ్యక్తి గత రుణాల మధ్య తేడా ఏమిటంటే వాటి వడ్డీరేటు,చెల్లించే కాలపరిమితి అని చెప్పవచ్చు. విద్యారుణాలను సుమారు 15 ఏళ్ల వరకూ తక్కువ వడ్డీతో చెల్లించే అవకాశం ఉంటుంది. నెలవారీ వాయిదాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి.

# అన్నింటా విద్యుత్ వాహనాలే టాప్



**ముంబై, జూన్ 27:** వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు కొత్తవిగా ఉన్నాయి. అయితే ఈ వాహనాల సగటు జీవితకాలం గురించి కొనుగోలుదారులు ఆలోచనలు చేస్తున్నారు. అయితే ఐసిఇ ఇంజిన్‌తో నడిచే కారుకు సంబంధించిన సగటు జీవితకాలాన్ని సులభంగా నిర్ధారించగలిగినప్పటికీ చాలా మందికి ఈవీల జీవితకాలాన్ని అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. అయితే ఒక అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవానికి శిలాజ ఇంధనంతో నడిచే వాహనానికి సంబంధించిన జీవితకాలాన్ని అధిగమిస్తాయని పేర్కొంది. యూకేకు చెందిన వాహన టెలిమాటిక్స్ అందించే జియోటాబ్ అనే కంపెనీ చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కనీస వార్షిక క్షీణతతో 20 సంవత్సరాలు పని చేస్తాయని పేర్కొంది. ఈవీ బ్యాటరీ మొత్తం జీవితకాలం అనేక దేశాలలో సగటు కారు వయస్సు కంటే ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో వాహన జీవిత కాలం 15 సంవత్సరాలుగా ఉంటుంది. అయితే ఈవీ వాహనాల జీవిత కాలంలో దాని కంటే ఎక్కువ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత దాదాపుగా సమస్య కాదని తేలింది. ఆధునిక ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ సగటున ప్రతి సంవత్సరం 1.8 శాతం క్షీణిస్తుందని, దీని ఫలితంగా చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తాయని కూడా పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండవని నమ్మే మెజారిటీ ప్రజల భావనకు వ్యతిరేకంగా ఈ పరిశోధన ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత అనేది ఒక సరళ ప్రక్రియ కాదు. ఇది బహుళ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రత, స్థానం, డ్రైవింగ్ విధానం, ఛార్జింగ్ టెక్నాలజీ, ఛార్జింగ్ ఫ్రీక్వెన్సీ బ్యాటరీ జీవితకాలంపై ప్రభావం చూపుతాయి.

# జపాన్‌లో స్కూల్ బ్యాగుల ధరలు అధికం



**టోక్యో, జూన్ 27:** జపాన్‌లో స్కూల్ బ్యాగుల (ప్రత్యేకంగా రాండోసేలు అనే బ్యాగులు) ధరలు ఎక్కువగా ఉండటానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. ఇవి సాధారణంగా రూ.18,000 - రూ.60,000 వరకు కూడా ఉంటాయి. ఇందులో ప్రధానమైన కారణాలుఇవే.నాణ్యత రాండోసేలు చాలా పక్కాగా తయారు చేస్తారు. వాటిలో పటిష్టమైన సింథటిక్ లెదర్ వాడతారు. వాటిని పిల్లలు 6 ఏళ్ల వయసులో కొనుగోలు చేసి 6 సంవత్సరాల పాటు ఉపయోగించ గలిగేలా చేస్తారు. వాటి నిర్మాణం వెన్నెముకకు మద్దతివ్వడానికీ, బ్యాలెన్స్ మెరుగుగా ఉండడానికీ రూపొం దించి తయారు చేస్తారు. పెద్ద మొత్తంలో ఈ బ్యాగులు చేతితోనే తయారు చేస్తారు. ధర పెరగడానికి ముఖ్యమైన కారణం.. వాటిలో వివరణాత్మక స్టిచింగ్, శ్రమతో చేసిన డిజైన్ ఉంటాయి. బ్యాగ్ ఒకసారి కొనుగోలు చేస్తే 6 సంవత్సరాల పాటు మళ్లీ కొనాల్సిన అవసరం ఉండదు. దీర్ఘకాలిక పెట్టుబడి అనే భావనతో తల్లిదండ్రులు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంటారు. రాండోసేరు అని పిలువబడే జపనీస్ స్కూల్ బ్యాగులు ఖరీదైనవి. వాటి అధిక నాణ్యత, మన్నిక, నైపుణ్యం కారణంగా ధరలు ఎక్కువగానే ఉంటాయి. అవి ప్రీమియం పదార్థాలతో తరచుగా తోలుతో తయారు చేస్తారు. ప్రాథమిక పాఠశాల మొత్తం, సాధారణం గా ఆరు సంవత్సరాలు ఉండేలా రూపొందిస్తా రు. అలాగే వాటిని తరచుగా నైపుణ్యం కలిగిన చేతివృత్తుల వారు చేతితో తయారు చేస్తారు. ఒక వేళ పిల్లలు నీటిలో మునిగినా అవి పిల్లలు మునిగి పోకుండా కాపాడుతాయి. నీటిలో జాకెట్ ప్రూఫ్‌లా పని చేస్తాయి. బ్యాంకులు నీటిలో పడిపోయినా అవి మునిగిపోకుండా పైకి తేలుతాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.